ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 311, పేజీలు : 10+2 వెల : 6.50


ముగ్గురు బాలీవుడ్ నటులకు కేంద్రం షోకాజ్ నోటీసులు

మాయావతి వారసునిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్

5లో



## జాతీయ విపత్తుగా ప్రకటించండి

### 22 లక్షల ఎకరాల్లో పంట నష్టం

### ప్రధాని మోడీకి చంద్రబాబు లేఖ

**అమరావతి, డిసెంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్‌కు తీవ్రస్థాయిలో నష్టపోయిన రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రధాని మోడీకి లేఖరాశారు. 22 లక్షలఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయని, ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని బాబు పేర్కొన్నారు. ప్రధానికి రాసిన లేఖలో అంశాలిలా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని మీదృష్టికి తెచ్చేందుకు ఈ లేఖరాస్తున్నానని, రాష్ట్రంలోని 15 జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందన్నారు. 100 కి.మీ వేగంతోవీచిన గాలులు ప్రజల జీవనాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు. తుఫాన్‌కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 22 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని తెలుస్తోందని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. తద్వారా రూ.10వేల కోట్ల వరకు పంట నష్టం ఉంటుందని అంచనాగా తెలిపారు. పంటలు దెబ్బ తినటంతోపాటు పలుచోట్ల పశువులు చనిపోయాయని, చెట్లు విరిగిపడ్డాయన్నారు. దాదాపు 770 కి.మీ మేర రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. మంచి నీరు,నీటిపారుదల,విద్యుత్, కమ్యూ ≫2

## రాజమండ్రి విమానాశ్రయం

# 347 కోట్లతో విస్తరణ



ఆదివారం రాజమండ్రిలో ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ భూమిపూజలో పాల్గొన్న కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాను సన్మానిస్తున్న మంత్రి అమర్‌నాథ్

### తొమ్మిదేళ్లలో 75 కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాం

### రాజమండ్రి సాంస్కృతిక వారసత్వం దేశానికే తలమానికం

### కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**విశాఖసిటీ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** సముద్ర రక్షకుల శక్తి సామర్థ్యాలను చాటి చెప్పాయి.. నీటిలోను... నింగిలోను...నేలపైనైనా సమరానికి సై అంటూ సైనికులు చేసిన విన్యాసాలు ఔరా అనిపించాయి. నేవీడే సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్‌కే బీచ్‌లో భారత నౌకాదళం ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు చూపరులను కనువిందు చేశాయి. సుమారు 4.52 గంటలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదికపైకి రావటంతో జాతీయగీతం ఆలపన చేయటంతో కార్యక్రమం ప్రారంభమైంది. అదే సందర్భంలో సముద్రంలో పేల్చిన హాక్ బాంబు త్రివర్ణాలను నీటి నుంచి పైకి ఎగజిమ్మి జాతీయ పతాకం ఉవ్వెత్తున ఎగిసిందా అనిపించేలాచేశాయి. అనంతరం సబ్‌మెరైన్ సెయిల్ పాస్ట్ నిర్వహించారు అదేసమయంలో ఎస్‌ఎస్‌సి కేర్ద్ విద్యార్థులు హార్న్ పైప్ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. మార్కోస్ డెమో స్టీ ఆప్స్ యుద్ధ విమానాలు సీరింగ్ హెలికాప్టర్లలో వచ్చిన మెరైన్ కమెండోలు సిబ్లింగ్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి అదే హెలికాప్టర్ నుంచి తాడుతో వేలాడుతూ జాతీయపతాకాన్నిగాలిలో ఆడిస్తూ ≫2

## మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వచ్చే ఏడాది ఇంటర్ పరీక్షల నిర్వాహణకు ప్రాథమికంగా షెడ్యూల్ ఖరారు చేసింది. 2024 మార్చి 1 నుంచి పరీక్షలు నిర్వహించేందు ఇంటర్ మ్రీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు నిర్ణయం తీసుకుంది.ప్రాక్టికల్స్,వోకేషనల్,థియరీ పరీక్షలను మార్చి20 లోపు పూర్తి చేయాలని బోర్డు నిర్ణయించింది. సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ మార్చిలో వచ్చేఅవకాశం ఉన్నదృష్ట్యా ఆలోపుగా పరీక్షలు పూర్తిచేయాలని ఇంటర్ బోర్డు అభిప్రాయపడుతుంది.ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్‌ను ఖరారు చేయనున్నట్లు సమాచారం.ఇక టెన్త్ పరీక్షలు మార్చి 21వ తేది నుంచి ప్రారంభించాలని పరీక్షల నిర్వహణ మండలి భావిస్తోంది, ఇందుకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ తదితరంశాలను పరిగణనలోకి ≫2



ఆదివారం విశాఖలో జరిగిన నేవీడేలో వైమానిక విన్యాసాల దృశ్యం

# భళా! నేవీ..

### ఆకట్టుకున్న నౌకాదళ విన్యాసాలు, పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

### ప్రదర్శనలో యుద్ధ విమానాలు, సబ్‌మెరైన్లు, చేతక్ హెలికాప్టర్లు

**విశాఖసిటీ, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సముద్ర రక్షకుల శక్తి సామర్థ్యాలను చాటి చెప్పాయి. నీటిలోను... నింగిలోను... నేలపైనైనా సమరానికి సైఅంటూ సైనికులు చేసిన విన్యాసాలు ఔరా అనిపించాయి. నేవీ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్‌కే బీచ్‌లో భారత నౌకాదళం ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు చూపరులను కనువిందు చేశాయి. సుమారు 4.52 గంటలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వేదికపైకి రావటంతో జాతీయగీతం ఆలపన చేయటంతో కార్యక్రమం ప్రారంభం కావటంతో అంతా నిల్చొని వందనం చేశారు. అదే సందర్భంలో సముద్రంలో పేల్చిన హాక్ బాంబు త్రివర్ణాలను నీటి నుంచి పైకి ఎగజిమ్మి జాతీయ పతాకం ఉవ్వెత్తున ఎగిసిందా అనిపించేలా చేశాయి. అనంతరం సబ్‌మెరైన్ సెయిల్ పాస్ట్ నిర్వహించారు అదేసమయంలో ఎస్‌ఎస్‌సి కేర్ద్ ≫2



ఆదివారం విశాఖలో జరిగిన నేవీడేలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్




గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు "వైఎస్సార్ లా నేస్తం" ఆర్థికసాయాన్ని 11 డిసెంబర్, 2023 నాడు ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఆదివారం రాజమండ్రి ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ భూమిపూజ చేస్తున్న కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

# 347 కోట్లతో విస్తరణ

≫ వెళ్లారు. జెమినీ బోట్లపై దిగిన డైవర్లు , మెరైన్ కమెండోలు తీరాన మాటువేసిన శత్రు మూకలను అదుపులోకి తీసుకొని వెళ్లడంతో ఇసుకలో బంకర్లు దట్టమైన పొగలను విదుదల చేస్తూ శత్రువులకు యుద్దవీరులు ఎక్కడ ఉన్నారో తెలియకుండా దట్టమైన పొగలను విడుదల చేస్తూ ఆటుటు తిరిగిన సమయంలో బందీగా ఉన్న శత్రువులను జీపులో ఎక్కించుకొని అక్కడ నుండి సురక్షిత స్థలానికి చేర్చడంతో పాటు అక్కడ ఆయిల్ బాంబును పేల్చడంతో శత్రువులను భయభ్రాంతులను గురిచేసి తమ సత్తా చాటుకున్నారు. మెరైన్ కమెండోలు అత్యంత నైపుణ్యంతో స్కై డైవింగ్ చేస్తూ పారాచూట్లు సాయంతో వేదిక వద్ద దిగగా అందులో ముందుగా దిగిన వీరుడికి గవర్నర్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ విన్యాసం అందరినీ కళ్లార్పకుండా చేసింది. సముద్రంలో సమరానికి వెళుతున్నట్లుగా ఒకదానికొకటి మరోకటి వేగంగా కదులుతూ వెళ్లిన యాంటి సబ్‌మెరైన్, వార్‌ఫేర్ నౌకలు విన్యాసాలు, ఆకాశం దద్దరిల్లేలా చేశారు. సముద్రంలో నేవీ విమానాలు దళాలు ఆకాశం దద్దరిల్లేలా దిక్కులు పిక్కటిల్లేలా విన్యాసాలు ప్రదర్శించాయి. హాక్ యుద్ధ విమానాలు , చేతక్ హెలికాప్టర్లు, మిగ్ విమానాలు బోయింగ్ విమానాలు ప్రత్యేకతలు చాటాయి. సముద్రంలో దూసుకొని వెళుతున్న యుద్దనౌకలపైకి నాలుగు హెలికాప్టర్లు అదే వేగంతో ల్యాండ్ కావడం తిరిగి అక్కడ నుండి గాలిలోకి లేచి వెళ్లిపోవడం వారి నైపుణ్యతకు అర్థం పట్టింది, సాహస విన్యాసాల ప్రదర్శన ముగిసిన తరువాత నేవీ బ్యాండ్‌తో సంగీతం సాయంసంధ్యలో మరోసంగీతంతోపాటు జాతీయ పతాకం,నేవీ పతాకం ను నెమ్మదిగా అవనతం చేసారు. అనంతరం విద్యుత్ దీపాలు వెలిగించిన అనంతరం సముద్రంలో ఉన్న యుద్దనౌకలు అన్నికూడా విద్యుత్ దీపాలను వెలిగించారు. తరువాత యుద్దనౌకలో నుండి పెద్ద గనేలతో పెల్చిన బాంబులతో వచ్చిన ధ్వని చెవ్వులు రింగ్ మనిపించే ఉంది.

# మూడో టి20లో మెరిసిన భారత్

**ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపు**

**ముంబయి:** ఇంగ్లండ్‌మహిళల జట్టుతో మూడు టి20 మ్యాచ్ సిరీస్‌లో భారతకు విజయం లభించింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లోఓటమి పాలై సిరీస్‌ను చేజార్చుకున్న టీమిండియా చివరి మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో గెలిచి పరువు నిలబెట్టుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, భారత బౌలర్ల విజృంభించడంతో 126 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని హర్మన్‌ప్రీత్‌సేన 19 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయిచేధించింది. స్మృతిమంధాన48 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్సలతో 48 పరుగులు చేసింది. తృతిలో అర్థసెంచరి చేజార్చుకుంది. జెమిమా రోడ్రిగ్స్ 29 పరుగులుచేసి రాణించింది. షెఫాలివర్మ ఆరు, దీప్తిశర్మ 12, రీచా ఘోష్ రెండు పరుగులుచేసివిఫలం అయ్యారు. హర్మన్‌ప్రీత్ కౌర్ ఆరు, అమన్‌జ్యోత్‌కౌర్ పది పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలోఫ్రెయా కెంప్ రెండు, సోఫీ ఎకిల్‌స్టోన్ రెండు, షార్లెట్ డీన్ ఒక వికెట్ తీసారు. లక్ష్యచేదనలో భారత్ ఆదిలోనే షెఫాలీవర్మ వికెట్ నష్టపోయింది. ఫ్రెయాకెంప్ క్లీన్‌బౌల్డ్‌చేసింది. తర్వాత జెమిమా రోడ్రిగ్స్‌తో జతకట్టి మంధాన ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపింది. మొదటలో రోడ్రిగ్స్ దూకుడుగా ఆడగా క్రమంగా మంధాన జోరు పెంచింది. ఇద్దరూ నిలకడగా ఆడటంతో పది ఓవర్లకు స్కోరు 56/1కి చేరింది. కొంతసేపటికే రోడ్రిగ్స్ షార్లెట్‌డీన్ బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడింది. తర్వాతవచ్చిన దీప్తిశర్మను కెంప్ పెవిలి యన్‌కు పంపించింది. అర్థశతకానికి చేరువైన మంధాన ఎకిల్‌స్టోన్ బౌలింగ్‌లో దంక్లీకి చిక్కింది. బౌలింగ్‌లోనే రిచా ఘోష్ క్లీన్‌బౌల్డ్ అయింది. అదే ఓవర్‌లో అమన్ జ్యోత్‌కౌర్ రెండుఫోర్లు బాది భారత్‌ను విజయ తీరాలకు చేర్చింది.



మెరైన్ కమెండోలు గవర్నర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం



సముద్రంలో బాంబులు పేల్చిన దృశ్యం

# భళా! నేవీ..

≫ విద్యార్థులు హార్స్ షైప్ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. మార్కోస్ డెమో స్లీ ఆప్స్ యుద్ధ విమానాలు సీరింగ్ హెలికాప్టర్లలో వచ్చిన మెరైన్ కమెండోలు సిట్టింగ్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి అదే హెలికాప్టర్ నుంచి తాడుతో వేలాడుతూ జాతీయ పతాకాన్ని గాలిలో ఆడిస్తూ వెళ్లారు. జెమినీ బోట్లపై దిగిన డైవర్లు, మెరైన్ కమెండోలు తీరాన మాటువేసిన శత్రు మూకలను అదుపులోకి తీసుకొని వెళ్లడంతో ఇసుకలో బంకర్లు శత్రువులకు యుద్ధవీరులు ఎక్కడ ఉన్నారో తెలియకుండా దట్టమైన పొగలు విడుదల చేస్తూ అటుఇటు తిరిగిన సమయంలో బందీగా ఉన్న శత్రువులను జీపులో ఎక్కించుకొని అక్కడ నుండి సురక్షిత స్థలానికి చేర్చడంతో పాటు అక్కడ ఆయిల్ బాంబును పేల్చడంతో శత్రువులను భయభ్రాంతులను గురిచేసి తమ సత్తా చాటుకున్నారు. మెరైన్ కమెండోలు అత్యంత నైపుణ్యంతో స్కై డైవింగ్ చేస్తూ పారాచూట్లు సాయంతో వేదిక వద్ద దిగి గవర్నర్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ విన్యాసం అందరినీ కళ్లార్పకుండా చేసింది. సముద్రంలో సమరానికి వెళుతున్నట్లుగా మరోకటి వేగంగా కదులుతూ వెళ్లిన యాంటి సబ్‌మెరైన్, వార్‌ఫేర్ నౌకలు విన్యాసాలు, ఆకాశం దద్దరిల్లేలా చేశారు. సముద్రంలో నేవీ విమానాలు దళాలు ఆకాశం దద్దరిల్లేలా దిక్కులు పిక్కటిల్లేలా విన్యాసాలు ప్రదర్శించాయి. హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, మిగ్ విమానాలు బోయింగ్ విమానాలు ప్రత్యే కతలు చాటాయి. సముద్రంలో దూసుకొని వెళుతున్న యుద్ధ నౌకలపైకి నాలుగు హెలికాప్టర్లు అదే వేగంతో ల్యాండ్ కావడం తిరిగి అక్కడ నుండి గాలిలోకి లేచి వెళ్లిపోవడం వారి నైపుణ్యతకు అర్థం పట్టింది, సాహస విన్యాసాల ప్రదర్శన ముగిసిన తరువాత నేవీ బ్యాండ్‌తో సంగీతం సాయం సంధ్యలో మరో సంగీతంతోపాటు జాతీయ పతాకం, నేవీ పతాకం ను నెమ్మదిగా అవనతం చేసారు. అనంతరం విద్యుత్ దీపాలు వెలిగించిన అనంతరం సముద్రంలో ఉన్న యుద్దనౌకలలో కూడా విద్యుత్ దీపాలను వెలిగించారు. తరువాత యుద్దనౌకలో నుండి పెద్ద గనేలతో పెల్చిన బాంబులతో వచ్చిన ధ్వని చెవ్వులు రింగ్ మనిపించే ఉంది.

# దుర్గమ్మ ఆలయంలో ఇఒ పరిశీలన



ఆదివారం దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** బెజవాడ దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి నరేంద్ర దర్శించుకున్నారు. ఆలయమర్యాదలతో ఆయనకు స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**ఆదివారం సందర్భంగా సూర్యార్చన :**
దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా అర్చకులు సూర్యోపాసన నిర్వహించారు. అలాగే నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, శాంతికళ్యాణాలను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చక స్వాములు లోకం సంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక్తంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొన వచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మ వార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**దుర్గమ్మ చెంత భక్తుల రద్దీ:**
దుర్గమ్మను ఆదివారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

# విపత్తుగా ప్రకటించండి

≫ నికేషన్ రంగాలకు నష్టం జరిగిందని పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు ఆక్వారంగం కూడ నష్టపోయిందన్నారు. తుఫాన్ వల్ల పంట నష్టపోయి ఆవేదనతో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. మత్స్యకార పడవలు, వలలకు కూడ నష్టం జరిగిందనితెలిపారు. వారు జీవనోపాధి కోల్పోయని చంద్రబాబు లేఖలో తెలిపారు. తుఫాన్ ప్రభావం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాలేదని, పొరుగున ఉన్న తమిళనాడుపై కూడ ప్రభావం చూపిందన్నారు.
తుఫాన్ తీవ్రత నష్టం దృష్ట్యా మిచౌంగ్ తుఫాన్‌ను జాతీయవిపత్తుగా ప్రకటించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తుఫాన్ నష్టాన్ని అంచనా వేయటానికికేంద్ర ప్రభుత్వం నుంచి ఒక బృందాన్ని పంపాలనికోరుతున్నానని తెలిపారు. జాతీయ విపత్తుగా ప్రకటిస్తే, తక్షణ, మెరుగైన సహాయం, బాధితులకు అందుతుందని తెలిపారు. మీ ప్రకటన ద్వారా తుఫాన్ బాధితులతో విశ్వాసాన్ని నింపే అవకాశం ఏర్పడుతుందని చంద్రబాబు తన లేఖలో ప్రధాని మోడీని కోరారు.

## బంగాళాఖాతంలో వారంలో మరో భారీ తుఫాన్!

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు మరోసారి తుపాన్ ముప్పు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తుపాను రూపంలో మరో గండం రానుంది. ఇప్పటికే మిచౌంగ్ తుపాన్‌తో తీవ్ర నష్టాల్లో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతాంగం మరోసారి తుపాను బారిన పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 16వ తేదీన బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఇది 18వ తేదీ నాటికి బలపడి అల్పపీడనంగా మారుతుంది. తదుపరి మరింత బలపడే వాయుగుండం, తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది క్రమేపీ బలపడుతూ భారీ తుపానుగా ఏర్పడనుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం దాని గమనం శ్రీలంక-తమిళనాడు-ఆంధ్రప్రదేశ్ వైపుగా కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ గుర్తించింది. ఇది ఆంధ్రప్రదేశ్ వైపుగా 50 శాతం వచ్చే వీలు కన్పిస్తోందని చెబుతున్నారు. ఇదే కనుక తెలుగు రాష్ట్రాల వైపునకు వస్తే ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకూ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తోంది. ఈ సారి భారీ ముప్పు సంభవించే వీలుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పనులను ఈ నెల 15వ తేదీ లోపుగా పూర్తి చేసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

## ఇంటర్ పరీక్షలు

≫ తీసుకుంటుంది.ఇప్పటికే పరీక్షల షెడ్యూల్‌పై అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాతో చర్చించినట్లు సమాచారం. టెన్త్ పరీక్షల్లో సైన్స్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. ఏడు పేపర్లులో టెన్త్ పరీక్ష ఉంటుందని ఇప్పటికే పరీక్షల నిర్వాహణ మండలి ప్రకటించింది. పరీక్షలను వరుసగా నిర్వహించడమా?, పరీక్షకు, పరీక్షకు మధ్య శెలవు ఇవ్వడమా? అనే అంశంపైన పరీక్షల నిరా వ్రహణ మండలి యోచన చేస్తున్నట్లు సమాచారం.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 665921
2nd Prize Rs.7000/- 74056
3rd Prize Rs.3500/-
04743 06133 24130 24950 25322
27282 29250 35887 59488 99705
4th Prize Rs.200/-
0130 0151 3297 3571 4150 4174 7434
7522 8717 9572
5th Prize Rs.100/-
0263 0444 0490 1325 1342 3477 5073
5358 7720 8775
6th Prize Rs.50/-
0069 1655 3474 4958 6192 7838 9605
0145 1726 3743 5044 6200 7845 9669
0185 1905 3806 5049 6382 8070 9677
0281 1920 3846 5162 6528 8287 9806
0328 1931 3929 5227 6742 8299 9832
0742 2064 4035 5268 7000 8378 9883
0788 2110 4089 5515 7045 8482 9898
0816 2137 4171 5529 7194 8552 9915
0855 2169 4228 5731 7301 8593 9942
0898 2424 4364 5776 7395 8978 9966
1059 2662 4662 5787 7497 9004
1170 2725 4688 5861 7570 9238
1213 3250 4769 5904 7610 9268
1382 3285 4897 5929 7712 9306
1426 3344 4937 6066 7751 9424

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 137608
2nd Prize Rs.7000/- 98050
3rd Prize Rs.3500/-
05705 07164 25094 26012 35856
49257 60821 63406 72425 87631
4th Prize Rs.200/-
0500 0792 1493 1926 2486 3982 5517
7401 7563 7824
5th Prize Rs.100/-
0916 1857 2386 2640 3564 4278 5899
7124 7440 9530
6th Prize Rs.50/-
0146 1940 3451 4530 6153 7382 9073
0176 2075 3554 4756 6171 7463 9078
0198 2229 3568 4762 6317 7464 9269
0199 2235 3671 4980 6341 7592 9273
0362 2411 3760 5006 6349 7613 9290
0700 2556 3872 5081 6366 7799 9331
0762 2601 3925 5271 6372 7823 9370
0937 2707 3941 5280 6394 7940 9658
1019 2781 4012 5335 6409 8005 9711
1114 2905 4029 5369 6542 8011 9902
1295 2916 4123 5441 6991 8079
1306 2937 4125 5657 7195 8439
1497 3042 4175 5818 7219 8660
1594 3283 4267 5906 7234 8873
1653 3357 4480 6021 7245 8948

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/12/23

DAY - ROSA SERIES Dr No:216
Ist Prize Rs.100000/- 867426
2nd Prize Rs.7000/- 04165
3rd Prize Rs.3500/-
11900 44795 45922 53747 65270
74320 74572 80634 80810 85845
4th Prize Rs.200/-
0348 0488 1099 1270 1568 2289 4281
7498 7934 8732
5th Prize Rs.100/-
0996 3337 6176 6688 7449 8527 9099
9615 9673 9847
6th Prize Rs.50/-
0031 0616 1935 3331 4818 7699 8996
0078 0760 2371 3490 4891 8011 9038
0179 0809 2403 3590 5065 8098 9102
0182 0832 2484 3764 5191 8127 9119
0186 0963 2495 3931 5779 8301 9358
0202 1084 2559 4020 5838 8381 9483
0324 1184 2704 4043 6328 8506 9621
0331 1253 3022 4145 6445 8509 9729
0337 1406 3031 4148 6803 8524 9864
0373 1547 3120 4179 6837 8571 9989
0414 1632 3145 4286 6838 8682
0547 1706 3170 4308 6851 8804
0562 1733 3185 4343 6975 8831
0606 1853 3254 4564 7235 8840
0610 1932 3321 4792 7655 8882

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 251878
2nd Prize Rs.7000/- 33030
3rd Prize Rs.3500/-
04620 29045 31496 34300 38062
59927 69686 77983 82053 93726
4th Prize Rs.200/-
2789 3483 4944 5148 5252 6236 6699
7855 8500 9364
5th Prize Rs.100/-
0059 0354 1861 2595 3488 4006 4992
5021 8118 8457
6th Prize Rs.50/-
0083 1454 2843 4593 5819 7733 8961
0088 1466 2871 4618 5836 7934 9042
0272 1493 2985 4663 5850 7949 9134
0318 1548 3075 4674 6386 8002 9143
0347 1618 3530 4787 6669 8058 9268
0492 1639 3660 4850 6670 8084 9384
0525 1708 3669 4917 6674 8288 9665
0526 1859 3670 4968 6842 8348 9733
0652 1959 3874 5303 6844 8377 9782
0792 2149 4079 5471 6870 8404 9983
0872 2158 4185 5487 7075 8439
1011 2300 4251 5560 7221 8570
1181 2766 4254 5747 7404 8627
1367 2804 4269 5779 7605 8675
1376 2809 4552 5791 7717 8830

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 713224
2nd Prize Rs.7000/- 33202
3rd Prize Rs.3500/-
01905 06400 16287 21041 21837
23618 37217 63603 72624 79867
4th Prize Rs.200/-
0031 1440 1457 1795 4695 4803 6209
7960 9256 9613
5th Prize Rs.100/-
0016 0731 0963 1243 1257 1694 2162
2240 6595 9947
6th Prize Rs.50/-
0240 1731 2897 4115 5778 7299 9110
0305 1792 2926 4332 6079 7664 9206
0371 1829 3028 4433 6165 7698 9318
0450 1831 3168 4520 6199 7756 9387
0544 1885 3190 4727 6334 7813 9452
0776 1900 3306 4737 6444 7827 9490
0797 2173 3366 4746 6450 7912 9543
0942 2269 3568 4833 6460 8031 9594
0945 2405 3648 4880 6630 8412 9600
0955 2459 3690 4913 6719 8459 9832
0958 2461 3922 5108 7032 8775
1152 2689 3956 5291 7116 8828
1387 2766 3977 5414 7151 8845
1506 2771 4004 5551 7248 8937
1517 2868 4103 5649 7284 9070

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 952341
2nd Prize Rs.7000/- 53136
3rd Prize Rs.3500/-
00242 13494 28895 29428 40860
41452 47437 51097 56152 74311
4th Prize Rs.200/-
1722 1972 4030 4283 4468 4829 5063
8077 8274 8288
5th Prize Rs.100/-
0536 1626 1967 2138 2231 3515 4343
6189 7721 9708
6th Prize Rs.50/-
0375 1855 3301 4694 5974 7298 8853
0504 2041 3324 4763 5994 7390 8943
0561 2050 3359 4777 6100 7400 8962
0563 2080 3392 4909 6293 7573 8973
0587 2107 3476 5068 6390 7605 9091
0632 2146 3527 5094 6482 7686 9210
0834 2437 3721 5183 6498 7768 9494
1172 2506 3842 5186 6507 7836 9584
1458 2780 4074 5222 6518 7977 9758
1460 2882 4098 5343 6546 8081 9794
1586 2997 4255 5445 6551 8113
1611 3096 4401 5501 6848 8459
1633 3105 4492 5546 6878 8479
1751 3111 4587 5840 6954 8597
1834 3280 4656 5933 6994 8674

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 345335
2nd Prize Rs.7000/- 18193
3rd Prize Rs.3500/-
00601 10065 12421 36008 45161
55686 85157 87491 94060 98392
4th Prize Rs.200/-
0103 0341 1421 1770 4414 4849 5071
8058 8135 9992
5th Prize Rs.100/-
1498 1563 2146 3172 5564 5658 5777
7403 8364 8456
6th Prize Rs.50/-
0264 1707 3067 4140 6038 7319 8904
0268 1793 3133 4267 6059 7355 9071
0346 1891 3167 4358 6109 7439 9074
0419 1941 3257 4446 6148 7540 9265
0441 2087 3330 4466 6212 7580 9429
0578 2215 3338 4521 6218 7589 9495
0937 2274 3438 4535 6229 7741 9694
1209 2319 3513 4618 6314 7952 9750
1258 2326 3556 4768 6407 7984 9804
1318 2357 3589 4780 6499 8145 9923
1391 2534 3596 5068 6700 8151
1528 2672 3614 5260 6725 8259
1557 2691 3819 5560 6825 8549
1610 2924 3853 5772 7059 8700
1676 3036 4050 6016 7150 8801

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 574736
2nd Prize Rs.7000/- 13029
3rd Prize Rs.3500/-
04310 10711 19197 30153 31486
39152 43508 59414 78699 92182
4th Prize Rs.200/-
1167 1468 1975 2723 3344 3515 5791
5933 8082 8491
5th Prize Rs.100/-
0926 1822 3543 6638 6863 6996 8186
8287 8747 9446
6th Prize Rs.50/-
0075 1474 3062 4707 6151 7482 9000
0101 1691 3135 4899 6293 7575 9234
0110 1710 3189 4902 6307 7664 9238
0145 1742 3214 4918 6328 8049 9242
0262 1784 3371 4983 6335 8111 9384
0346 1877 3771 5080 6355 8402 9478
0421 1911 4055 5084 6497 8624 9573
0432 1977 4256 5182 6502 8652 9654
0638 1990 4262 5189 6542 8655 9720
0808 2104 4277 5357 6640 8663 9798
0898 2133 4306 5561 6888 8794
1045 2785 4349 5580 7018 8808
1197 3020 4433 5707 7120 8830
1251 3037 4594 5798 7174 8847
1424 3060 4642 5818 7334 8931

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 427459
2nd Prize Rs.7000/- 82950
3rd Prize Rs.3500/-
02828 36451 47803 55256 59345
69369 85654 88204 96100 99124
4th Prize Rs.200/-
0615 1516 1804 2480 3887 4736 5209
8318 8857 9311
5th Prize Rs.100/-
0043 2407 2752 4087 4343 4933 6064
6216 7291 7478
6th Prize Rs.50/-
0073 1648 2779 3949 5976 7839 9341
0092 1800 2930 4055 6107 8028 9551
0236 1832 3024 4492 6150 8065 9662
0242 1870 3066 4520 6483 8185 9739
0330 1967 3081 4610 6590 8455 9755
0364 2075 3205 4615 6674 8500 9803
0437 2086 3216 4638 6814 8509 9816
0488 2172 3360 4822 6898 8583 9839
0509 2195 3382 5160 7100 8593 9846
0723 2266 3402 5168 7142 8781 9991
1026 2319 3428 5450 7207 8996
1036 2393 3514 5461 7439 9018
1048 2579 3582 5621 7637 9036
1201 2659 3668 5632 7707 9185
1588 2718 3745 5808 7756 9194

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 334789
2nd Prize Rs.7000/- 63423
3rd Prize Rs.3500/-
12012 26589 52337 71025 84170
85140 85609 89635 94484 99238
4th Prize Rs.200/-
0417 1033 1140 1543 3732 7384 7871
8113 8552 8648
5th Prize Rs.100/-
1345 1646 2547 3733 5273 7071 7357
7601 8466 8980
6th Prize Rs.50/-
0392 1605 3599 4687 5982 7375 9300
0428 1668 3603 4815 6077 7415 9341
0577 1725 3621 4872 6158 7930 9432
0598 1733 3640 4921 6443 7955 9465
0650 2139 3663 4967 6488 8046 9516
0866 2164 3694 4984 6521 8076 9607
0914 2223 3715 5086 6532 8123 9761
0916 2336 4115 5117 6846 8423 9787
0961 2454 4296 5213 6918 8508 9875
1060 2485 4327 5226 6946 8542 9998
1077 2609 4330 5361 6972 8622
1232 2726 4346 5403 7095 8625
1376 3103 4513 5552 7124 8703
1420 3307 4529 5785 7139 8757
1577 3401 4639 5813 7317 9016

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 742504
2nd Prize Rs.7000/- 75345
3rd Prize Rs.3500/-
18747 29612 29891 31325 31981
53343 53545 64644 75720 97115
4th Prize Rs.200/-
0521 0915 1089 2308 4055 4813 6097
6275 8302 9845
5th Prize Rs.100/-
0360 0848 1285 3189 3277 4498 4788
8390 9311 9348
6th Prize Rs.50/-
0002 1718 3350 4532 5785 7646 8733
0021 1810 3447 4611 6079 7736 8737
0286 1821 3507 4652 6101 7930 8906
0304 1867 3637 4859 6248 7995 8977
0317 1945 3677 4993 6289 8052 9158
0435 2024 3738 4994 6532 8160 9184
0547 2148 3950 5052 6675 8191 9293
0637 2622 3976 5227 6874 8350 9439
0792 2653 4042 5229 6903 8410 9873
0917 2737 4045 5347 7028 8432 9936
0920 2863 4066 5582 7103 8450
1221 2887 4098 5642 7167 8499
1438 3031 4243 5659 7307 8644
1456 3056 4505 5689 7458 8664
1596 3222 4513 5711 7473 8723

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 728181
2nd Prize Rs.7000/- 39814
3rd Prize Rs.3500/-
17331 28726 39199 39985 41931
52495 63781 74470 85803 96997
4th Prize Rs.200/-
0191 1727 2961 3909 4445 4636 4809
6491 8224 9797
5th Prize Rs.100/-
0463 1632 1654 2525 3112 4874 5011
6537 9454 9683
6th Prize Rs.50/-
0060 1546 2568 4497 6259 8041 9337
0088 1584 2695 4584 6350 8158 9430
0100 1614 3073 4626 6403 8165 9461
0116 1783 3218 4675 6411 8236 9472
0208 1792 3325 4708 6713 8255 9507
0264 1847 3515 4834 7046 8272 9538
0507 1916 3592 5067 7221 8281 9545
0580 2026 3722 5182 7236 8348 9672
0719 2162 3881 5246 7374 8396 9788
0725 2199 3923 5275 7539 8409 9806
0853 2271 4194 5523 7758 8423
0932 2300 4275 5685 7774 8426
0991 2496 4302 5745 7799 8799
1109 2501 4424 5833 7890 9051
1241 2510 4426 5883 7904 9298

## కర్ణిసేన చీఫ్ హత్యకేసులో షార్ప్ షూటర్ల అరెస్టు

**జైపూర్, డిసెంబరు 10:** రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేడీ దారుణ హత్యకేసులో ఇద్దరుషూటర్లను పోలీసులు అరెస్టుచేసారు. నిందితులతోపాటు వారి సహచరుడు ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాలప్రకారం సుఖ్‌దేవ్ హత్యకేసులో నిందితులను పట్టుకునేందుకు ఢిల్లీ, రాజస్థాన్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తుచేపట్టారు. ఈక్రమంలోనే రోహిత్ రాఠోడ్, నితిన్‌ఫౌజీ అనే ఇదనదరు షూటర్లను చండీగఢ్‌లో అరెస్టుచేసారు. వీరితోపాటు మరో వ్యక్తి ఉద్దమ్‌సింగ్‌నుకూడా అదుపులోకి తీసుకున్నారు. గోగామేది ఈనెల 5న పట్టపగలు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ముగ్గురు దుండగుల్లో ఒకడైన నవీన్‌షశ్రీకావత్ సహచరుల కాల్పుల్లో మరణించాడు. సుఖ్‌దేవ్ హత్యకు తమదే బాధ్యత అంటూ లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు అనుబంధంగాపనిచేసే రోహిత్ గోదారా గ్యాంగ్‌ప్రకటించింది. పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. నిందితుల సమాచారం ఇచ్చినవారికి ఐదు లక్షల రివార్డును కూడాప్రకటించారు.

# విజయవాడ- హైదారాబాద్ జాతీయరహదారిపై నిలిచిన వాహనాలు



67వ జాతీయ రహదారిపై దట్టంగా పొగమంచు కమ్ముకున్న దృశ్యం

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ-హైదారాబాద్ 67వ నెంబరు జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జాము నుంచి ఇంచుమించు ఉదయం 8గంటల వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ తరువాత వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగాయి.వేకువ జాములో దట్టమైన మంచు జాతీయరహదారిని కమ్ముకుంది. వాహనాల లైటింగ్‌లో సైతం ఎదురుగా ఉన్న వాహనాలు కన్పించని పరిస్థితి ఉండటంతో పోలీసు పెట్రోలింగ్ వాహన సిబ్బంది హెచ్చరికతో ఎక్కడి అక్కడ రోడ్డు పక్కగా వాహనాలు నిలిపివేసారు. ఉదయం అయిదు గంటల నుంచి దాదాపు 8 గంటల వరకు ఈ పరిస్థితి ఉంది.ఆ తరువాత కుడా వాహనాలు చాలా నెమ్మదిగా ముందుకు సాగాయి.ఈ పరిస్థితి ఎపి,తెలంగాణా సరిహద్దు ప్రాంతాలైన కొదాడ, జగ్గయ్యపేట, నందిగామ, కీసర చెక్‌పోస్టు, కంచికచర్ల, ఇంచుమించు ఇబ్రహింపట్టణం వరకు నెలకుంది. తెల్లవారుజాము సమయంలో పొగమంచు అధికంగా ఉంటున్నందున జాతీయ రహదారిపై ఎదుటి వాహనాలను గమనిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అపరమితమై చలి, పొగమంచు కారణంగా ఈ ప్రాంతంలో జనజీవనం కూడా స్తంభించింది. ప్రజలు బయటకు రావడానికి భయపడ్డారు. ఉదయపు నడకదారులను, సైకిలిస్టులను మంచు విపరీతం కురుస్తున్న దృష్ట్యా ఇంటికే పరిమితం కావాలని,చలికోట్లు,,చలిటోపీలు ధరించి బయటకు రావాలని అధికారులు సూచనలు జారీ చేసారు. లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ ప్రాంతాల్లో నేటి ఉదయం 19డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది.మంచు అధికంగా కురవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

## వారం - వర్జ్యం

తేది : 11-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
చతుర్ధశి తె.6.24, విశాఖ మ.12.13,
వ.సా.4.10-5.45,
దు.మ.12.22-1.07, 2) మ.2.36-3.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలకు సంబంధించిన నిర్ణయాలను అమలు పరుస్తారు. వస్తు లాభం.

**వృషభం :** న్యాయబద్ధమైన మీ వాదనలను సంబంధిత అధికారులకు తెలియజేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మిథునం :** రోజువారీ వాయిదాలు చెల్లించడం కష్టతరమౌతుంది. ప్రత్యర్థుల వ్యూహాలను భగ్నం చేస్తారు.

**కర్కాటకం :** లీజులు, లైసెన్స్‌లను పొడిగింప చేసుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.

**సింహం :** సహోదరీ వర్గంతోటి అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలు. ధనలాభం.

**కన్య :** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరును సంపాదిస్తారు. సాహిత్య కళారంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం :** విలాస వంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉమ్మడి కొనుగోళ్లను సాగిస్తారు.

**ధనుస్సు :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులను చేస్తారు.

**మకరం :** మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. రహస్య సమాచారం వెలుగు చూస్తుంది.

**కుంభం :** సన్నిహిత వర్గం యొక్క సహాయ సహకారాల వలన లబ్ధిని పొందుతారు. కొనుగోళ్ళు చేస్తారు.

**మీనం :** అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న పని దొంగలను కట్టుదిట్టంగా పట్టుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
11-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 311, పేజీలు : 10+2 వెల : 6.50

## బిఆర్‌ఎస్‌పై వ్యతిరేకత వల్లే కాంగ్రెస్ గెలుపు: ప్రశాంత్ కిశోర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్10:** ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని చెప్పడం కంటే బిఆర్‌ఎస్ ఓడిందని చెబితేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు. బిఆర్‌ఎస్‌పై ఉన్న వ్యతిరేకతే వారిని ఓడించిందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్ మినహా తెలంగాణ, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని, ఇతర పార్టీల గెలుపునకు కారణమైందని ప్రశాంత్ కిశోర్ విశ్లేషించారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి అధికారం నిలబెట్టుకోగా. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో బిజెపి విజయం సాధించి అధికారం ≫6

## దక్షిణాఫ్రికాతో తొలిమ్యాచ్‌కు వరుణ గండం

**డర్బన్:** దక్షిణాఫ్రికా, భారత్ జట్లమధ్య జరగాల్సిన మూడు టి20ల సిరీస్ తొలిమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. భారత కాలమానంప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభం కావాల్సిన తొలిమ్యాచ్‌పై ఇరుదేశాల అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తీరా మ్యాచ్‌ప్రారంభం సమయానికి వర్షం కారణంగా టాస్ ఆలశ్యం అయింది. రాత్రిపది గంటలవరకూ కూడా వర్షం తగ్గకపోవడంతోఅంపైర్లు టీమ్ కెప్టెన్లతో చర్చించి తొలిమ్యాచ్‌ను రద్దు చేస్తు న్నట్లు ప్రకటించారు. మ్యాచ్ జరిగే స్టేడియం పరిసరాల్లో ≫6

# జవాబుదారీ తనంతో ప్రజాప్రతినిధులుండాలి



### ఎన్నికల్లో హింసకు తావులేదు

### సచివాలయ వ్యవస్థ నిరంకుశంగా ఉండరాదు..

### మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ

**తిరుపతిరూరల్, డిసెంబరు10 ప్రభాతవార్త:** ఎన్నికల బాభితా పారదర్శంగా జరగాలని, అహింసకు తావు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రధాన కార్యధర్శి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సూచించారు. రాష్ట్రంలో 20 లక్షల ఓటర్లలలో అవకతవకలు ఉన్నాయని సూచించారు. ఓటరు జాభితాలో అవకతవకలను పరిష్కరించాలన్నారు. ఆదివారం తిరుపతి భైరాగిపట్టేడలోని గంధమనేని శివయ్య భవన్‌లో సి.ఎఫ్.డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ గతంలో బూత్ లెవల్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించేవారని, కానీ ప్రస్తుత పరిస్థితులలో బిఎల్‌ఓలు పారదర్శకంగా వ్యవహరించలేదని ఆరోపించారు. వీరికి సరైన శిక్షణ లేదని ఆరోపించారు. అధికార పార్టీ నేతల బంధీలుగా బిఎల్‌ఓలు వ్యవహరిస్తున్నారని తెలిపారు. దక్షిణ ఆంధ్ర ప్రాంతాన్ని మిచౌంగ్ తుఫాన్ విధ్వంసం సృష్టించిన విషయం తెల్సిందే అన్నారు. మరణించిన ఓటర్ల ఓట్లుతో పాటు డబుల్ ఓట్లను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. గంప గుత్తాగా ఓటర్లను తొలగించరాదనే నిబంధన ఉందన్నారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయని తెలిపారు. ఓటరు జాభితా ముసాయిదాలో అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగబద్ధ పాలన ద్వారానే ప్రజలకు సుఫరిపాలన అందుతుందని తెలిపారు. ప్రజల పట్ల, ప్రజాస్వామ్యం పట్ట నిరంకుశంగా వ్యవహరించరాదన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజా పాలకులుగా కాకుండా ప్రజా సేవకులుగా ఉండాలన్నారు. పార్టీ మెనిపెస్టో మేరకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. ≫7

# మెరుగుపడిన గ్రామీణ ఉపాధి

### స్వయంశక్తి రంగాలకు భారీగా నిధులు

### లక్షల్లో పనిదినాలు లక్ష్యం

### ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా: సీఎం జగన్



**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ఉపాధి రంగంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గణనీయ ఫలితాలను సాధించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఉపాధి హామీతో పాటు స్వయంశక్తిరంగాల్లో ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ విషయంలో రూ.లక్షల కోట్ల వ్యయం సుస్థిర ఆర్థిక ప్రగతి లక్ష్యంగా గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని .ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థికంగా పరిపుష్టం అయ్యేందుకు పలు చర్యలను తీసుకుందన్నారు. గ్రామీణ ఉత్పత్తుల విక్రయానికి వారితో మార్ట్‌లు, అల్పాహారశాలలు ఏర్పాటు చేయించిందన్నారు. ఇకఉపాధి హామీలో భాగంగా ఈ ఏడాదికి పనిదినాలు సంఖ్యను లక్షల్లో కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభివృద్ధి పనులు, ఉపాధిహామీలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్ధికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింత విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు, చేయూత కింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్ళపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని సీఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలన అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్ళించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిక ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు. అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కుడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్ధవంతంగా కొనసాగించాలన్నారు. మహిళలు తయారు చేస్తున్న వస్తువులు, ఉత్పాదనలకు సంబంధించి మంచి మార్కెట్ వ్యవస్థ ఉండాలన్నారు. దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు. 45-60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. హిందుస్తాన్ యూనీలీవరు, ఐటీసీ లిమిటెడహ్, రిలయెన్స్, అజియో, జీవీకే, మహేంద్ర, కాలా గుడి, ఇర్కా, నైనా పీఅండ్‌జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ≫7

# జనసేన, టిడిపి సంకీర్ణ సర్కార్ ఖాయం



### నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు: లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** తుని నియోజకవర్గం ఒంటిమామిడి క్యాంప్ సైట్ నుండి 218వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ మద్యాహ్నం శృంగవృక్షం విడిది కేంద్రం వద్ద కాకినాడ సెజ్ రైతులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. వైఎస్ హయాంలో సెజ్ పేరుతో తక్కువ పరిహారం ఇచ్చి మా భూములు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇస్తాం అని మోసం చేశారు. భూమి ఇవ్వడానికి ఒప్పుకోకపోతే బలవంతంగా లాక్కున్నారు. చంద్రబాబు హయాంలో మాకు ఎకరానికి రూ.2లక్షల అదనపు సాయం అందించారు. జగన్ పాదయాత్రలో వచ్చి పరిహారం పెంచుతాం అని హామీ ఇచ్చి మోసం చేసాడు. కంపెనీలు తరలిస్తామని తప్పుడు హామీలు ఇచ్చారు. ఇప్పుడు సెజ్‌కి గోడ కట్టి కనీసం పశువులు మేపుకోవడానికి కూడా ఒప్పుకోవడం లేదని రైతులు వాపోయారు. సెజ్ భూములు వైసిపి నాయకులు రియల్ ఎస్టేట్ కోసం ≫7

# హైవేపై రోడ్డు ప్రమాదం

### చిన్నారి సహా ఎనిమిది మంది సజీవదహనం

**బరేలి, డిసెంబరు 10:** బరేలి జాతీయ రహదారిపై ముందురోజు రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఒక చిన్నారితో సహా ఎనిమిది మందిసజీవదహనం అయ్యారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న డంపర్‌ను ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నైనితాల్ నేషనల్ హైవేపై ఈ దుర్ఘటన జరిగింది. భోజీపుర పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగిన ఈప్రమాదానికి కారణం కారు టైర్ బరస్ట్ అయితే డివైడర్‌ను ఢీకొని అటుగా వస్తున్న డంపర్ ట్రక్‌ను ఢీకొన్నది. వెనువెంటనే మంటలు ఎగిసి పడటంతో కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిస జీవదహనం అయ్యారు. సమయానికి కారు సెంట్రల్ లాకింగ్ ≫6





వార్త

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.
-నెపోలియన్

# అధినేతల్లో పెరుగుతున్న పదవీకాంక్ష!

ప్రజాజీవితం పేరుతో రాజకీయాల్లోకి చేరి ఒక్కసారి పదవిని చేపట్టిన అధినేత ఎవ్వరికైనా సరే పదవీకాంక్ష పెరిగిపోతోంది. ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. అది భారత్ అయినా ఇతరప్రపంచదేశాల్లో ఏదైనా సరే అదే తీరు. అదే ధోరణులు బలంగా వీస్తున్నాయి. ఇందుకోసం అవసరమైన రాజ్యాంగ సవరణలు సైతం తెచ్చుకుంటున్నారు. పదవిలో ఉండగానే భవిష్యత్తులో అడ్డంకులు లేకుండా చక్కబెట్టుకుంటున్నారు. ఆసియాలోని అగ్ర రాజ్యం అయిన చైనాలో జిన్‌పింగ్ అదే ధోరణిలో వెళుతున్నారు. రాజ్యాంగ సవరణలు అంటే చైనా పీపుల్స్ పార్టీని సైతం తనకు అనుకూలంగా తీర్మానాలు చేయించేసుకున్నారు. దీనితో ఒకవిధంగా చెప్పాలంటే రాబోయే కొన్ని తరాలపాటు తానే అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన అధికార చట్రాన్ని రూపొందించుకున్నారు. ఇపుడు యూరోప్‌లో అత్యంత కీలకదేశం అయిన రష్యాలో కూడా ఇదే పరిస్థితి అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ మరోసారి ఎన్నికయ్యేందుకు ఇప్పటినుంచే ప్రతిపాదనలు సిద్ధంచేసుకున్నారు. అంతేకాకుండా వచ్చే ఏడాది మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని కూడా ప్రకటించారు. ఆనాటి బోరిస్ ఎల్సిసిన్ నుంచి 1999లో అధికారం చేపట్టిన తర్వాత అప్పటినుంచి అప్రతిహతంగా ఆ పదవిలో కొనసాగుతూనే ఉన్నారు. తర్వాత జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో 53శాతంఓట్లు సాధించిన ఆయన ఆ మరుసటి ఎన్నికల్లో 71.3శాతం ఓట్లు రాబట్టుకున్నారు. దిమిత్రి మెద్వెదేవ్ ఆనాడు అధ్యక్షుడుగా కొనసాగితే పుతిన్‌ప్రధానిగా కొనసాగారు. క్రమంగా తన పట్టును కాపాడుకుంటూ వచ్చిన పుతిన్ రష్యా అధ్యక్షుడుగా జోసెఫ్ స్టాలిన్ తర్వాత సుదీర్ఘకాలం అధ్యక్షుడుగాచేసిన నేతగా ఎదిగారు. ఇపుడు మళ్లీ మరో ఆరేళ్లపాటు కొనసాగేందుకు వీలుగా తనపావులు కదుపుతున్నారు. పాశ్చాత్య ప్రపంచం మొత్తం పుతిన్‌ను యుద్ధనేరస్తుడుగా భావిస్తారు. నియంతగా కూడా వర్ణిస్తారు. అయితే ప్రజాభిప్రాయసేకరణలో మాత్రం పుతిన్‌కు 80శాతంరేటింగ్ వచ్చింది. ఉక్రెయిన్‌పై యుద్ధంతో ఓపక్క తన దేశంపై ఇబ్బడిముబ్బడిగా పశ్చిమదేశాలు ఆంక్షలు పెంచేసాయి. రష్యాతో ఎలాంటి డీల్స్ పెట్టుకోవద్దని కూడా ప్రకటించాయి. అయినా కూడా పుతిన్ తనదైన శైలిలో ముందుకు పోతూ ఆర్థికవ్యవస్థను చక్కబెట్టుకోవాలనే తపనతో ఉన్నారు. అమెరికా ఇతర పాశ్చాత్యదేశాలను వ్యతిరేకించే దేశాలతో దోస్తీకి దిగి తన రాజకీయ చతురతను చాటి చెప్పారు. ముఖ్యంగా చైనా, ఉత్తరకొరియా,చెకోస్లేవేకియా వంటి దేశాలు రష్యాకు పొరుగుననే ఉన్న బెలారస్, హంగరీ, పోలాండ్ వంటివి ఆయనకు అండగా కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన పుతిన్ తన ప్రతిష్టకు మచ్చరాకముందే అధ్యక్షుడుగా మరోసారి కొనసాగాలన్న తపనతో ఉన్నారు. ఇందుకోసం ప్రతిపక్షాలను ఏరిపారేస్తున్నారన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ప్రభుత్వ విధానాల్లో లోపాలను ఎత్తిచూపించిన ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్నీని జైలుకు పంపించాడు. ఇలా తనకు ఎదురుతిరిగి నాయకులందరినీ జైళ్లకు పంపించారు. కొందరయితే ఇతర దేశాలకు పోయి ఆశ్రయం పొందుతున్నారు. ఇపుడున్న ఎన్నికల్లో కూడా పుతిన్‌కు నామమాత్రపు పోటీయే అని చెప్పాలి. ఆనాడు పోటీచేసిన కమ్యూనిస్టునేత పావెల్ గ్రుడినిన్ మళ్లీపోటీచేయవచ్చని అంచనా. రష్యాలో దొంగలు, నేరస్తులు పాలిస్తున్నారని విమర్శించిన నవాల్నీ జైలుకే పరిమితం అయిపోయారు. రష్యా నేషనలిస్టు ఇగర్ గిర్కిన్ సైతం కస్టడీలోనే ఉన్నాడు. గత ఎన్నికల్లో ఆరుగురు పోటీచేసినా ఈసారి ఎన్నికల్లో ఆ పోటీ కూడా ఉండకపోవచ్చన్నది అంచనా. రష్యా ఆర్థికవ్యవస్థను పటిష్టంచేసే పనులతోపాటు రక్షణరంగ ఉత్పత్తులను ప్రపంచదేశాలకు విక్రయించడంలో రష్యాతనకు తానేసాటి.ఓపక్క అమెరికా పోటీ వచ్చిఒత్తిళ్లు పెంచుతున్నా రష్యాఒప్పందాలుమాత్రం ఎక్కడా తగ్గలేదు. అదే విధంగా ప్రధాన వనరుగా ఉన్న చమురు,గ్యాస్ సరఫరాలు కూడా ఉన్నాయి. ఈనేపథ్యంలోనే పుతిన్ తన మొండి వైఖరిని వీడకుండా మరోసారి అధ్యక్షపదవికి పోటీచేస్తానని ప్రకటించారు. వాస్తవానికి గతంలోనే ఉభయసభల్లో రాజ్యాంగ సవరణలు తెచ్చి మరో రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు మార్గం ఏర్పాటుచేసుకున్నారు.ఒకప్పటి రష్యా అధ్యక్షులు జోసెఫ్ స్టాలిన్, లియోనిడ్ బ్రెజ్నేవ్‌ల 18 ఏళ్ల కాలాన్ని మించి ఇపుడు పుతిన్ పదవిలో కొనసాగుతున్నారు. ఇలా ఈ రష్యా చైనా దేశాలేకాదు యూరోపియన్ దేశమైన అజర్‌బైజాన్ కూడా ఇదే రూటులో వెళుతోంది. దీన్నిబట్టి చూస్తే దేశాధినేతల్లో ప్రజాసేవకంటే పదవీకాంక్ష పెరుగుతున్నదనే స్పష్టం అవుతోంది. కేవలం ఈ మూడు దేశాలే కాదు ప్రపంచదేశాల్లో అత్యధికంగా చిన్నదేశాల్లోనే ఈ పదవీకాంక్ష రాజకీయాలు కొనసాగుతున్నాయి. తిరుగుబాటుతో అధ్యక్షపదవిని కైవసం చేసుకోవడంలేదంట ఎన్నికలను ఏకపక్షం చేసుకోవడం ద్వారా తమ పదవులను రక్షించుకుంటున్నారు. దేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ పేరిట తమకే అవగాహన ఉందంటూ ఈ నేతలు పదవీకాంక్షతో రగిలిపోతున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఈ నాయకులు మళ్లీ పదవిలోకి రావడం అనేది అసంభవం అని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. అందుకే పదవుల కోసం అవసరమైనన్ని అడ్డదారులు తొక్కుతూ తమకు అనువుగా మొత్తం వ్యవస్థలనే మార్చేసుకుంటున్నారు. మొత్తం మీద నేతల్లో పెరుగుతున్న పదవీకాంక్ష ఆదేశ రాజ్యాంగ స్వరూప స్వభావాలనే మార్చేస్తున్నది. సవరణలు తెచ్చుకోవడం ద్వారా తమ పదవిని కాపాడుకునేందుకే అధినేతలు పాలకులాడుతున్నారనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్ వెబ్‌స్టర్

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యం గల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### నోటిఫికేషన్లు జారీ చేయాలి

దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా నిర్మూలించడానికి ఎన్నిచట్టాలు తీసుకొచ్చినా నేరాల సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. అలాగే వీటిని ఎదుర్కోవడానికి కీలకమైన మహిళా పోలీసుఅధికారుల కొరత ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా ఉందని ఇటీవలే కేంద్రం తమ నివేదికలో వెల్లడించింది. పోలీసు శాఖలో కనీసం 33 శాతం మంది మహిళలు ఉండాలని 2013 నుంచి ఐదుసార్లు అడ్వైజరీలు కేంద్రప్రభుత్వం జారీచేసిన అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. కావునా స్త్రీల రక్షణ కోసం ప్రవేశపెట్టిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. అలాగే పోలీసు సిబ్బంది నియామకాల్లో మహిళల సంఖ్య పెరిగేలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేయాలి. అప్పుడే వారికోసం తీసుకొచ్చిన చట్టాలకు సార్ధకత ఏర్పడుతుంది.

-జక్కుల నేహ, ముప్కాల్, నిజామాబాద్

### అర్హులకే రైతు భరోసా

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడి పథకం ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధులా కాకుండా అర్హులైన రైతులకు, కౌలుదారులకు మాత్రమే వర్తింపచేయాలి.తెలంగాణ రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులు దాదాపు 90 శాతం ఉన్నారు. వీరికి మాత్రమే పెట్టుబడి సాయంఅందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పెద్ద భూస్వాములను,ఈ పథకం నుంచి మినహాయించాలి. తద్వారా ప్రజాధన దుర్వినియోగాన్ని తగ్గించి సామ్యవాద ప్రజాస్వామ్యాన్ని సాధించాలి.

-శాగ్రశ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ప్రజావాణి నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్‌అమలులో ఉన్నందున రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కావునా11వ తేదీ సోమవారం నుంచి అన్ని జిల్లాల్లోని కలెక్టర్ ఆఫీసుల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలి. ఇప్పటికే ప్రజలు, రైతులు వారికున్న సమస్యలతో ఆవేదన చెందుతున్నారు.కావునా ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే ప్రజావాణిలో సమస్యలపరిష్కారంలో తీవ్రకాలయాపన జరుగుతుందనే విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామజిల్లా

### రైళ్లలో సౌకర్యాలు కల్పించాలి

రైళ్లు భారతీయ ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిది.ప్రతి సంవత్సరం ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా అదే సంఖ్యలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు పెరగడం లేదు. ప్రతిరోజూ లక్షలాదిప్రయాణికులు తమ ప్రాణాలుచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాలలో లిఫ్ట్, ఎక్స్‌లేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం. సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వుడ్ బోగీలసంఖ్య తక్కువగా ఉండటంవలన స్లీపర్‌కోచ్‌లలో సామాన్య ప్రయాణికులు ఎక్కడంతో ఎక్కువ ధరచెల్లించి రిజర్వు టికెట్ తీసుకున్నవారు అసౌకర్యం గా ప్రయాణం చేస్తున్నారు. బోగీలలో కెపాసిటీకిమించిన ప్రయాణికులుఉండటం మూలాన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. నీటి కొరత కారణంగా వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించబడ్డవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించాలి.

-ఆళవాందర్ వేణుమాధవ్, హైదరాబాద్

### పొంచి ఉన్న ప్రమాదం

భారత్‌కు ప్రమాదం పొంచి ఉంది నిజమే. విదేశాంగ విధానం పరంగా గ్లోబల్ సౌత్ లీడర్‌గా ఎదగాలి అనుకుంటున్న భారత్‌కు మాలదీవులు, మయన్మార్, చైనా, పాకిస్థాన్ నుండి సవాల్ ఎదురుకాబోతోంది బంగ్లాదేశ్‌లో కూడా త్వరలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో షేక్ హసీనా ఒకవేళ అధికారంలోకి రాకపోతే అది కూడా ఇండియాకు వ్యతిరేకంగా వెళ్లే ప్రమాదం ఉంది.చైనా విసిరిన వన్‌బెల్ట్ వన్ రోడ్ వలలో చాలా చిన్న దేశాలు చిక్కుకొని ఇవ్వాళ అభివృద్ధి సాకుతోచైనా అప్పుల ఊబిలో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. దానికి పాకిస్థాన్ శ్రీలంక సజీవ ఉదాహరణలుగా ఉన్నాయి. అయితే ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి? గ్లోబల్ సౌత్‌లోని అన్ని దేశాలను కలుపుకొనిపోవడమే కాదు.

-భారత అవినాష్, జనగామ

### ఆరు గ్యారంటీల అమలుపై ఆసక్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్‌ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాల అమలుపై ఇప్పుడు ఆసక్తి మొదలైంది. మహిళలు, రైతులు, యువత, ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిగా నమ్మి కాంగ్రెస్ వెంట నిలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి కూడా ఆరు గ్యారంటీ పథకాల అమలు దస్త్రంపై తొలి సంతకం చేశారు విద్యకు భరోసా కల్పించే యువ వికాసం పథకంఅమలు కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# కొత్త ప్రభుత్వం ముందు ఉన్న సవాళ్లు!

**రేవంత్ రెడ్డి పాలనని కెసిఆర్ పాలనని ప్రజలు బేరీజు వేసి చూసే క్రమంలో రేవంత్ రెడ్డి పనితీరు మెరుగ్గా లేకపోతే ఆ ప్రభావం ప్రభుత్వ మనుగడపైన పడుతుందనడంలో సందేహమే లేదు. తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై ప్రశ్నించే తత్వము ఆత్మగౌరవం మెండుగా ఉన్న ప్రజలను వారి ఆకాంక్షలమేరకు పాలించి మెప్పించడం కత్తి మీద సామే. ఈ సవాల్‌ని రేవంత్ రెడ్డి లాంటి డైన మిక్ లీడర్ ఎంత వరకు స్వీకరించి విజయం సాధిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో కూడిన ప్రజాస్వామ్య పాలన మార్పు కోరుకున్నారు అనేది వాస్తవం. కాంగ్రెస్ నుంచి దానిని ఆశిస్తున్నారనేది సత్యం.**



డాక్టర్ తిరునహరి శేషు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన రెండు ఎన్నికలలో ఓటమి పాలై దరిదాపు 10 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడోసారి జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో అనూహ్య విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నాయి. రాజకీయ సవాళ్లతో పాటు పాలనాపరమైన సవాళ్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన గ్యారంటీలు, మేనిఫెస్టో హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ప్రజలు ఆకాంక్షలను ప్రజల సమస్యలను తీర్చడమే కాదు ప్రజల మనోగతానికి అభీష్టానికి అనుగుణంగా పాలన అందించాల్సిన గురుతరమైన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలి. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ అధినేత ప్రభుత్వ అధినేత ఒకరే కాబట్టి పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి గ్యాప్ కనిపించలేదు.కానీ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ లాగా ప్రాంతీయ పార్టీ కాదు. అది ఒక జాతీయ పార్టీ కాబట్టి జాతీయ నాయకత్వాన్ని రాష్ట్ర పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో నడిపించే క్లిష్టమైన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉంటుందనే విషయాన్ని గమనించాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సందర్భాలలో అనేక విషయాలపై పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం కొరవడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాంగ్రెస్ లాంటి పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సొంత పార్టీ నేతలే ప్రతిపక్షాల కంటే బలంగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను విమర్శించిన సందర్భాలే ఎక్కువ. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ అధినేత ఒకవైపు, పార్టీని మరొకవైపు ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లకపోతే ఆ ప్రభావం పాలనపై పడుతుందడంలో సందేహం లేదు.గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీఆరుగ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 66 అంశాలతో కూడిన మేనిఫెస్టో భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ హామీల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ఆశలను రేకెత్తించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను, గ్యారెంటీలను అమలు చేయడానికి దరిదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరమవుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల 90వేల కోట్ల రూపాయలు మాత్రమే. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే మరొక లక్ష కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ అవసరమవుతుంది. కాబట్టి కొత్త ముఖ్యమంత్రికి ఎదురయ్యే అతి పెద్ద సవాల్ హామీల అమలుకు కావాల్సిన నిధులను సేకరించడం. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేయడానికి 52వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి దరిదాపు 80 వేలకోట్ల రూపా



యలు అవసరమవుతున్నాయి. కాబట్టి ముందుగా ఈ ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి కావాల్సిన నిధులను సేకరించాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం రైతుబంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్ల అమలు కోసం పెద్దఎత్తున అప్పులు చేసింది. భూములు అమ్మిందనే విమర్శలను ఎదుర్కొంది. గృహ వినియోగదారులకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్తును అందించడానికి దరిదాపు 3431 కోట్ల రూపాయలు అవసరమవుతుందని విద్యుత్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించడమే కాదు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వలేని పక్షంలో, కాంగ్రెస్ పార్టీ తన హామీలను అమలు చేయలేని పక్షంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి పెద్దఎత్తున విమర్శల పాలయ్యే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు మనుగడ తన హామీల అమలుపైనే ఉందనే విషయాన్ని గమనించాలి. గత రెండు ఎన్నికలలో 2014లో గానీ, 2018లో గానీ శాసనసభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడలేదు. అలాగే ఫిరాయింపులను ప్రోత్సహించిన పాలక పక్షం ప్రతిపక్షాల బలాన్ని తగ్గించగలిగింది. దానితో శాసనసభలో పాలక పక్షానికి పెద్దగా ఇబ్బందులు ఎదురుకాలేదు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి పాలకపక్షం శాసనసభలో బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కొని ప్రభుత్వాన్ని నడపాలి. శాసనసభలో ప్రతిపక్షంలో 54 మంది సభ్యుల బలం కలిగి ఉంది. కాబట్టి అనేక విషయాలలో బిల్లుల విషయంలో పాలకపక్షాన్ని ఇబ్బందిపెట్టే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వపక్షంలో సాధారణ మెజారిటీ కేవలం 65 మంది సభ్యుల బలం మాత్రమే కలిగి ఉంది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల, విధానాల వల్ల ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోతుంటే ప్రభుత్వ ఎమ్మెల్యేల బలం తగ్గిపోయి ప్రభుత్వం మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి చాలాజాగ్రత్తగా పాలనాపరమైన నిర్ణయాలలో ఆరోపణలకి, అవినీతికి తావులేకుండా ప్రజల మన్ననలను పొందాల్సి ఉంటుంది. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా చాకచక్యంగా పాలనను ముందుకు నడిపించడం ముఖ్యమంత్రికి సవాలే. తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి పాలనా అనుభవం లేదు. గతంలో ఒక్కసారి కూడా కనీసం మంత్రిగాబాధ్యతలు చేపట్టలేదు. కానీ ఏకంగా ముఖ్యమంత్రిగా వ్యవహరించబోతున్నారు. కాబట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మంత్రులుగా పనిచేయకుండానే ఏకంగా ముఖ్యమంత్రులు కాగలిగారు. గతంలో పాలన అనుభవం లేని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిని అత్యంత బాధ్యతాయుతమైన పదవిగా కాకుండా గుంపు మేస్త్రి పదవిగా భావిస్తే కచ్చితంగా సమస్యలు ఎదుర్కొంటారు. రేవంత్ రెడ్డి పాలనని కెసిఆర్ పాలనని ప్రజలు బేరీజు వేసి చూసే క్రమంలో రేవంత్ రెడ్డి పనితీరు మెరుగ్గా లేకపోతే ఆ ప్రభావం ప్రభుత్వ మనుగడపైన పడుతుందనడంలో సందేహమే లేదు. తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై ప్రశ్నించే తత్వము ఆత్మగౌరవం మెండుగా ఉన్న ప్రజలను వారి ఆకాంక్షలమేరకు పాలించి మెప్పించడం కత్తి మీద సామే. ఈ సవాల్‌ని రేవంత్ రెడ్డి లాంటి డైనమిక్ లీడర్ ఎంత వరకు స్వీకరించి విజయం సాధిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో కూడిన ప్రజాస్వామ్య పాలన మార్పు కోరుకున్నారు అనేది వాస్తవం. కాంగ్రెస్ నుంచి దానిని ఆశిస్తున్నారనేది సత్యం. ●

# ప్లాస్టిక్ మానవాళి పాలిట శాపం

డి.జయరాం

భూమిపై రోజురోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, తుఫానులు, పిడుగులు వంటి విపత్తులను పరిశీలిస్తే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో,ఏమో అనే సందేహం కలుగక మానదు. వీటికి ఎన్నోకారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే. మనిషి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యం చేసి ప్రకృతిపట్ల తీసుకున్న అనాలోచిత చర్యల ఫలితమే ఈ విపత్తులు. అటువంటి కాలుష్యాలలో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటి. ప్రపంచవ్యాప్తంగా గత యేడాది సుమారు 390.8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తిచేశారు. మనదేశంలో యేటా సుమారు 3.10 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ఉత్పత్తి అవుతున్నది. ఇది ఇలా వుంటే 2030నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. పెన్నుల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు, బొమ్మలు,ఆహార నిలువలకి ఉపయోగించే కవర్లు, ఆట వస్తువులను, పి.వి.సి పైపులు, గ్లాసులు మొదలైన వస్తువులు ప్లాస్టిక్‌తోనే తయారవుతున్నాయి.ప్లాస్టిక్ అనేది చౌకగాను, సౌకర్యవంతంగా ఉండడంవలన మన జీవితంలో చాలా ఎక్కువగా పెనవేసుకుపోయింది. స్వతహాగా ప్లాస్టిక్ విషపూరితం కాదు వాటి వ్యర్థాల వలన మానవునికి,పర్యావరణానికి వచ్చే ముప్పుఅంతా ఇంతా కాదు. కిరాణా సంచులు, ఆహార పదార్థాలను నిల్వ చేసే సంచులు, నీటిబాటిల్స్, మూతలు,టీ,కాఫీ కప్పులు, హోటళ్లలో ఆహార పదార్థాలు ప్యాకింగ్ కొరకు, డ్రింక్ బాటిల్స్, ద్రవ ఔషధాలు నిల్వలో,సిరంజీల కొరకు ప్లాస్టిక్‌ని విరివిగా ఉపయోగిస్తున్నారు.ఐదువందల మిలియన్ల ప్లాస్టిక్ సంచులను ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా తయారు చేస్తున్నారు. ఇందులో తొంభై శాతం ఒకసారి వాడి పారేసేవే. ప్లాస్టిక్ మన జీవితాలని చిన్నాభిన్నం చేస్తుంది. ఇది మన ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా దీని వినియోగాన్ని తగ్గించుకోలేకపోతున్నాం. వీధులు, మురికి కాలువలు, ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ఇటువంటి ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యిసంవత్సరాలు పడుతుంది. దీనిమూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి.కాల్చితే పర్యావరణ కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని దీని వలన తరచూ అడవులు కాలిపోతున్నాయి.ప్రతి సంవత్సరం 8మిలియన్ టన్నుల కంటేఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలంలో 40 శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030సంవత్సరం నాటికి సముద్రంలో



చేపలకంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో ఉన్న జంతువులు, చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. కొవిడ్-19 అంటువ్యాధిని తగ్గించడానికి ఒకసారి మాత్రమే ఉపయోగించే మాస్కులు, పిపిఇ కిట్లు, శానిటైజర్లు నిలువ చేసే సీసాలు,లాక్డౌన్ సమయంలో ప్యాకేజ్డ్ ఆహారపదార్థాలలో ప్లాస్టిక్‌ని మరింత ఎక్కువ ఉపయోగించారు.ఆసమయంలో 193దేశాల నుండి 8.4మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పన్నమయ్యాయని అంచనా వేశారు. వీటిలో సుమారుగా 25,900 టన్నులు సముద్రంలో కలిశాయి. రీసైకిల్‌గా భావించే ప్లాస్టిక్‌ల్లో పూర్తిగా ప్లాస్టిక్ అదృశ్యం కావడంలేదు. ఇవి చిన్నచిన్న ముక్కలుగా విచ్ఛిన్నం అవుతున్నాయి.వీటినే నానో ప్లాస్టిక్, మైక్రోప్లాస్టిక్‌లని పిలుస్తున్నారు. ఇవి ఐదు మిల్లీమీటర్ల నుండి 100 నానో మీటర్ల వ్యాసం కలిగి ఉన్న ప్లాస్టిక్ ముక్కలు. మానవుని జుత్తు కంటే పదివంతులు సన్నంగా ఉంటాయి. ఇవి సౌందర్య సాధనాలు, పెయింట్స్ తయారీలో, నీటిసీసాలు, ప్లాస్టిక్ సంచులు విచ్ఛిన్నం చేయడం వలన ఏర్పడతాయి.నెదర్లాండ్ శాస్త్రవేత్తలు జర్నల్‌ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్‌లో విస్తుగొలిపే నిజాలు ప్రచురించారు. శీతలపానీయాలు నిలువచేసే ప్లాస్టిక్ బాటిల్స్ తయారీలో ఉపయోగించే పిఇటి, ఆహార ప్యాకింగ్‌లకి ఉపయోగించే పాలీస్టరీన్, అనేకరకాల ప్యాకింగ్‌ల కొరకు ఉపయోగించే పాలిథిన్‌లు ఉన్నట్లు తెలిపారు. నీరు,మొక్కలు, చేపల్లో మైక్రోప్లాస్టిక్‌లు ఉంటున్నాయి. ఇవి మనరక్తంలో చేరి మనకు ప్రమాదాలను కలిగిస్తున్నాయి.ఇవి మనం పీల్చేగాలిలో, తినే ఆహారంలో ఉంటున్నాయి. దీని వలన కేన్సర్‌వచ్చే అవకాశంఉంది. మనకు హానికలిగించే సూక్ష్మజీవులు, వైరస్‌లకు ఆవాసంగా మారి మనకు పరోక్షంగా మన ఆరోగ్యాన్ని దెబ్బతీయడానికి సహాయపడుతున్నాయి. దీనిని తగ్గించేందుకు ఐదు ఆర్‌లు ఉపయోగించాలి.అవి రెడ్యూస్, రెఫ్యూజ్, రీయూజ్, రీసైకిల్, రిమూవ్.ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగాన్ని నివారించాలి.తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌సంచులను నిషేధించాలి.ప్లాస్టిక్‌కి బదులుగాకాగితాన్ని, గుడ్డసంచులను, గాజుసీసాలను ఉపయోగించాలి. హానికరమైన ప్లాస్టిక్‌లు ఉపయోగించే అన్ని పరిశ్రమలను మూసివేయించాలి. నీరు తాగడానికి ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ సీసాలు, రాగి సీసాలు, గాజు సీసాలు, ఫ్లెక్సీలకు ప్రత్యామ్నాయంగా గుడ్డని, ప్లాస్టిక్ విస్తారాకులకు బదులుగా ఆకులతో చేసిన విస్తర్లువాడాలి. ఆహార పదార్థాలు నిలువ చేయడానికి మోడిఫైడ్ అట్మాస్ఫియర్ పద్ధతి ఉపయోగించాలి. అయితే ఒక్కసారిగా ప్లాస్టిక్‌ను నిషేధించలేం. దీనిపైన ఆధారపడే ఉద్యోగులు రోడ్డున పడతారు. ఈ పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం కోల్పోతాం. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి మరోరంగంలో ఆదాయం వచ్చేటట్లు ప్రభుత్వాలు చేసుకోవాలి. ప్రభుత్వం ఒక్కటే ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఆపలేదు.బాధ్యత గలపౌరులుగా అందరు బాధ్యత తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్యం,వాటి వలన జరిగే హానిని, ప్రజలకు ప్రసార సాధనాల ద్వారా,పత్రికలద్వారా అవగాహన కలిగించాలి. అప్పుడే ఇటువంటి విపత్తుల నుండి కొంతరకు ఉపశమనం లభిస్తుంది.●

# జవాబుదారీతనం లోపించడమే అవినీతికి మార్గం

సంపత్ గడ్డం

దేశం ఆధునికంగా పరుగులు పెడుతుందని అందమైన రహదారులు, పెద్ద భవంతులతో ఆకర్షణీయంగా కన్పిస్తున్నా పంటి కింద బాధను దిగమింగుతూ.. పస్తులు ఉంటున్న కుటుంబాలు దేశంలో అనేకం ఉన్నాయి.పేదరికంలో మన దేశం మరింత దిగజారి సామాన్యుడు ఒకపూట భోజనం చేయలేని దుస్థితి దాపురించింది. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ ఏ ఒక్కటీ పేదోడి ఆకలిని తీర్చడం లేదు.కోట్లలో బ్యాంకు రుణాలను మాఫీ చేసే ప్రభుత్వాలు, పేదోడి ఆకలి కడుపును నింపలేకపోతుంది.ఫలితంగా ఎంతో భవిష్యత్తు ఉన్నాచేసేదేమి లేక రోజు కూలీలుగా మారే పరిస్థితి దాపురించింది. అత్యాశపరులకు అండగా నిలవడమే ప్రధానంగా అవినీతికి మూలం అవుతుంది. ప్రభుత్వాల చేత పనులు చేయించుకోవడం ప్రజల హక్కు కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అవకాశం లేకుండా పోయింది. కనీసం పేదవాని ఆవేదనను అర్థం చేసుకోవడం కాదు కదా వినడానికి పాలకులకు ఓపిక లేకుండా పోయింది. ఆ నిర్లక్ష్యమే అవినీతి పెరిగిపోవడానికి కారణం అవుతుంది. ఫలితంగా దేశంలో రోజు రోజుకు పేదరికం మరింత పెరిగిపోతున్నది. దీనంతటికీ కారణం రాజకీయ వ్యవస్థ అని చెప్పక తప్పదు. రాజకీయ వ్యవస్థలో మార్పురాకుండా అవినీతి అంతం కావడం అనేది అంత సులువు కాదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజల్లో తీవ్రమైన ఆశలు కల్పిస్తూ రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. అవినీతి అనేది ఒక అంటువ్యాధి వంటిది. ఒకరినుండి ఒకరికి వ్యాధి పాకినట్టు, అవినీతి అనేది కూడా ఒకరి నుండి ఒకరికి పాకుతుంది. అంటు వ్యాధి ఆరోగ్యానికి హాని చేసినట్టు, అవినీతి కూడా సామాజిక అభివృద్ధికి కూడా అడ్డుపడుతుంది.అలా అనడానికి అసలు అవినీతి అంటే నీతితప్పి ప్రవర్తించడం అంటారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో అవినీతిని మాత్రం రూపుమాపలేకపోతున్నాం. భారతదేశం వివిధరంగాల్లో ప్రపంచ దేశాల సరసన ఆధునికంగా రాణించగలుగుతున్నప్పటికీ లంచం అనే మహమ్మారి క్యాన్సర్ కంటే అతి ప్రమాదకరంగా మారిన సమాజాన్ని పట్టి పీడిస్తుంది. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజలకు నిస్వార్థ సేవ చేయాల్సిన విధంగా రంగాల ఉద్యోగవర్గం బల్లకింద నుంచి చేయిచాచడం మాత్రం ఆగడంలేదు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లాలంటేనే సామాన్యప్రజలు జంకాల్సిన పరిస్థితి దాపురించింది. అటెండర్ స్థాయి నుంచి మొదలుకొని కలెక్టర్ల వరకు లంచానికి అలవాటు పడి సామాన్యప్రజలను వంచనకు గురిచేస్తున్నారు. ఆ నయవంచన వల్లే భారతదేశం నిజమైన ప్రతిభ బయటకు రాకపోవడం కారణంగా చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా లంచం అనే మహమ్మారి బారిన పడిన వారెందరో గుణాత్మకతను చంపుకొని సమాజానికి తనవృత్తి ద్వారా సేవలందించాల్సిన వారు అక్రమ సంపాదనకు అలవాటు పడడంప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే లంచంలేనిదే పని జరగదనే విధంగాప్రజల్లో దొడ్డి దారిని వారి మెదళ్లో నిండా నింపారు.ప్రజలు సైతం హానాన్ని కోల్పోయి తమ అత్యుత్సాహం వల్లపని జరిగితేచాలు అన్నట్లుగా లంచం ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు.అవినీతి అంతం చేయడానికి ఎన్నిరకాలుగా ప్రయత్నించినప్పటికీ అది వేళ్లనూకుపోయింది. తెలంగాణ రాష్ట్రంలోనూ అవినీతి భారీస్థాయిలోనే జరుగుతుంది. చిన్న ఉద్యోగులనుంచి కలెక్టర్ హోదా అనుభవించిన వారు సైతం లంచాలకు నీతిని అమ్మేసి అవినీతిని గెలిపిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి చంపిన ఉదాంతం, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేసిన ఓ వ్యక్తి కోటికి పైగా లంచంతో రెడ్ హ్యాండెడ్‌గా గతంలో దొరికిపోయారు. ఇవే కాకుండా అనేకమంది వివిధస్థాయిలోని ఉద్యోగులు లంచావతారాలెత్తి కోట్లకు పడగలేస్తున్నారు.అవినీతికి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతున్నాయి. దారిద్ర్యం,వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి.అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి,రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు,మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది.అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం,హక్కుల కమీషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కుచట్టం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు.యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడంలో,పాలనావ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ,సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటిచర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు.అనుమానస్పద లావాదేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అన్నిరంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు.ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి.ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధివిధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలాశాఖల్లో ప్రకటించారు.వీటిని సక్రమంగా అమలు జరిగేలా కార్యాచరణ ఉండాలి.పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అవినీతి వ్యతిరేక ఉద్యమం నిరంతరంకొనసాగాలి. దీనికి నిజాయితీ కలిగిన పటిష్టవంతమైన రాజకీయ నాయకత్వం అవసరం.చురుకైన పౌరసమాజం అంతకంటే అవసరం. ప్రభుత్వోద్యోగులు నియామకాలు, బదిలీ, పదోన్నతి, క్రమశిక్షణా చర్యలలాంటి అంశాలను స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సివిల్ సర్వీస్ బోర్డ్‌లాంటి వ్యవస్థకు అప్పగించాలి.రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించాలి. అవినీతి నిర్మూలనకు ప్రతీ పౌరుడు కృషి చేస్తే గానీ సాధ్యంకాదు. ప్రభుత్వం చేతపని చేయించుకోవడం పౌరులుగా మన బాధ్యత.●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ఘనంగా శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ లలిత కళా ఉత్సవం

గుంటూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి: సిటీలోని శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్‌లో ఆదివారం 26వ లలిత కళా సంగీతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. రావెల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభావతి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.కృష్ణకుమారి హాజరై లలిత కళల గొప్పతనాన్ని వివరించారు. కుటీర్‌కు చెందిన పలువురు లలిత కళా ఉత్సవ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం సాయంత్రం ఎంఎన్‌ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో లలిత కళా పురస్కారాల ప్రదానోత్సవాన్ని జరిపారు.. ఆచార్య నాగార్జున వర్సిటీ విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంగాదేవి బాల సాహిత్య పురస్కారాన్ని మంచి పుస్తకం తరఫున కె.సురేష్ ,పి.భాగ్యలక్ష్మిలకు రూ.25వేల నగదు, జ్ఞాపికను ఆత్మీయ పురస్కారాన్ని అందజేశారు. వాడ్రేవు చినవీరభద్రుడు మాలతీ సాహితీ పురస్కార గ్రహీత దేవపల్లి వీణా వాణికి రూ.25వేల నగదు, జ్ఞాపిక అందజేశారు. ప్రతిభా పల్లవం పురస్కార గ్రహీత పోలవరపు సాధ్యకు రూ.10వేల నగదు, జ్ఞాపికలు అందజేశారు.కాగా ఆదివారం మానవహక్కుల దినోత్సవాన్ని గుర్తుచేస్తూ మంగాదేవి ప్రకృతి వాత్సల్యాన్ని వాడ్రేవు కొనియాడారు. బాలకుటీర్ కార్యదర్శి డాక్టర్ మంగాదేవి, ప్రభావతిని గుర్తుచేసుకుంటూ అందరూ కలసికట్టుగా పనిచేస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని అనానసరు. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సంగీత, సాహిత్య పోటీలను నిర్వహించి విజేతలకు ఉచిత రీతిన సత్కరించారు. కార్యదర్శి మంగాదేవి, సహ కార్యదర్శి జయశ్రీ,. సిఎఒ రఘురాం , ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'మానవ హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి'


నందిగామ,డిసెంబర్10,ప్రభాతవార్త:మానవహక్కులను భంగం కలిగించే శక్తులను ధైర్యంగా ప్రతిఘటించాలని పలువురు వక్తలు ఉద్భోదించారు.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం హూమ్యన్ రైట్స్ దక్షిణ భారత విభాగం అధ్యక్షుడు ఆత్కూరి బాలాజీ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెయింట్ మరియ నివాస్ విమెన్స్ కళాశాలల్లో జరిగిన జాగృత సదస్సులో వారు ప్రసంగించారు.జీవించడానికి చట్టం అనేక హక్కులు కల్పించిందని బాలాజీ తన అధ్యక్షోపన్యాసంలో స్పష్టం చేసారు.ఆడపిల్లలకు అనేక హక్కులున్నాయన్నారు.లింగవివక్షను ఎక్కడైనా అమలు చేస్తే ప్రశ్నించవచ్చునన్నారు.దానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు.ఆడపిల్లలను వేధింపులకు గురిచేసే పరిస్థితులు అధికంగా ఉన్నాయన్నారు.వాటికి బెదిరి పోకుండా 100 టోల్‌ఫ్రీ నెంబరుకు,దిశ యాప్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.ఆయా కేసులను బట్టి ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు.సీనియర్ అధ్యాపకులు తత్వవేత్త తుర్లపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవీయ విలువలు,అమ్మ ప్రాధ్యానత వివరించారు.ఎదుగుదలకు చదువు అవసరమని తెలిపారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని.విద్యార్థినీలు సున్నిత ఆలోచనలు చేయకూడదని సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయకుమార్ వ్యాఖ్యానించారు.ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదన్నారు.ప్రతి విషయానికి తొందరపడకూడదన్నారు.తల్లిదండ్రుల మనోభావాలను గౌరవించాలని అధ్యాపకులు కందుల వెంకట్రావు,కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ అనితా విద్యార్థులకు మార్గదర్శనంచేసారు

## 11 నుండి 'వికసిత్ భారత్' సంకల్పయాత్ర

ఎ కొండూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో ఈ నెల 11 నుండి 22 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో కె.రవికాంత్ తెలిపారు. ఎపి స్టేట్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు పాల్గొనవలసినదిగా ఎంపిడివో రవికాంత్ కోరారు. ఈ నెల 11న కృష్ణారావుపాలెం, 12న పోలిశెట్టిపాడు, 13న రామచంద్రాపురం, 14న కుమ్మరికుంట్ల, 15న గొల్లమందల 16న కంభంపాడు, 18న రేపూడి, 19న చీమలపాడు, పెద్ద తండా, 20న కోదూరు, మారేపల్లి, 21న ఎ కొండూరు తండా, మత్రియా తండా, 22న రేపూడి తండా, 26న కేశ్యా తండా, 28న ఎ కొండూరు, 29న మాధవరం, 2024 జనవరి 12న వల్లంపట్ల, 2024 జనవరి గోపాలపురం, జీళ్లకుంట గ్రామ పంచాయతీల్లో జరుగుతాయని ఎంపిడివో రవికాంత్ తెలిపారు. ఎంజి ఎన్ఆర్‌జిఎస్ ఎపివో వైఎస్సార్ కెపి, ఎపిఎం, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్, మండల పిహెచ్‌సి డాక్టర్, ఆర్‌డబ్లుఎస్ ఎఇ, ఎంఇవో, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయి డిపార్ట్‌మెంట్, మండల పశు సంవర్ధక శాఖ, మండల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి, సూపర్‌వైజర్లు, గ్రామ పంచాయతీల సెక్రటరీలు, పాల్గొంటారని, గ్రామాల్లో షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జరుపుకోవాల్సిందిగా ఆదేశించినట్లు ఎంపిడివో కె.రవికాంత్ తెలిపారు.

## యాదవ సోదరులు కలిసికట్టుగా అభివృద్ధి చెందాలి

ఎ కొండూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త :ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్లో తిరువూరు నియోజకవర్గ స్థాయి యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పెనమలూరు, ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి, తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మాజీ మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ యాదవ సోదరులందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని తద్వారా అన్నివిధాల అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్క యాదవ సంఘం ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. యాదవులు ప్రభుత్వ పరంగా మంజూరయ్యే గొర్రెల ఇంకా ఇతర రుణాల విషయంలో నాయకులను అధికారులను గట్టిగా నిలదీసి రుణాలు సాధించుకోవాలని పార్ధసారధి కోరారు. ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ యాదవ సంఘాల ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని తిరువూరు నియోజకవర్గంలో యాదవ సంఘం కార్యాలయం ఏర్పాటుకు స్థలం ఏర్పాటు చేసి కార్యాలయం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే రక్షణనిధి హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) చిమట రామకృష్ణ (రేజా), కోమటి చెన్నారావు, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ ఒడ్ కాలసాని విజయలక్ష్మి, నాగేశ్వరరావు, కాలసాని వెంకటేశ్వరరావు, మెంతుల లక్ష్మణ, జమలయ్య తదితరులు పాల్గొన్నారు. కార్తీకవన భోజనాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యాదవులతో పాటు ఇతర కులాల ప్రజలు పాల్గొన్నారు.

## 'సంప్రదాయ ఆధునిక మేళవింపు'

విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త: విజయవాడ నగరంలో వజ్రాభరణాల రంగంలో పేరొందిన ఆక్వా డైమండ్స్ సంస్థ ఆధునిక మేళవింపుతో రూపొందించిన ఆభరణాలు నోవాటెల్ హోటల్లో ఆక్వాడైమండ్స్ మేనేజింగ్ పార్టనర్స్ పి.అనురాధ, ఎ.గాయత్రి, ఆక్వా డైమండ్స్ ఫౌండర్ చేతన్ అగర్వాల్, డైరెక్టర్ సేజల్, గౌరీ సిల్క్స్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, ఆకృతి గ్రూప్స్ అధినేత గుర్రం మురళి ప్రీ లాంచింగ్ ఘనంగా వినియోగదారుల మధ్యన జరిగింది. 17న లబ్బీపేటలో షోరూం ప్రారంబించనున్నట్లు వారు తెలిపారు.

## 'అత్యంత శ్రమతో కూడిన పరిశ్రమ'

విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త :ఐడిఎఫ్‌సి ఫస్ట్ ప్రైవేట్ బ్యాంకింగ్, హురున్ ఇండియాలు 2000 సంవత్సరం తర్వాత స్థాపించబడిన భారతదేశంలోని 200 అత్యంత విలువైన కంపెనీల జాబితా ఐడిఎఫ్‌సి ఫస్ట్ ప్రైవేట్ హురున్ ఇండియాస్ టాప్ 200 సెల్ఫ్ మేడ్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ది మిలినియా 2023 మొదటి ఎడిషన్‌ను విడుదల చేశాయని, అత్యంత శ్రమతో కూడిన పరిశ్రమతో వివిధ పరిశ్రమల్లో విలువైన వ్యాపారాలను సృష్టించిన మొదటితరం వ్యక్తులను గుర్తిస్తుందనిఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ హెడ్ వెల్త్ మేనేజ్‌మెంట్ అండ్ ప్రైవేట్ బ్యాంకింగ్ వికాస్ శర్మ తెలిపారు.

## పేదలకు నూతన వస్త్రాల పంపిణీ అభినందనీయం

తెనాలి, డిసెంబర్ 10, ప్రభాత వార్త : తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం అభినందనీయమని ఫాస్టర్ చిక్కాల రాకడ పీటర్ పాల్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మరావు తల్లిదండ్రుల భూషణం, దవనమ్మ 44వ వర్ధంతి సందర్భంగా రూరల్ మండలంలోని కొలకలూరు గ్రామ బైబిల్ మిషన్ ఆవరణలో వృద్ధులకు, వితంతువులకు ఆదివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిక్కాల రాకడ పీటర్ పాల్ మాట్లాడుతూ ధర్మారావు తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా వస్త్రాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఉన్నం ధర్మరావు మాదిగ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం భూషణం, ఉన్నం భరత్, పొన్నెకంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



## విద్యార్థులతో భరతమాత పూజాదినోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడకుల సందర్భంగా ప్రతి ఆదివారం సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు వారి కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరతమాత పూజా దినోత్సవాల్లో మూడవ ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు 1నుండి 10వ తరగతి వరకు సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ విద్యార్థులకు స్వతంత్ర సంగ్రామంపై క్విజ్ పోటీ,స్వతంత్ర సమరయోధులపై ప్రసంగం,రామాయణంపై అబ్జక్టివ్ టైపు వంటి పోటీలను నిర్వహించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ సంప్రదాయ కళలను అనేక రంగాల్లో స్ఫూర్తి,దేశభక్తి కలిగించే పోటీలను నిస్వార్ధంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షులు వారి కార్యవర్గాన్ని అభినందించారు.విద్యార్థిని విద్యార్థులకు వందేమాతరం ప్రార్ధనా గీతంతో పోటీలను ప్రారంభించారు.సభా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు.ఆలయ పాలకమండలి వారు ప్రసాదాలను,దాతలు బిస్కెట్లు విద్యార్థులకు అందించు విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## వైభవంగా ప్రతిభా పురస్కారాల బహుకరణ

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కళాదర్బార్,ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అమరగాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు,మహాదాతలు ఆళ్ళ దశరధరామిరెడ్డి స్మాకర ప్రతిభా పురస్కార సభ కళాదర్బార్ అధ్యక్షులు కళాసామ్రాట్ పోతూరి రంగారావు నిర్వహణలో జరిగింది.ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డి పాల్గొన్నారు.పురస్కార గ్రహీతలు చంద్రతేజ,ప్రవిణ్‌కుమార్,చాట్రగడ్డ శ్రీనివాసుడు,సత్యానంద్,శైలజ,మాధవి,ఇందు,నైనాలకు అతిధులు సంస్థ వారు స్మారక ప్రతిభా పురస్కారాలను బహుకరించి ఘనంగా సత్కరించారు.మహానటి సావిత్రి పురస్కారాన్ని ప్రత్యేకంగా ఎంపికైన సినీనటి సుధకు అందించి ఘనంగా సత్కరించారు.తొలుత కార్యక్రమాలను ముఖ్యఅతిధి జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో గాయని గాయకులు హేమామాలిని,జ్యోతిర్మయి,వీర రాఘవరావు,సాంబశివరావు అనేక సినీగీతాలతో అభిమానులను అలరించారు.

## కోవిడ్ ఫైటర్ షేక్ అజ్మతుల్లా కుటుంబానికి ఆర్థికసాయం

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : కరోనా మహమ్మారి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సమయంలో కన్నవారే దగ్గరికి రాని విపత్కర పరిస్థితుల్లో కుల,మతాల కతీతంగా దహన సంస్కారాలు నిర్వహించిన కోవిడ్ ఫైటర్స్ టీమ్ సభ్యుల్లో ఒకరైన షేక్ అజ్మతుల్లా మరణం దిగ్భ్రాంతిని కలగచేసిందని బండి సాహితీరెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు బండి అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ సభ్యులు,బండి సాహిత్యరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం కోవిడ్ ఫైటర్ అజ్మతుల్లా ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.76వేలు ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో వాకింగ్ ట్రాక్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రాల శివశంకర్ సభ్యులు ఐకేవి ప్రసాద్,మిలటరీ యూసఫ్, సత్తార్,జిలాని,మన్సూర్,ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులతో కూడిన ఆర్థిక వ్యవస్థతోనే పేదరిక నిర్మూలన

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : అసమానతలు తగ్గించి ప్రజలంతా సకల మానవహక్కులతో సకలంగా సమానత్వంతో జీవించడమే మానవహక్కుల దినోత్సవమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతరాజతీయ మానవహక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వకలు అభిప్రాయపడ్డారు.ఈ సందరభంగా మానవహక్కులు-స్వేచ్ఛాస్వాతంత్రాలు అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.కార్యక్రమంలో న్యాయవాది ముపాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ 1948 డిసెంబర్ 10వ తేదిన పారిస్‌లో సమావేశమైన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ప్రపంచవ్యాప్తంగా పౌరహక్కుల పరిరక్షణకు ప్రతిజ్ఞ చేసిందన్నారు.సమావేశంలో ఏపి లీగల్ ఫోరం కన్వీనర్,విద్యావేత్త చంద్రయ్య,సింగరయ్య,తదితరులు ప్రసంగించారు.

## మానవహక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి

నందిగామ,డిసెంబర్10,ప్రభాతవార్త:మానవహక్కులను భంగం కలిగించే శక్తులను ధైర్యంగా ప్రతిఘటించాలని పలువురు వక్తలు ఉద్భోదించారు.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం హూమ్యన్ రైట్స్ దక్షిణ భారత విభాగం అధ్యక్షుడు ఆత్కూరి బాలాజీ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెయింట్ మరియ నివాస్ విమెన్స్ కళాశాలల్లో జరిగిన జాగృత సదస్సులో వారు ప్రసంగించారు.జీవించడానికి చట్టం అనేక హక్కులు కల్పించిందని బాలాజీ తన అధ్యక్షోపన్యాసంలో స్పష్టం చేసారు.



అభయాంజనేయస్వామికి పూజలుచ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ సారధ్యంలో శారదాకాలనీ 4వ లైన్‌లో శ్రీ అభయ ఆంజేయస్వామియన్నా తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమాలు జరుగుతుతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి నసీర్ మాట్లారు.

## బైబిల్ క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

గుంటూరు విద్య,డిసెంబర్ 10,ప్రభాతవార్త : నీ వలే నీ పొరుగు వాన్ని ప్రేమించు అని,ముందుగా నీ సహోధరునితో సఖ్యత కలిగే ఉంటేనే తప్ప నీవు దేవుని సన్నిధిలో ఉండలేవని బైబిల్ చెబుతుందని ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య అన్నారు.పీస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన 23వ ఉమ్మడి గుంటూరు జిల్లాస్థాయి బైబిల్ క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని సింగయ్య ప్రసంగించారు.ఏ మతంలో అయినా మతోన్మాదం ఉండకూడదని,మనుషులను ప్రేమించడం,సాటివారికి సాయం చేయడం అలవర్చుకోవాలన్నారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ జ్ఞానం సంపాదించుకోవాలని,బాగా చదివి ఉన్నత ఉద్యోగాలను పొంది,మీరు ఆర్థికంగా నిలబడి తిరిగి సమాజంలో ఉన్నవారికి మీ సంపాదన నుండి మీ వంతు సాయం చేయాలన్నారు.అటవీశాఖ సీనియర్ క్లర్క్ ఉప్పలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత,మంచి ప్రవర్తనకు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని పేర్కొన్నారు.నల్లపాడు మాజీ సర్పంచ్ విజయభాస్కర్ మాట్లాడుతూ నేటి యువత భక్తి భావన అలవర్చుకుంటే తప్ప మంచి మార్గంలో నడవలేరన్నారు.అనంతరం జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం పొందిన వేమూలూరిపాడుకు చెందిన పి.విజయరాణి గ్రూప్ కు రూ.8000లతోపాటు మెమోంటోను సింగయ్య అందించగా,చిలకలూరిపేటకు చెందిన జోషి గ్రూప్ రెండోస్థానం,ములకలూరుకి చెందిన శిరీష గ్రూప్ మూడవ స్థానం,నులకపేటకు చెందిన స్వాతి గ్రూప్ నాల్గవ స్థానం 5,6,7,8స్థానాల్లో వరుసగా సాహితి,జ్యోతి,భారతి,రాములకు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికను అందించగా జి.రత్నకుమారి టీచర్ చిన్న కొత్త నిబంధన బైబిల్ లను పంపిణి చేసినట్లు కన్వీనర్ పాస్టర్ పి.దాసు తెలిపారు.కార్యక్రమంలో జీవిఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ టి.వీరయ్య,షైన్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ప్రసాద్,మాస్టర్ డి.వెంకట్,దేవుని సేవకులు పి.దాసు టి,డేనియల్,వేణు,జ్యోతి మాణిక్యరావు,పంచాయతీ సెక్రటరీ చాట్ల సూర్యప్రకాష్, కాలేజి లెక్చరర్ విద్యాసాగర్ పాల్గొన్నట్లు క్విజ్ కన్వీనర్ పాస్టర్ దాసు తెలిపారు.

## 12న అవగాహన...లో మనమూ పాడుదాం రండి

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 12ఏండ్ల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం డిసెంబర్ 12వ తేది సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఔత్సాహిక గాయనీ గాయకులు వయసు,అనుభవంతో సంబంధం లేకుండా సినిమా,ప్రైవేటుసాంగ్స్,పద్యాలు ఆలాపించవచ్చని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఘంటసాల జయంతిని పురస్కరించుకొని ఆయన పాటలు ఆలాపించి ఆ అమరగాయకునికి స్వరనీరాజనం అర్పిస్తారని మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు తెలియజేశారు.

## ఖాతాదారుల శ్రేయస్సే పరమావధి కావాలి

### --క్రేన్ గ్రూప్ సంస్థల అధినేత జివిఎస్ఎల్ కాంతారావు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : వ్యాపారాలు విస్తరించి లాభాలు గడించాలంటే నిజాయితీ,నాణ్యతతో కూడిన ఉత్తమ సేవలు అందించడం ఒకటే మార్గమని క్రేన్ గ్రూపు సంస్థల అధినేత గ్రంధి వెంకట సత్యలక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక కొత్తపేట చిన్న మహాలక్ష్మమ్మ దేవాలయం దగ్గర ముప్పిరిశెట్టి వారి వీధిలో రామ్‌రాజ్ కాటన్ వారి నూతన ఉత్పత్తులు వివేగం జిల్లా డిస్ట్రిబ్యూటర్ మీనాక్షి ట్రేడర్స్‌ను స్థానిక కార్పొరేటర్ పోతురాజు సమతతో కలసి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరి,వైసీపీ నాయకురాలు షేక్ నూరి ఫాతిమా,వైభవ్ ఫ్యాషన్స్ కెవి నాగేశ్వరరావు తదితరులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్లు కోట నితిష్,అద్దెపల్లి రాము మాట్లాడుతూ దేశంలోని నాణ్యమైన ఉత్పత్తులకు మారుపేరుగా ఉన్న రామరాజ్ కాటన్ దోతీస్,షర్ట్స్,బనియన్స్ జిల్లా డిస్ట్రిబ్యూటర్లుగా సేవలందిస్తున్నామని తెలిపారు.

## ప్రతిరైతును ప్రభుత్వం ఆదుకోవాలి: 'ఆలపాటి'

కొల్లూరు, డిసెంబర్ 10, ప్రభాత వార్త : తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల జరిగిన నష్టం, ఆ నష్టాన్ని ఏ విధంగా నివారించాలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేతకాని తనం వల్లే రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం వ్యవసాయ పంట నష్టపోయారని, అయితే డెల్టా ప్రాంతంలో వరి వేసిన రైతులు దాదాపు 90శాతం పూర్తిగా పంట నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్రలేచి రైతులను ఆదుకోవాలని అన్నారు.


# పొన్నూరులో టెన్షన్...టెన్షన్

### -పట్టణాన్ని చుట్టేసిన పోలీసులు
### -పొన్నూరుకు వచ్చే దారులన్నీ పోలీసు చెక్‌పోస్టు
### -భారీగా మోహరించిన పోలీసులు
### -శాంతిభద్రతలు అదుపు తప్పితే ప్రయోగించేందుకు టియర్ గ్యాస్


పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: పట్టణ పరిధిలో ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ వ్యక్తి మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించిన తీరుకు నిరసనగా దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు ఆదివారం బంద్‌కు పిలుపునిచ్చాయి. శనివారం సాయంత్రం సుమారు 4గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. సంఘటన విషయం తెలుసుకొన్న అర్బన్ పోలీసులు అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి హల్ చల్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నారు. అయితే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి చేత అంబేద్కర్‌కు పాలాభిషేకం చేయించాలని, సదరు వ్యక్తిని తమకు అప్పగించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



అయితే పోలీసులు అందుకు అంగీకరించలేదు. నిందితుడిని అరెస్టు చేశాం, విచారణ చేసి న్యాయం చేస్తామని చెప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆదివారం బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు రావాలని పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు బంద్‌ను అడ్డుకొనేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో 144సెక్షన్ విధించారు. పట్టణాన్ని వచ్చే దారులన్ని మూసేశారు. కాపాల ఉండి పట్టణానికి వచ్చేవారిని చెక్ చేసి పంపించారు. అదే విధంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసుల పహార కాస్తున్నారు. శాంతిభద్రతలు అదుపు తప్పే పరిస్థితిలో ఎదుర్కొనేందుకు టియర్‌గ్యాస్ ప్రయోగించే



దుకు కూడా పోలీసులు సిద్ధం మయ్యారు. అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో తెనాలి డిఎస్పీ జనార్ధనరావు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు.



# ప్రజల్ని ఆదుకోవడం తెలియని జగన్‌రెడ్డి : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,డిసెంబర్10,ప్రభాతవార్త: ప్రజల్ని వేదించుకు తినడం తప్ప కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవడం తెలియని అరాచకవాది జగన్‌రెడ్డి అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రస్దాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తుని నియోజకవర్గంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో లోకేష్‌తో కలిసి పాల్గొని యువగళం ఎర్పాట్లు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మిగ్‌జాం తుఫాను ధాటికి వేలకోట్ల రూపాయిలు నష్టపోయిన వ్యవసాయ రంగాన్ని ఎలా ఆదుకోవాలి,



దిక్కుతోచని పరిస్దితులలో ఉన్న అన్నదాతల్ని ఎలా గట్టెక్కించాలనే కనీసం స్ప్రహ వైసిపి ప్రభుత్వానికి లేదన్నారు. తడిచిన ధాన్యం కొనుగోలుపై ఈ రోజుకి కూడా అధికారులకు స్పష్టమైన ఆదేశాల ఇవ్వకపోతే రైతుల గతేం కావాలని ప్రత్తిపాటి మండి పడ్డారు. రైతులకు టార్పాలిన్లు, గోనెసంచులు కూడా ఇవ్వలేని దిక్కుమాలిన స్దితిలో ప్రభుత్వం ఉందంటే ఇంతకంటే సిగుచేటైన విషయం ఇంకోటి ఉంటుందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చంద్రబాబు వస్తున్నారని హడావుడిగా రైతలు వద్దకు పరుగులు తీసిన జగన్ ఒక్కచోటైనా పంట చేలల్లోకి దిగి వారి పరిస్దితి ఏమిటో తెలుసుకున్నారా అని ప్రత్తిపాటి నిలదీశారు. మరోవైపు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టలు పరిస్దితి చూస్తూంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**చరిత్రలో నిలిచిపోయేలా యువగళం 3,000 కిమీ..**

యువగళం 3వేల కిలోమీటర్ల సందర్భాన్ని చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయేలా నిర్వహించనున్నామని మాజీమంత్రి, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 218వ రోజు కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో కొనసాగుతున్న పాదయాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి అందుకు సంబందించిన ఎర్పాట్లన్ని ఇప్పటికే తుది దశకు చేరుకున్నాయన్నారు. ఆదివారం తొండంగి మండలం ఒంటిమామిడి శిబిరం నుంచి లోకేష్ తన యాత్ర ప్రారంభించారు. ఈ నేపధ్యంలో పాదయాత్ర రూట్ ఎర్పాట్లను జోన్2 ఇన్‌చార్జిగా ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఒంటి మామిడి వద్ద లోకేష్‌తో కలిసి కొంత దూరం పాదయాత్రలో ప్రత్తిపాటి నడిచారు. యువగళం పాదయాత్ర జరుగుతున్న తీరుపై లోకేష్‌తో ఆయన చర్చించారు. యువగళం పాదయాత్ర డిసెంబర్11వ తేదీకి 3వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకోనున్నదని ప్రత్తిపాటి తెలిపారు. ఆ ఘట్టానికి గుర్తుగా తుని నియోజకవర్గంలోని తేటగుంటలో పైలాన్‌ను లోకేష్ ఆవిష్కరించనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. కాగా ఈ పైలాన్ నిర్మాణ పనులను మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, టిడిపి నేతలతో కలిసి ప్రత్తిపాటి ఆదివారం పరిశీలించారు.

## మురుగునీటి శుద్ధి వాహనాల పంపిణీ

చిలకలూరిపేట,డిసెంబర్10,ప్రభాతవార్త: పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయంలో మురుగునీటి శుద్ధి వాహనాలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పంపిణీచేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌సి కార్పోరేషన్ వారు జారీ చేసిన మురుగునీటి శుద్ధి వాహనాలను మున్సిపల్ కమీషనర్ చుక్కల



గోవిందరావుతో కలిసి చైర్మన్ రఫాని సఫాయి కర్మచారులకు వాహనాన్ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మౌలాలి, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## పేట ఆర్యవైశ్యసంఘం కార్తీక వనసమారాధన

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్10,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమ పట్నం గ్రామంలో ఉన్న ఉసిరితోటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన సందర్భంగా వనభోజనాలను నిర్వహించారు. ఆదివారం ఉసిరితోటలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సత్యన్నారాయణ స్వామి వ్రతాన్ని భక్తులు శ్రద్దగా చేసుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వెయ్యిమందికి వనభోజనాలను నిర్వహించారు. అదేవిధంగా కార్యక్రమానికి హజరైన మహిళలకు



వివిధ ఆటలపోటీలను నిర్వహించి లక్కీడిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన మహిళలకు ప్రధమ, ద్వితియ, తృతీయ స్దాయిల లో గెలుపొందిన వారికి బహు మతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎపి ఆర్యవైశ్య మహసభ కార్యదర్శి సాధు ప్రతాప్ హజరయ్యారు. వారిచే వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేయించారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు (పటేల్)ను సాధుప్రతాప్‌తో పాటు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బిజెపి పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన పొత్తూరి బ్రహ్మానందంను ఆర్యవైశ్య సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, ఆవోపా రాష్ట్ర నాయకులు పొట్టి శ్రీరాములు, ఛీఫ్ ఆర్గనైజర్ మురికిపూడి ప్రసాద్, కెవిఎస్ కృష్ణుడు,మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పోలిశెట్టి మస్తాన్, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, బంగారు బాబు, ఆడిటర్ ప్రసాద్, పెరుమాళ్ల సత్యనారాయణ, చిలకల చంద్రశేఖర్, రాచుమల్లు సూర్యారావు, ఆలపాటి వెంకట్రావు, మురికిపూడి రమేష్ తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చింతమనేనికి ఘనసత్కారం



నాదెండ్ల,డిసెంబర్10,ప్రభాతవార్త: దెందలూరు మాజీ శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్‌ను ఆదివారం మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. చిలకలూరిపేట నుండి నరసరావుపేట వైపు వెళుతున్న మాజీ శాసనసభ్యుడు మార్గ మద్యంలో మండలంలోని అమీన్ సాహెబ్ పాలెం వద్ద టిడిపి తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం పూర్ణచంద్రరావును కలిశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్‌ను పివిసి ఆసుపత్రి వద్ద గుర్రం నాగపూర్ణచంద్రరావు, డాక్టర్ పూనాటి లక్ష్మినారాయణ తదితర గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

# పేదల సంక్షేమానికే 'వికశిత్ భారత్'

యడ్లపాడు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : ప్రపంచంలోనే అతి పెద్ద సమ్మిళిత అర్ధిక కార్యక్రమం, బలహీన వర్గాల అకాంక్షలు సాకారం, హక్కుల పరిరక్ష, దివ్యాంగుల సాధికారిత, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి పేద ప్రజలకు కనీస అవసరావుల అందుబాటు ధరల్లో గృహ సదుపాయం, పేద



ప్రజలకనీస వసతుల కల్పన వంటి కార్యక్రమాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం నిర్వహించుతున్న వికశిత్ భారత్ కార్యక్రమమని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని మండల కన్వీనర్ మరియు ఇవోపిఅర్‌డి వరూధిని పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు, చెంఘీస్కాన్‌పేట పంచాయితీలలో అదివారం వికశిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయి గ్రామాలలోని పంచాయితీ సర్పంచ్‌లు వడ్డేపల్లి నరసింహారావు, మల్లవరపు పోలవతి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖలలో అందిస్తున్న పధకాలను వివరించారు. వాటికి ఎవరైనా అర్హతకలిగి ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కోలహలంగా రెడ్ల కార్తీక వనసమారధన

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద ఘనంగా రెడ్ల వనసమారధన కోలహాలంగా ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రముఖులు బ్రహ్మానందరెడ్డి, ఎస్పీ వై



రవిశంకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలు, ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ప్రముఖులు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని పోవాలని, అందరితో కలిసి నడవాలని సూచించారు. సియం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వారు వివరించారు. అదే విధంగా రాబోయే ఎన్నికలలో ఖచ్చితంగా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. అదే విధంగా రెడ్డి సామాజిక వర్గంలో ప్రముఖులు, వారు చేసిన సేవలు, సమాజా నికి అందించిన మంచిని వివరించారు. తొలుత యోగి వేమారెడ్డికి పూలమాలలు వేసారు. అదే విధంగా హాజరైన వేలాదిమంది ప్రజలకు అన్నదానం చేసారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా కాపు వన సమారాధన

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని కోటప్పకొండ కాపు అన్నదాన సత్రంలో ఆదివారం కాపు సామాజిక వర్గ కార్తీకవసమారాధన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాపు జేఏసి నాయకులు దాసరి రాము, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని, చందు జనార్దన్,



సుంకర సాంబశివరావు తదితరులు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. వనభోజనాల కమిటీ నాయకులు రాయలశ్రీనివాసరావు, అద్దెపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, జయరాం, నాగరాజు,మిరియాల సోము, గోవిందు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. వేలాది మంది ఉత్సహంగా వనభోజనాలలో పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులకు కమిటి సభ్యులు ఆహ్వానం పలికారు. కాపు లు అన్నీ రంగాలలో రాణించాలని వక్తలు అకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలను, అన్నదానం నిర్వహించారు.

## 'వార్డుల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ'

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని 28,29,30వార్డుల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. అదే విధంగా తెలుగుదేశం ప్రకటించిన మినీ మ్యానఫెస్ట్‌లో ఇచ్చిన వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయా వార్డుల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైకాపాను నమ్మి ప్రజలు ఓట్లు వేసారని వారిని నిండా ముంచారని ఆరోపించారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేసారు. గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు చేసేంది ఏమీ లేదని ఎక్కడ చూసిన అవినీతి మాత్రమే కనపడుతుందన్నారు. నవరత్నాల పేరుతో అంతా మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్య క్రమంలో డాక్టర్ అరవిందబాబుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఐఎం విజయం పట్ల హర్షం



నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం పార్టీ పోటీ చేసిన నియోజకవర్గలలో అత్యధిక స్దానలలో ఘనవిజయం సాధించటం పట్ల నియోజకవర్గ నాయకులు షేక్ మౌలాలి హర్షం వ్యక్తం చేసారు. ఆదివారం పార్టీ ఆధినేత అసదుద్దీన్ ఓవైసీని కలిసి ఘనంగా సన్మానించారు. ఎన్నికల విజయం పట్ల వారు పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. పార్టీ అభ్యర్దులు ఏడుగురు ప్రజల అశీసు ్సలతో ఘన విజయం సాధించటం జరిగిందని ఈ సందర్భంగా మౌలాలి అన్నారు. నాంపల్లి ఎమ్మెల్యే హుస్సేన్‌ను కలిసి వారు శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్దానిక పార్టీ నాయకులు షేక్ దరియావలి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీనియర్ విలేకరి మృతి



నకరికల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో సీనియర్ పాత్రికేయులు కేశవులు ఆదివారం మృతి చెందారు. స్దానికులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. నకరికల్లు మండల రిపోర్టర్‌గా గత 20సంవత్సరాలకు పైగా కేశవులు ప్రముఖ దినపత్రికలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య ఇరువురూ సంతానం ఉన్నారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామానికి చెందిన కేశవులు ఎన్నో సంవత్సరాలు వివిధసమస్యలపై కథనలు రాసి వాటి పరిష్కారానికి కృషి చేసారు. అన్నీ రాజకీయపార్టీల నాయకులు మండల ప్రజల మన్ననలు పొందారు. ఆయన ఆదివారం మండల కేంద్రామైన నకరికల్లులో రాత్రి విధులు ముగించుకుని స్వగ్రామం చీమలమర్రికి వెళుతూ ప్రమాదానికి గురయ్యారు. ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టటంతో అక్కడికక్కడే కేశవులు కన్నుమూసారు. ఆయన మృతి పట్ల జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, ప్రముఖులు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసారు.

## ఆధ్యాత్మిక చింతనతో జీవించాలిః ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పాతూరులోని శ్రీగంగా పార్వతి సమేత నగరేశ్వరస్వామి



ఆలయంలో నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సోమిరెడ్డి బజారులో వేంచేసియున్న శ్రీకటారు మిట్ట గణపతి దేవాలయం శ్రీగంగా పార్వతి సమేత భస్మేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గుంటూరు రోడ్డులో ఆర్యవైశ్య కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దిరాల గిరిధరరావు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సేవా సమితి మానవహక్కుల దినోత్సవం

మాచర్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్తః శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యాన ఆదివారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల బాలికల వసతి గృహంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ



మానవ హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకొని సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ చినలాలుసాహెబ్, రిటైర్డ్ హెచ్‌ఎం ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఘనంగా కాపు కార్తీక వనసమారాధన

పిడుగురాళ్ల, డిసెంబర్ 10, ప్రభాతవార్త: పిడుగురాళ్ల శ్రీకృష్ణ దేవరాయ కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో కాపు కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.



ఆదివారం నరసరావుపేటరోడ్‌లోని శ్రీముచికుంద మహర్షి ఆశ్రమం (కోటిరెడ్డి ఆశ్రమం)లో ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలనుంచి పెద్దఎత్తున కాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖుల పరిచయ కార్యక్రమం ,ప్రసంగాలు, అనంతరం సంగీత విభావరి, విందు భోజనం, మధ్యాహ్నం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ,సాయంత్రం వివిధ పోటీల్లో విజేతలకు



బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ, సమిష్టి కృషితోనే కాపుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కాపుల సంక్షేమం ,అభివృద్ధికి కలసికట్టుగా పోరాటం చేయాలని విజ్ఞప్తిచేశారు. కాపులు విద్య, వ్యాపార, ఆర్థిక, రాజకీయ, సామాజికాంశాల్లో మరింతగా రాణించాలని పేర్కొన్నారు. అందుకు తగిన ప్రణాళిక రూపకల్పనను అనుసరించాలని కోరారు. ఈప్రాంతంలో రాజకీయంగా కాపులు కీలకంగా ఉన్నారనే విషయాన్ని ప్రస్తుతించారు. కార్యక్రమంలో కాపు సంఘంనాయకులు గోపిదేశి సాంబశివరావు, దేశినేని మోహన్‌రావు, ఆకుల నాంచారయ్య, నూతి నారాయణ, వేపూరి అమర్, చలపతి, నంబూరి శ్రీను, కామిశెట్టి రమేష్, యలమంద, ఆముదల గంగయ్య, గుర్రం కోటేశ్వరరావు, కిరణ్, రమాదేవి, చరణ్, బాబు, కాపు సంక్షేమ సేన పల్నాడుజిల్లా ప్రధాన కార్యదర్శి వేపూరి అమరేశ్వరరావు, నంబూరి శ్రీనిబాబు, పాల్గొన్నారు. పిడుగురాళ్లపట్టణ పరిసరాలనుంచి సుమారు 4వేలమంది కాపు వర్గీయులు పెద్దఎత్తున కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

# 'కార్తీకమాసం సకల శుభాలు అందించాలి'

నరసరావుపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త : కార్తీకమాసం అందరికీ సకల శుభాలను, మంచిని అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అకాంక్షించారు. ఆదివారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వివిధ సామాజికవర్గాల అన్నదాన సత్రాల్లో కార్తీకవనసమారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా సత్రాల కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఆయా సత్రాలలో గదుల నిర్మాణానికి, ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటుకు ఆయన శంఖుస్దాపనచేసారు. అన్నీ సామాజిక వర్గాల అభివృద్ధితో పాటు అన్నీ రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అకాంక్షించారు.కార్యక్రమాలలో కమిటి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కారించారు.





## దత్తు సంస్మరణ సభ

పెదకూరపాడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో ఆదివారం ముదునూరు అక్షయకుమార్ (దత్తు) సంస్మరణ సభ నిర్వహించారు. సంస్మరణ సభకు దత్తు కుటుంబసభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఉభయ గోదావరి ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారు ముందుగా దత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ నాయకుడిగా ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడిన వ్యక్తి దత్తు అని అన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత దత్తు మాస్టర్ కే దక్కిందన్నారు. శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయునిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేసి ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఉభయగోదావరి ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘానికి జిల్లా స్థాయిలో, రా ష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో యుటిఎఫ్ సంఘంలో కీలక నాయకుడిగా వ్యవహరించారన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దత్తు మాస్టర్ ఉపాధ్యాయుల సమస్యల కోసం తన ఎంతో కృషి చేశారన్నారు. పల్నాడు సిపిఎం పార్టీ కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యమాలకు ముందుండి నాయకుడిగా ఎంతో కృషి చేసి ఉపాధ్యాయులకు అండగా ఉన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి.కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావుతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, దత్తు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా డాక్టర్ కోడెల కార్తీక వన సమారాధన

సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల కొనసాగింపులో భాగంగా ఆయన కుమారుడు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో కుల,మతాలకు అతీతంగా ఏర్పాటు చేసిన సామూహిక కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యువనేత శివరామ్ అతిథులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించి అన్న నందమూరి తారక రామారావు, స్వర్గీయ కోడెల శివప్రసాదరావు ప్రతిమలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## తుమ్మల నాగేశ్వరరావును కలిసిన :ప్రదర్శన



పెదకూరపాడు, డిసెంబర్ 10 ప్రభాతవార్త : తుమ్మల నాగేశ్వరరావును ఆదివారం మాజీ జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నెలకుదిటి వరప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు ముచ్చటించారు. అలాగే పలు విషయాలను వారు చర్చించారు. వీరయ్యకు 'కత్తి' పరామర్శ

## వీరయ్యకు 'కన్నా' పరామర్శ

సత్తెనపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త : రాజుపాలెం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తమటం వీరయ్య గుంటూరు ప్రభుత్వ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ



వైద్యశాలకు వెళ్ళి వీరయ్యను పరామర్శించారు. అలాగే ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాజుపాలెం మండలంలోని ఆర్అండ్ ఆర్ సెంటర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు గొల్లపల్లి వెంకటరమణ, చాట్లా ప్రసాద్‌రావు, చాట్ల ఏసోబు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మండల, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా యాదవ కార్తీక వనసమారాధన

వినుకొండ,డిసెంబర్10,ప్రభాతవార్త: స్థానిక వెల్లటూరు రోడ్డులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు యాదవ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్ళ వెంకటేష్‌యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. సనాతన హైంధవ సంప్రదాయాలకు ప్రతీకగా కార్తీక వనసమారాధనలు నిలుస్తాయని, దీని వల్ల ఐక్యతాభావం పెరుగుతుందని పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త పీట్టముసుల లింగరాజు, కనపర్తి వెంకటరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిక

వినుకొండ,డిసెంబర్10,ప్రభాతవార్త: నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామానికి చెందిన బీసీ నాయకుడు బొమ్మినేని పేరయ్య జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పేరయ్యకు జనసేన పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. నిశ్శంకరావు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. జనసేన, తెదేపా బలోపేతానికి



నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వేముల వెంకటేశ్వర్లు, ములక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రాహ్మణ కార్తీక వనసమారాధన

వినుకొండ,డిసెంబర్10,ప్రభాతవార్త: స్థానిక బోసుబొమ్మ సెంటర్ సాయిబాబా ఆలయంలో నియోజకవర్గ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పురోహితులు డాక్టర్ యడవల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంతోపాటు ఐదు మండలాల నుంచి బ్రాహ్మణ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విందు, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మంత్రిరాజు సత్యనారాయణ, గాలి శ్రీనివాసరావు, యడవల్లి శ్రీనివాసశర్మ, భువనగిరి సుబ్రహ్మణ్యం, భాగవతుల రవికుమార్, గాలి కృష్ణయ్య, గాలి రమణారావు, పి.వి సురేష్‌బాబు తదిర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.



## 'వైకాపా అరాచకాలు భరించలేకే తెదేపాలో చేరుతున్నాం'

బాపట్ల,డిసెంబర్10,ప్రభాతవార్త : రా ష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అరాచక పాలననే చూడలేకనే తాము వైసిపి లో నుంచి టిడిపిలోకి చేరుతున్నట్లు పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన వైసిపి నాయులు తెలిపారు.పిట్టలవానిపాలెం మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం వైసిపి చెందిన సుమారు 12 మంది నాయకులు వేగేశన నరేంద్రవర్మ



ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఈసందర్భంగా బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ వైసిపి పార్టీ అరాచకాన్ని తట్టుకోలేక అ పార్టీ నాయకులు టిడిపిలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలు ఎవ్వరికి ఇబ్బ ందులు కల్గలేదన్నారు.పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకులను,కార్యకర్తలనుగుర్తు పెట్టుకుని మంచి స్థానం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అప్జాల్,సాంబశివరాజు,వెంకటపతిరాజు,నాగరాజు,కృష్ణ,వెంకట సుబ్బారావు,శ్రీధర్‌వర్మ ,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక సముద్రతీరంలో గుర్తు తెలియనివ్యక్తి గల్లంతు

బాపట్ల,డిసెంబర్ 10,,ప్రభాతవార్త :
బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలో వ్యక్తి గల్లంతు అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెలితే మండల పరిదిలోని సూర్యలంకసముద్రతీరంలో సుమారు 50 నుంచి 55 సంవత్స రాల వ్యక్తి అందరూ సముద్రస్నానాలు అచరించే ప్రదేశంలో కాకుండా దూరంగా సముద్రస్నానానికి దిగినట్లు గుర్తించామన్నారు.ఈ మేరకు అ వ్యక్తిలోతుకు వెలుతూ కేకలువేయడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించి వ్యక్తిని కాపాడే ప్రయత్నం చేశారు. కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు అప్పటికే అ వ్యక్తి సముద్రలో అలల తాకిడికి కొట్టుకుపోయాడన్నారు. ఈమేరకు మెరైన్‌పోలీసులు అ వ్యక్తి కోసం గజ ఈత గాళ్ళను రంగంలోకి దింపి అచూకి కోసం గాలింపు చర్ యలు చెపట్టారు.

## సగరుల వన సమారాధన మహోత్సవం

మంగళగిరి,డిసెంబర్ 10,ప్రభాతవార్త : మంగళగిరి భగీరధ ఫ్యామిలీ రెస్టారెంట్ స్పోర్ట్ స జోన్‌లో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సగరుల వన సమారాధన మహోత్స వం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సగరుల ఆత్మీ య సమ్మేళనంలో పలువురు సగర ప్రముకులు మాట్లాడారు.సగరులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు.నగరంలో



సగరులకు స్థలం కేటాయించి సుమారు రూ.70లక్షల నిధులు కేటాయించి సగర భగీరథ కమిటీ హాల్ నిర్మాణం చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం రాష్ట్రంలో 15లక్షల జనాభా ఉన్న సగరులను గుర్తించి బీసీ(డి)గా ఉన్న సగరులను బిసి(ఏ)గా మార్చాలని కోరారు.భవన నిర్మాణరంగంలో సగరులు అధికంగా ఉనా న్నరని ప్రభుత్వం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సగరులకు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పందేటి సాంబశివరావు,జుత్రు ఏడుకొండలు,సంఘం నాయకులు నంగళం ప్రసాద్,కర్నాటి శివ సత్యనారాయణ,కటారి విష ్ణమూర్తి,గండికోట అచ్చయ్య,రాజారావు,కగ్గా శ్రీను,దుంపల సోములు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువరు సగర ప్రముఖులను నిర్వాహకులు సత్కరించారు.అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## రాబోయే వందరోజుల్లో ఏపిలో పెను మార్పులు


తాడేపల్లి,డిసెంబర్ 10,ప్రభాతవార్త : గడిచిన వారం పదిరోజుల్లో రాష్ట్రమంతటా లక్షలాది ఎకరాల పంటలు తుఫాను కారణంగా నీట మునిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి గుండిమెడ,చిర్రావూరులో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర భ్ంగా రుద్రరాజు మాట్లాడుతూ తుఫాను కారణంగా



పంటలు దెబ్బతిని రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం ఇంతవరకు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు.రాష్ట్రంలో 70,80శాతం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఉన్నారని ప్రధానంగా కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పంట నష్టపోయిన రైతుకి ఎకరానికి రూ.50వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆత్మస్థైర్యం కోలో ్పయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆత్మహత్య చేసుకున్న వారికి ఎక్స్‌గ్రేషియా కింద రూ.25లక్షల చెల్లించాలన్నారు.త్వరలో రాహుల్ గాంధీ విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా విశాఖపట్నం వస్తారని,అలాగే అమరావతికి మద్దతుగా ప్రియాంక గాంధీ వస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి,రాష్ట్ర పిసిసి వైస్ ప్రెసిడెంట్ బొల్లు కృష్ణ,జిల్లా అద్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు,విజయవాడ సిటి ప్రెసిడెంట్ నరసింహారావు,గుంటూరు పార్లమెంట్ ఇన్‌చార్జీ మురళీ,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ షేక్ సలీం,కూర్మాల రాధిక,గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి వైకాపా కార్యాలయం ప్రారంభం

మంగళగిరి,డిసెంబర్ 10,ప్రభాతవార్త : మంగళగిరి బైపాస్ రోడ్డులోని ఆత్మకూరులో వైసీపీ నగర పార్టీ కార్యాలయం ప్రారంబోత్స వ కార్యక్రమం,కార ్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వైసీపీ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయ ప్రారంభోత్స వ కార్యక్రమం జరిగింది.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక వైసిపి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని మంగళగిరిలో వైసీపీ నగర పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు.కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు.సాధారణ ఎన్నికల అనంతరమే కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతాయన్నారు.మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వైసీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం సమావేశం కాదు...కార్యకర్తల ఆత్మీ య సమావేశం మాత్రమే..కార్యకర్తలందరూ ధైర్యంగా ఉండాలని తమకు తాను అండగా ఉంటానని



నగరపార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం జరిగిన కార్యకర ్తల సమావేశంలో మంగళగిరి తహసీల్దార్ 40మందికి పాస్‌బుక్స్ మంజూరు చేయకుండా రిజెక్టు చేశారని నిడమర్రు నాయకులు వెంకటరెడ్డి ఆరోపించారు.ఉండవల్లిలో అవుట్ సోరి ్సంగ్ వాటర్ సప్లై ఆపరేటర్ అనధికార సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు వేమారెడ్డి దృష్టికి తీసుకెళా ్లరు.కార్యకర్తల నుంచి సమస్యలు తెలుసుకున్న వేమారెడ్డి కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ చేనేత విభాగం రా ష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి,తాడేపల్లి మాజీ వైసీపీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమూర్తి,ఆత్మకూరు మాజీ సర్పంచ్ బొమ్మ శివారెడ్డి,రేవేంద్రపాడు మాజీ సర ్పంచ్ కొప్పుల శ్రీనివాసరావు,దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శ్రీధర్‌బాబు,పలువురు మాజీ ఎంపిటీసీలు,జెడ్పిటీసీలు, సర ్పంచ్‌లు,నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## నేత్రాల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: సర్వే ్రంద్రియానాం నయనం ప్రధానమని, ఎంతో మంది కంటి జబ్బుతో బాధపడుతున్నవారికి తమ బజరంగ్ ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షుడు అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో నేత్రజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కళ్ళ జోళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు, అవసరార్థులకు సేవలు చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఎదుటివారికి సేవ చేశామనే తృప్తి కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది పేదలు వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్నారన్నారు. వారి యొక్క బాధలు చూసిన తాను సేవ చేయాలనే దృక్పథంతో బజరంగ్ ఫౌండేషన్‌ను స్థాపించి సేవలందిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి



వైఎస్ జగన్మోహనరెడ్డి కూడా పేదల యొక్క అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. తాను ఆయనను కూడా ఆదర్శంగా తీసుకొన్నానన్నారు. స్వయం కృషితో రాజకీయాల్లో సంచలన విజయం నమోదు చేసుకున్న ఘనత దేశంలోనే ఒక్క జగన్ మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత పేదలకు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఖర్చు చేయాలన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో పెద ్ద ఎత్తున కంటి శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడం, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించడం వంటివి చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఈ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరుస్తామన్నారు. పేద ప్రజలకు, గ్రామీణులకు సేవలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెపా ్పరు. ములుకుదురు, మాచవరం గ్రామాలకు సంబంధించి సుమారు 930మందికి ఉచితంగా నాణ్యమైన కళ్ళ జోళ్లను అందించినట్లు చెప్పారు .

## 'సంఘటనకు కారకులను కఠినంగా శిక్షించాలి'

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అమానుష సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్



ఆకుల వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అవమానవీయమైన చర్యకు సంబంధించి లోతైన విచారణ చేసి, అసలు ఈ సంఘటన వెనుక ఎవరున్నారన్న కోణంలో కూడా పోలీసులు విచారణ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ఘటనపై స్పందించాయన్నారు. కొన్ని అరాచక శక్తులు రాష్ట్రంలో కానీ, పట్టణంలో కాని ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న సంఘటనలను మనం నిత్యం చూస్తూనే ఉన్నామని, పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేసి సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఎంఏ మహమ్మద్, రుద్రపాటి ఆదిశేషు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, పల్లిక శ్యామ్ పార్టీ నాయకులు,కార్యకర్తలున్నారు.

## కొనసాగుతున్న అన్న సంతర్పణ

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: హిందువులకు పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న అన్న సంతర్పణ కార్యక్రమం నిరాఘాటంగా సాగుతుంది. వట్టిప్రోలు రంగారావు, అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్‌లకు వచ్చి ఆలోచనతో ప్రారంభించిన అన్న సంతర్పణ కార్యక్రమం విజయవంతగా కొనసాగుతుంది. ప్రతి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో దేవాలయ ప్రాంగణం కలకలలాడుతుంది. ప్రతి నిత్యం సుమారు ఆరు వందల మంది నుంచి ఎనిమిది వందల వరకు భోజనం చేస్తున్నారు. కార్తీక మాసంలో అన్న సంతర్పణ చేయడం వల్ల పవిత్రమైన కార్తీక మాసాన్ని పరమ పవిత్రంగా నిర్వహించామనే తృప్తి కలుగుతుందని వట్టిప్రోలు రంగారావు అన్నారు. ఈ కార్యక్రమానికి సరిపడ బియ్యాన్ని అందజేసిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు, ఇతర దాతలకు వట్టిప్రోలు కృతజ్ఞతలు తెలిపారు.
నోట్ :ఈ వార్తకు4 పిని వాడగలరు. రైటప్:4) విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## 'అంబేద్కర్‌ను అవమానపరిచివారిని కఠినంగా శిక్షించాలి'

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: పట్టణంలోని ఐలాండ్ సెంటర్లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దోషులు ఎంతటి వారైనా, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, పోలీసులు సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనల వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా లోతైన విచారణ చేయాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు తోటకూర నరేష్, ఎద్దు సోంబాబు, గుంపుల చిన్న తదితరులున్నారు.

## బ్రాహ్మణ మహాసభ నూతన అధ్యక్షునిగా గణపవరపు రామశాస్త్రి

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: బ్రాహ్మణ మహాసభ నూతన అధ్యక్షుడిగా గణపవరపు రామశాస్త్రిని ఆదివారం జరిగిన కార్తీక మాస సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు బ్రాహ్మణ మహాసభ నాయకుడు పివిఎస్ఎస్వి ప్రసాద్ తెలిపారు. ప్రధానకార్యదర్శిగా ఆముదాలపల్లి శేష తల్పసాయి, కోశాధికారిగా దేశిరాజు బాలగంగాధర్ తిలక్‌ను సర్వ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. దేశిరాజు శ్రీనివాసరావు, పివిఎస్ఎస్వి ప్రసాద్‌లను గౌరవ సలహాదారులుగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ మహాసభ అభివృద్ధికి, సభలోని సభ్యులందరికీ సుపరిపాలన అందించే విధంగా కృషి చేస్తామన్నారు. సభ్యులందరి సహకారంతో చేపట్టాల్సి న కార్యక్రమాలను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులను అభినందించారు.

## ' పేదలను,అనాధలను ఆదుకోవాలి'

పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించి పేదలకు సేవ చేయాలని డాక్టర్ శివకుమార్ సూచించారు. హెల్పింగ్ హ్యాండ్ స ఆధ్వర్యంలో ప్రేమ విందు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ పేదలను, అనాధలను చేరదీయాల్సి న బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవలను ఆయన



కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 250మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్‌నాథ్,డి.రాజీ, డాక్టర్ కీర్తి, చల్లా వెంకట్రామిరెడ్డి, పూర్ణ, భాస్కర్, సుధాకర్, సురేష్ శరత్, సోని తదితరులు పాల్గొన్నారు.

## సంయమనం పాటించాలి: 'గేరా'



పొన్నూరు, డిసెంబరు 10,ప్రభాతవార్త: శనివారం అంబేద్కర్ సెంటర్‌లోజరిగిన సంఘటనపై ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య కోరారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ వ్యక్తి మద ్యం సేవించి హల్‌చల్ చేయడం వల్ల దళితుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అందులో భాగంగా కొంత మంది దళిత నాయకులు వారికి ఉన్న సమాచారం మేరకు వివిధ మార్గాల్లో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనను అన్ని వర్గాల ప్రజలు సహృదయంతో అర్థం చేసుకొంటారని మనవి చేశారు. దళిత సంఘ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల సంయమనం పాటిస్తూ అంబేద్కర్ మన పట్ల ఏవైతో ఆశించారో యువత ఆ విధంగా అడుగులు వేయాలని కోరారు. కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దాని చుట్టూ ఫెన్సింగ్ ఎత్తుగా నిర్మించాలని గేరా సుబ్బయ్య కోరారు.

# 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది..'

కింగ్ నాగార్జున అక్కినేని పక్కా సంక్రాంతిమూవీ 'నా సామిరంగ' తో రాబోతున్నారు. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. గొప్ప ట్రాక్‌రికార్డు ఉన్న నాగార్జున ,విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయంఅవుతుననన ఈచిత్రంలో మ్యాసీ ,రగ్గడ్ అవతార్‌లో ఆయనకన్పించనున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి మ్యాసివ్ బడ్జెట్‌తో భారీఎత్తున



నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి , ఆస్కార్ విజేత చంద్రబోస్ నాగార్జునకు మరో చార్ట్‌బస్టర్ ఆల్బమ్ అందించటానికి మరోసారి కలిసి పనిచేస్తున్నారు. మేకర్స్ మొదటి సింగిల్ ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది..పాటను విడుదల చేయటంతో మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి. ఎంఎం కీరవాణి ప్లజెంట్ వైబ్‌లను కలిగి ఒక మెస్మరైజింగ్ మెలొడీని స్కోర్ చేశారు. ఎప్పటిలాగే నాగార్జున హ్యాండ్సమ్‌లుక్‌తో అందరి హృదయాలను కొల్లగొట్టగా ,ఆషికాసాంప్రదాయక గెటప్‌లో ఆకట్టుకుంది. పాటలో విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. కచ్చితంగా ఈ పెప్పీ మెలొడీచార్ట్ టాపింగ్ హిట్‌అవుతుందని అంటున్నారు. 2024 సంక్రాంతికి థియేటర్లలో విడుదలకానున్న ఈచిత్రానికి బ్లాక్‌బస్టర్ రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ కథ,మాటలు అందించారు.

# 'సరిపోదా శనివారం' ముచ్చట్లు

నాచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. తాజాగా రిలీజైన హాయ్‌నాన్న మూవీ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని తన తదుపరి చిత్రం 'సరిపోదా శనివారం' చేస్తున్న సంగతి తెలిసిందే. అంటే సుందరానికి .సినిమాకు దర్శకత్వం వహించిన వివేక్ ఆత్రేయ తో హీరో నాని మరోసారి జతకట్టారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి



నెలకొంది. ఈచిత్రాన్ని వచ్చే ఏడాది జనవరిలో రిలీజ్ చేయటానికి మేకర్స్ ప్లాన్‌చేస్తునానరు. దీంతో త్వరలో ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విలక్షణ నటుడు ఎస్‌జె సూర్య కీలకపాత్రలో కన్పించనున్నారు .జేక్స్ బెజాయ్ సంగీతం అందిస్తున్నారు.

# బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్న 'హాయ్ నాన్న'


నాని నటించిన లేటెస్ట్ పాన్‌ఇండియన్ మూవీ హాయ్ నాన్న.. ఈమూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. కీలకపాత్రల్లో బేబీ కియారా ఖన్నా, జయరామ్, ప్రియదర్శి తదితరులు నటించారు. యువ దర్శకుడు శౌర్యన్ తెరకెక్కించారు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ గ్రాండ్ గా నిర్మిం చింది.



రెండు రోజు ల క్రితం మంచి అం చనాలతో ఆడి యెన్స్ ముందు కు వచ్చింది. ఈ మూవీ మంచి టాక్ ను సొంతం చేసు కుంది. కాగా ఈ ఫ్యామి లీ యాక్షన్ లవ్ ఎమోష నల్ ఎంటర్‌టైనర్‌కు మెల్లగా ఆడియెన్స్ కనెక్ట్ అవుతూ, ఉండ టంతోపాటు కలెక్షన్లు ఒక్కసారిగా బాగా పెరిగాయి. ముఖ్యంగా వీకెండ్ కావటంతో హైదరాబాద్, విశాఖ, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, బెంగళూరు, చెన్నై , యుఎస్‌ఎ వంటిప్రాంతాల్లో నేడు ఈ మూవీ భారీస్థాయి ఆక్యుపెన్సీ తో కొనసాగుతోంది.

# 'శాంతల' థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ

ఫ్యామిలీ మెన్ వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న అశ్లేషా ఠాకూర్‌హీరోయిన్‌గా నటిస్తున్న పీరియాడిక్ మూవీ శాంతల నిహాల్ కోదాటి హీరో పాత్రలో ,వినోద్‌కుమార్ కీలకపాత్రలో నటించారు .యదార్ధ సంఘటన ఆధారంగా డాక్టర్ యిర్రంకి సురేష్ ఈచిత్రాన్ని నిర్మించారు. కర్ణా



టకలోని హలిబేడు ఆలయానికి సమీపంలో ఉన్న గిరిజనతండాలో జరిగిన ఓ యదార్ధసంఘటన ఆధానంగా రూపొందిన ఈచిత్రానికి త్రివిక్రమ్ శేషు పెద్దిరెడ్డి దర్శకత్వం వహించారు. తాజాగా బాలీవుడ్ వెటరన్ డైరెక్టర్ మహేష్‌భట్ శాంతల ట్రైలర్‌ను రిలీజ్‌చేశారు. శాంతల పాత్రలో అశ్లేషా ఠాకూర్ మెస్మరైజ్ చేసింది. అశ్లేషా ఠాకూర్, నిహాల్ కోదటి కెమిస్ట్రీ ఇందులో బాగుంది .క్రూరమైన జమీందార్ పాత్రలో వినోద కుమార్ కన్పించారు. ఈ పీరియాడిక్ డ్రామాకు సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. రమేష్ బాబు కెమెరాపనితనం ఆకట్టుకుంది. 1950నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టు చూపిం చాయి. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. రిలీజైన శాంతల ట్రైలర్ సినిమాపై అంచనాలు పెం చేసింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషల్లో డిసెంబర్ 15న రిలీజ్ కానున్న ఈసినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.



లేటెస్ట్ ఫొటో షూట్: సమంత రూత్ ప్రభు

# 30 ఏళ్ల క్రితం... ఇదే రోజు..

సరిగ్గా ముప్పైఏళ్ల క్రితం ఇదే రోజు అంటే.. డిసెంబర్ 10న వన్‌బైటు చిత్రం విడుదలైంది. ఈసందర్భంగా థర్టీ ఇయర్స్ ఆఫ్ వన్‌బైటు పేరున సరదాగా ఒక రీ యూనియన్ కార్యక్రమాన్ని ఆదివారం ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్వహించింది చరిత చిత్ర యూనిట్.. ముప్పై ఏళ్ల నాటి జ్ఞాపకాలను



గుర్తుచేసుకుంటూ సరదాగా సాగిన ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు శివనాగేశ్వరరావు , హీరోలు శ్రీకాంత్, జెడీ చక్రవర్తి, కెమెరామెన్ బాబు, సీనియర్ నటుడు భిక్షు చిట్టి, పిఆర్వో ఓ.ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ముఖ్యం

అందాల భామ నేహాశెట్టి.. డీజే టిల్లు,బెదురులంక 2012, రూల్స్‌రంజన్ వంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు ఫేమస్‌అయ్యింది. అంతేకాదు యూత్‌ఆడియెన్స్‌లో రాధికగా ఫేమ్ అయ్యింది. తనకు క్వాంటిటీ కంటే క్వాలిటీ ముఖ్యమని, అందుచేతనే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఒప్పుకోవటంలేదని పేర్కొంది. మంచిసినిమాలు చేసి మరింతగా ప్రేక్షకులకు చేరువకావాలన్నదే తన అభిప్రాయంగా తెలిపింది . రీసెంట్‌గా న్యూయార్క్ ఫిలిం అకాడమీలో 4నెలల కోర్సును పూర్తిచేసింది. నటిగా తనను తాను మెరుగుపర్చుకోవటంలో ఈ కోర్సు చాలా ఉపయోగపడిందని తెలిపింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, నటిగా వైవిధ్యంగా కన్పించాలని, భిన్నమైన



క్యారెక్టర్స్‌లో నటించాలనే నా ప్రయత్నానికి న్యూయార్క్ ఫిలిం అకాడమీలో చేసిన కోర్సు చాలా బాగా హెల్ప్ అవుతోందనితెలిపింది. ఈ కోర్సు ద్వారా నేర్చుకున్న విషయాలతో నటిగా మరింత మెరుగయ్యానని పేర్కొంది .గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో తను బుజ్జిపాత్రలో నటిస్తున్నట్టు వెల్లడించింది. విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈచిత్రం మార్చి 8న విడుదల కాబోతోంది.

# 25లోగా షూటింగ్ కంప్లీట్ ప్లాన్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా యంగ్ హీరోయిన్లు మీనాక్షిచౌదరి, శ్రీలీల హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'గుంటూరు కారం'.. దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్నారు. మాస్ మసాలా యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఈచిత్రం షూటింగ్ ఇపుడు మేకర్స్ జెట్‌స్పీడ్ లో కంప్లీట్ చేస్తున్నారు. రీసెంట్‌గానే మేకర్స్ ఓ మెలొడీ సాంగ్‌ను కంప్లీట్ చేశారు . ఈవిషయాన్ని



ఇపుడు అనౌన్స్ చేశారు. అయితే ఈసినిమాలో ఓ సాలిడ్ నెంబర్‌కూడా ఉందని తెలిసింది.దీనిపై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ తెలుస్తోంది .ఈ సాంగ్ కోసం ఏ హీరోయిన్‌ను ఫిక్స్ చేశారో తెలియరాలేదు .ప్రస్తుతానికి కొన్ని పేర్లు పరిశీలిస్తున్నారని తెలిసింది . కానీ వాటిలో ఒక పేరు ఫైనల్ అయితే వెంటనే సాంగ్‌షూట్‌ను స్టార్ట్ చేస్తారనితెలిసింది. ఈసాంగ్‌పై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈనెల 25లోపు సినిమా షూటింగ్ కంప్లీట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారని సమాచారం.

# 90 రకాల కాస్ట్యూమ్స్

డిఫరెంట్ మూవీస్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు .డిసెంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలకు సన్నద్ధమవుతోంది.ఇదొక పీరియాడిక్ డ్రామా.. బ్రిటీష్‌వారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో తెరకెక్కిన సినిమా కావటంతో నాటిపరిస్థితులను ఆవిష్కరించేలాభారీగా సినిమాను చిత్రీకరించారు. అలాగే నటీనటులకు సంబంధించిన వస్త్రాలంకరణ భారతీయతను ప్రతిబింభించేలా



ఉంటుంది. కళ్యాణ్‌రామ్‌ను గమనిస్తే ఆయన ఇందులో గూఢచారిగా కన్పించబోతున్నారు. ఇలాంటి పాత్రను ఆయన చేయటం ఇదే మొదటిసారి కావటంతో దర్శక,నిర్మాత అభిషేక్‌నామా కాస్ట్యూమ్స్ డిజైనర్ రాజేష్, కళ్యాణ్‌రామ్ లుక్‌ను సినిమా ఆసాంతం సరికొత్తగా ఉండేలా డిజైన్ చేశారు. దీని గురించి కాస్ట్యూమ్స్ డిజైనర్ రాజేష్ మాట్లాడారు. అభిషేక్‌నామా గారు డెవిల్ స్క్రిప్టు నాకు వివరించగానే ,హీరోగారి లుక్ డిఫరెంట్‌గా ఉండాలని అర్ధమైందన్నారు. ఇందులో హీరో భారతీయుడు అయినప్పటికీ బ్రిటీష్ గూఢచారిగా పనిచేస్తుంటారు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేయాలనుకున్నానని తెలిపారు. డెవిల్‌లో కళ్యాణ్‌రామ్‌ను గమనిస్తే ఆయన ధోతికట్టుకుని ఉంటారు ..పైన ఒక వెయిస్ట్ కోటుని ధరించి ఉంటారు. ఆయన కాస్ట్యూమ్స్‌లో భారతీయత కన్పించేలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.ఈచిత్రం కోసం కళ్యాణ్‌రామ్ 90 కాస్ట్యూమ్స్‌ను ఉపయోగించారని తెలిపారు. ఇటలీ నుంచి తెప్పించిన మెహైర్ ఊల్‌తో 60 బ్లేజర్స్‌ను ప్రత్యేకంగా తయారుచేయటం జరిగిందని పేర్కొన్నారు.

# 'హద్దు లేదురా' ఫస్ట్‌లుక్ రిలీజ్

టైగర్ హిల్స్ ప్రొడక్షన్ , స్వర్ణ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన నూతన చిత్రానికి హద్దులేదురా .. అనే టైటిల్‌ను ఫిక్స్‌చేవారు. వీరేష్ గాజుల బళ్లారి నిర్మాతగా రావి మోహన్‌రావు సహనిర్మాతగా, యువదర్శకుడు రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో ఆశిష్‌గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి , రాజీవ్ కనకాల ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు,. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ హద్దులేదురా .. టైటిల్



ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు.. టైటిల్ విడుదల సందర్భంగా డైరెక్టర్ క్రిష్ మాట్లాడారు.. హద్దులేదురా .. టైటిల్ చాలా బాగుందన్నారు. ఫస్ట్‌లుక్ , సినిమా థీమ్ వైవిధ్యంగా ఉందన్నారు.తప్పకుండా సినిమా విజయం సాధిస్తుందని అన్నారు. దర్శకుడు రాజశేఖర్ రావి మాట్లాడుతూ, అలనాటి కృష్ణార్జునులు స్నేహితులు అయితే ఎలా ఉంటారో తెలిపే కథ అన్నారు. కథనం హైలెట్‌గా నిలుస్తుందన్నారు. ఫైట్స్, పాటలు సెకండాఫ్‌లో వచ్చే ట్విస్టులు ముఖ్యంగా క్లైమాక్స్ తప్పకుండా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత గాజుల రావి , హీరో ఆకాష్ గాంధీ తదితరులు మాట్లాడారు.

# సాహుపై ఐటి దాడులతో పార్టీల్లో ప్రకంపనలు!




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపి, డిస్టిలరీ యజమాని ధీరజ్‌సాహుపై ఆదాయపు పన్నుశాఖ నిర్వహించిన దాడులను బిజెపి విమర్శనాస్త్రాలుగా ఎంపికచేసి కాంగ్రెస్‌పై నిప్పులు చెరుగుతుంటే కేవలం కాంగ్రెస్ నేతలే ఉన్నారా బిజెపి నేతలు లేరా అంటూ కాంగ్రెస్ ప్రతివిమర్శలకు దిగుతోంది. ప్రస్తుతం దేశరాజధానిలో రెండుపార్టీలనాయకుల విమర్శలతో వాడివేడి వాతావరణం అలుముకుంది. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి ధీరజ్‌ప్రసాద్‌ఖ సాహు నివాసంలో ఐటి అధికారులు రూ.290 కోట్లు నగదును స్వాధీనంచేసుకున్నారు. ఈ దాడిని బిజెపి తన విమర్శనాస్త్రంగా సంధిస్తున్నది. నేరుగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీయే అవినీతిసొమ్ము, ప్రజలనుంచి దోపిడీచేసిన సొమ్ము ప్రతిపైసా కక్కిస్తామని ప్రకటించి నాందిపలికారు. ఆపార్టీ నాయకులు ప్రసంగాలన్నీ నిజాయితీతో ఉంటా యని, ఆచరణలో మాత్రం నోట్లకట్టలు ఇలా బయటపడుతుంటాయని ఎద్దేవాచేసారు. బిజెపికి చెందిన కొన్ని రాష్ట్రాలయూనిట్లు ఐటి దాడులపై కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు కూడా చేసారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం సాహు విషయంలో కొంత మౌనంగానే ఉంది. విమర్శలకు దూరంగా ఉంది. ఈ దాడుల్లోకి కాంగ్రెస్ పార్టీని ఎందుకు లాగడమని ఇప్పటికయినా విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ చెపుతోంది. కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాత్రం అవినీతి ప్రముఖులనుంచి భారీస్థాయిలో సొమ్ము స్వాధీనంచేసుకోవడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. దీన్నిబట్టే కాంగ్రెస్ అవినీతి నాయకులను ఎలా ప్రోత్సహించిందో తెలుస్తోందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడినుంచి 300 కోట్లు స్వాధీనంచేసుకున్నారని, ఇప్పటికీ లెక్కింపు జరుగుతూనే ఉందన్నారు. ఇలా కాంగ్రెస్ అవినీతి నాయకులందరిపైనా సోదాలునిర్వహిస్తే ఎంత భారీ మొత్తం వస్తుందో ఊహించడానికే అంతుబట్టకుండా ఉందన్నారు. ధీరజ్‌సాహు వ్యాపారంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఈ పట్టుబడిన సొమ్ముపై ఆయనే వివరాలిస్తారన్నారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఈ వివరాలు అన్నీ సాహు స్వయంగా చెప్పాలని, అంతమొత్తం ఎందుకు దాచాల్సి వచ్చిందో ఆయనే వివరణ ఇచ్చుకోవాలన్నారు. సాహు మద్యం వాపారంలో సుదీర్ఘకాలంగాకొనసాగుతున్నారని, సాహు కాంగ్రెస్ ఎంపి అయినంతమాత్రాన ఈ వ్యవహారాన్ని పార్టీకి పులమడం దేనికని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాణిక్కం ఠాగూర్ అన్నారు. కాగా ఐటిశాఖ సబల్‌పూర్, బెఒలంగిర్, టిటిలాఘర్, బౌద్, సుదార్‌ఘర్, రూర్కెలా, భువనేశ్వర్‌లలో కూడా దాడులుచేసింది. ధీరజ్‌సాహు కుటుంబం సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో ఉంది. ఆయనతండ్రి బల్‌దేవ్‌ప్రసాద్ సాహుకూడా కాంగ్రెస్‌లోనే ఉన్నారని, ఇపుడు మూడో తరం కూడా కాంగ్రెస్‌లోనే ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఒకసారి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సాహు ఇంట్లోనే బసచేసారన్నారు. సాహు బిజినెస్ సంస్థలన్నీ కూడా ఒడిశాలోనే ఎక్కువ ఉన్నాయి. ఆయన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు రాయ్‌సాహెబ్ టైటిల్‌ను కూడాపొందారు. రాంచీ నివాసానికి సాహు తల్లి సుశీల్‌దేవి మరణానంతరం ఆమెపేరుపెట్టారు సుశీల్‌నికేతన్‌గా పిలుస్తుంటారు.



# చత్తీస్‌గఢ్ కొత్త సిఎంగా విష్ణుదేవ్‌సాయి

## గిరిజననేతను ఎంపిక చేసిన బిజెపి అధిష్ఠానం

**రాయ్‌పూర్, డిసెంబరు 10:** రాష్ట్రంలోని గిరిజన నాయకుడు కేంద్రమాజీ మంత్రి విష్ణుదేవ్ సాయ్‌ను ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికచేసారు. రాష్ట్రంలో గిరిజన జనాభా ఎక్కువ ఉన్నందున గిరిజనులనుంచే ముఖ్యమంత్రిని ఎంపికచేసుకోవాలన్న ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే విష్ణుదేవ్‌ను ఎంపికచేసారు. రాష్ట్రంలో అత్యధికశాతం గిరిజన జనాభా ఉన్న సంగతి తెలిసిందే. 49ఏళ్ల సాయ్ పార్టీ సైద్ధాంతికవిభాగం ఆర్ఎస్ఎస్ కూడా ప్రాధాన్యతనిచ్చింది. మాజీ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌కు ఆయన అత్యంత సన్నిహితునిగా మెలిగారు. నాలుగుపర్యాయాలు ఎంపిగా పనిచేసిన విష్ణుదేవ్ పార్టీకి రాష్ట్ర యూనిట్ ఛీఫ్‌గా 2006 నుంచి పనిచేస్తున్నారు. వివాదరహిత ప్రతిష్టతో సంస్థాగత సమర్థతను చాటిచెప్పారు. బిజెపి జాతీయ వర్కింగ్ కమిటీకి సభ్యునిగా కూడా పనిచేసారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉక్కుశాఖకు జూనియర్ మంత్రిగా నియమితులయ్యారు. విష్ణుదేవ్‌ను ఎంపికచేయడంపై పరిశీలకులు ఐదు కీలక అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు.

రమణ్‌సింగ్‌కు అత్యంత సన్నిహితు నిగా ఉండటం ఒకటి కాగా సర్పంచ్‌నుంచి ఉన్నత స్థాయికి అంచలంచెలుగా వచ్చిన వ్యక్తి కావడం మరోటి. ఎమ్మెల్యేగా 1990 నుంచి 1998వరకూ పనిచేసారు. రాయ్‌ఘర్ నియోజకవర్గంనుంచి 1999 లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఛత్తీస్‌ఘర్ బిజెపి ఛీఫ్‌గా 2006 నుంచి పనిచేస్తున్నారు. కేంద్ర మంత్రివర్గంలో సహాయ మంత్రిగాకూడా పనిచేసారు. అన్నింటికంటే బిజెపి సైద్ధాంతిక విభాగం ఆర్ఎస్ఎస్ కూడా ఆయనపేరుకే ప్రాధాన్యత నివ్వడం వంటి అంశాలు విష్ణుదేవ్‌కు కలిసొచ్చాయి.

**ఛత్తీస్‌గఢ్ స్పీకర్‌గా మాజీసిఎం రమణ్‌సింగ్**

ఛత్తీస్‌గఢ్ కొత్తముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌కి ఇద్దరు డిప్యూటి సిఎంలు వస్తున్నారు. మాజీ సిఎం రమణ్‌సింగ్ గట్టిపోటీ ఇచ్చినా ఈసారి ఆయన అసెంబ్లీ స్పీకర్ అవుతారని పార్టీ నేతలు చెపుతున్నారు. బిజెపి ఛీఫ్ అరుణ్‌సావో, సీనియర్ నాయకుడు విజయ్‌శర్మలు డిప్యూటి సిఎంలుగా ఎంపికచేయనున్నట్లు సమాచారం. 'సర్పంచ్‌నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సుదీర్ఘకాలం బిజెపిలోనే కొనసాగిన గిరిజన నేతగా విష్ణుదేవ్ సాయ్‌ను బిజెపి హైకమాండ్ ఎట్టకేలకు ఎంపికిచేసింది. దీనితో ఛత్తీస్‌గఢ్ పరంగా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిపై సందిగ్ధత వీడింది. అంతర్గత అసమ్మతి లేకుండా ఉండేందుకే చిన్న రాష్ట్రం అయినా కూడా ఇద్దరు డిప్యూటి సీఎంలను ఎంపికచేసింది. అలాగేరమణ్‌సింగ్ వ్యతిరేక బావుటా ఎగురవేయకుండా ఆయనకు స్పీకర్ పదవినిచ్చి గౌరవించింది.



## ముగ్గురు అగ్రశ్రేణి బాలీవుడ్

# నటులకు కేంద్రం షోకాజ్ నోటీసులు

**లక్నోడిసెంబరు 10:** గుట్కా సంబంధిత వాణిజ్య ప్రకటనల్లో పాల్గొన్నారంటూ కోర్టులో దాఖలయిన పిటిషన్‌మేరకు ముగ్గురు బాలీవుడ్ అగ్రనటులకు కేంద్రం షక్షకాజ్‌నోటీసులు జారీచేసింది. షారూక్ ఖాన్, అక్షయ్‌కుమార్, అజయ్‌దేవ్‌గన్ ఈ నోటీసులు అందుకున్నవారిలో ఉన్నారని అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్‌కు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. అగ్రనటులు కొన్ని హానికారక ఉత్పత్తులకు సంబంధించి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ మోతీలాల్ యాదవ్ అనే న్యాయవాది గతంలో అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. భారత ప్రభుత్వంనుంచి గౌరవప్రదమయిన పురసానకరాలు అందుకున్నవారు ఇలాంటి ప్రకటనల్లో పాల్గొనడం సరికాదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీన్ని విచారించిన కోర్టు పిటిషనర్ అభ్యంతరాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అప్పట్లో ఆదేశించింది. అయితే ప్రభుత్వంనుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొంటూ ఇటీవల పిటిషనర్ మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందన కోరుతూ కోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేసింది. ఈనేపథ్యంలో ప్రభుత్వం తరపున డిప్యూటి సిలిసిటర్ జనరల్ ఎస్బీ పాండే కోర్టుకు సమాచారం అందించారు. షారూక్‌ఖాన్ అక్షయ్‌కుమార్, అజయ్ దేవ్‌గన్‌లకు గత అక్టోబరు 22నే షోకాజ్ నోటీసులు జారీచేసామని వెల్లడించారు. మరోవైపు అమితాబ్ బచ్చన్ ఇప్పటికే ఈ తరహా ప్రకటనలనుంచి తప్పుకున్నారని న్యాయస్థానానికి పాండే తెలిపారు. అయినప్పటికీ ఓ గుట్కా కంపెనీ ఆయన ప్రకటనలను ప్రసారంచేసిందన్నారు. దీనితో అమితాబ్ సదరు కంపెనీకి లీగ్‌నోటీసులు పంపారని చెప్పారు.

# 'ఉచిత' పథకాలతో పోటాపోటీ రాజకీయాలు తగదు

## ప్రజలను శక్తిమంతం చేయడం అవసరం

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** 'ఉచిత' పథకాల పేరుతో పోటాపోటీ రాజకీయాలు చూస్తున్నామని, అవి వ్యయ ప్రాధాన్యతలను మార్చుకోవడమే అవుతుందని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జేబులకు భరోసా ఇవ్వడం కాదని, ప్రజలను శక్తిమంతం చేయాల్సిన అవసరం ఉందని ధన్‌ఖడ్ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సం సందర్భంగా 'భారత మండపం'లో ఎన్‌హెచ్‌ఆర్‌సి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలంలో దీని ఫలితాలపై దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భారత్ మాదిరిగా ప్రపంచంలో ఏ ప్రదేశమూ మానవ హక్కులతో విరాజిల్లడం లేదని స్పష్టం చేశారు.

'మానవ హక్కుల్లో ప్రపంచంలో ఏ భాగం కూడా భారత్ మాదిరిగా విరాజిల్లడం లేదు. మన నాగరికత, రాజ్యాంగ రూపకల్పన అనేవి మానవ హక్కులను గౌరవించడం, పరిరక్షించడం, పెంపొందించడంలో మన నిబద్ధతను చాటిచెబుతున్నాయి. ఇది మన డిఎన్ఎలో ఉంది' అని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఇక రాజకీయాల్లో పోటాపోటీగాచూస్తున్న ఉచితాలపై ఉపరాష్ట్రపతి స్పందించారు. 'జేబులకు భరోసా ఇవ్వడం అనేది ఆర్థికంగా ఆధారపడటాన్ని పెంచుతుంది. మనం ప్రస్తుతం చూస్తున్న ఉచిత రాజకీయాలు కేవలం వ్యయ ప్రాధాన్యతలను వక్రీకరించడమే. దిగ్గజ ఆర్థిక నిపుణుల ప్రకారం.. ఉచితాలు అనేవి స్థూల స్థిరత్వం ప్రాథమిక సూత్రాన్ని బలహీనపరుస్తాయి' అని ధన్‌ఖడ్ వెల్లడించారు. దీర్ఘకాలంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థపై ఈ ప్రోత్సాహం ఎంత భారం అనే విషయాలపై జాతీయ స్థాయిలో ఆరోగ్యకరమైన చర్చ జరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

'అమృత్ కాల్ సమయంలోనే యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (యుడిహెచ్ఆర్) కూడా 75వ వార్షికోత్సవాన్ని చేసుకోవడం యాదృచ్ఛికమని జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్‌లోని ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ శోంబి షార్ప్ పాల్గొన్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ పంపిన సందేశాన్ని ఆయన చదివి వినిపించారు.

# ఎంపిలో ప్రతి లోక్‌సభ స్థానంనుంచి ఒకరు కేబినెట్‌లోకి!

**భోపాల్, డిసెంబరు 10:** మధ్యప్రదేశ్ రానున్న ముఖ్యమంత్రి ఎవరన్న సస్పెన్స్ ఇప్పటికీ వీడకపోయినా భారతీయ జనతాపార్టీ మెజార్టీ స్థానాలతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి రానున్న లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఐదోసారి ముఖ్యమంత్రి పదవిలోకి రావాలని అభిలషించిన శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రత్యామ్నాయంగా పలువురి పేర్లు వస్తున్నా సోమవారం కేంద్రపరిశీలకుల సమావేశంతో ఒక కొలిక్కి వస్తుందని సమాచారం. మొత్తం 163మంది ఎన్నికయిన బిజెపి ఎమ్మెల్యేలతో సమావేశం అయి వారి అభిప్రాయాలు తీసుకుంటారని బిజెపి అధ్యక్షుడు విడిశర్మ తెలిపారు. 18 ఏళ్లపాటు కొనసాగిన బిజెపి పాలనలోప్రభుత్వ వ్యతిరేకత ఎంతమాత్రం లేదని ఎన్నికలు రుజువుచేసాయి. ముగ్గురు కేంద్ర పరిశీలకులు సోమవారం సమావేశంతో భవిష్యత్తు ఎంపి ముఖ్యమంత్రి ఎవరన్నది తేలుతుందని శర్మ పేర్కొన్నారు. మొత్తం 163 స్థానాలు బిజెపి గెలుచుకోగా 93 స్థానాలతోకాంగ్రెస్ గెలిచింది. బిజెపికంటే 66 స్థానాలు వెనకబడింది. ఇక ముఖ్యమంత్రులుగా శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు ఇతరపేర్లు కూడా ఉన్నాయి. కేంద్రమంత్రులు ప్రహ్లాద్‌సింగ్ పటేల్, నరేంద్రసింగ్ తోమర్, జ్యోతిరాదిత్య సింధియాలతో పాటు పార్టీ జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియా, పార్టీ రాష్ట్రఛీఫ్ విడిశర్మలు కూడా ఉన్నారు. అయితే బిజెపి హైకమాండ్ ఈసారి కొత్త వ్యూహంతో వస్తోంది. మొత్తం 278 లోక్‌సభా నియోజకవర్గాలనుంచి కూడా మంత్రిర్గంలోప్రాధాన్యత ఉండేటట్లు ప్రణాళికలు వేస్తోంది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంనుంచి కనీసం ఒక్కరు మంత్రిగా ఉండేవిధంగా కసరత్తులుచేస్తోంది. శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో 34మంది మంత్రులున్నారు. వారిలో కేబినెట్‌మంత్రి యశోధరరాజె సింధియా ఆరోగ్యకారణాలపై ఎన్నికల్లో పోటీ చేయలేదు. సింధియా విధేయుడు ఒపిఎస్ భదోరియాకు టికెట్ రాలేదు. మిగిలిన 32 మంత్రులు ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. దీన్నిబట్టిచూస్తే బిజెపి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ నియోజకవర్గాలపై ప్రభావం పడకుండా ముందునుంచే జాగ్రత్తలుతీసుకుంటున్నది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంనుంచి కనీసం ఒకరిని కేబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన వచ్చింది.

# మాయావతి వారసునిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్

## ప్రకటించిన బిఎస్‌పి అధినేత్రి



**లక్నో, డిసెంబరు 10:** బహుజన్‌సమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి తన రాజకీయ వారసునిగా మేనల్లుడు 28 ఏళ్ల ఆకాష్ ఆనంద్‌ను ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆకాష్ ఆనంద్ ప్రముఖంగా పనిచేసారు. పార్టీ జాతీయ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ కీలక సమావేశంలో మాయావతి తన మేనల్లుడిని రాజకనఈయ వారసుడిగా ప్రకటించారు. వారసత్వ రాజకీయాలపై మాయావతి నిరంతరం విమర్శలు చేసేవారు. అయితే ఆమె కూడా అదేదారిలో వెళుతున్నారు. ఆమెసోదరుడు ఆనంద్‌కుమార్‌ను జాతీయ ఉపాధనయక్షుడిగా 2019లో ప్రకటిం చారు. ఇపుడు మేనల్లుడు ఆకాష్‌ను జాతీయ కోఆర్డినేటర్‌గా కూడా నియమించారు. ఆకాష్ వాస్తవానికి 2019 ఎన్నికలనుంచే రాజకీయాల్లోకి వచ్చారు. మాయావతి పక్కనే ఉన్న అనేక ఫోటోలు అప్పట్లో వెలుగులోకి వచ్చాయి. అంతకుముందు ఆకాశ్ అనేక బిఎస్‌పి కార్య క్రమాల్లోకూడా పాల్గొన్నారు. తన మేనత్తను వెన్నంటే ఉండేవాడు. 2017 ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలోకూడా ఆకాశ్ తన మేనత్తను వెన్నంటి ఉన్నాడు. బిఎస్‌పి నాయకుడు ఉదయ్‌వీర్ సింగ్, ఆనంద్‌లకు పార్టీ సంస్థాగతంగా పటిష్టం చేయాలని, దేశవ్యాప్తంగా పార్టీని కట్టుదిట్టం చేయాలని సూచించారని, ఆమె తర్వాత తానే వారసునిగా ఆమె ప్రకటించినట్లు ఆకాశ్ వివరించారు.

లోక్‌సభ ఎంపి డ్యానిష్ ఆలీని సస్పెండ్‌చేసిన మరుసటిరోజే ఈ రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభనుంచి విపక్షాలతోకలిసి వాకౌట్ చేయడంవల్లనే డానిష్ ఆలీని సస్పెండ్‌చేసారు. టిఎంసి ఎంపి మహువా మోయిత్రా బహిష్కరణ అంశంపై విపక్షాలు బాయ్‌కాట్‌చేస్తుంటే డానిష్ ఆలీకూడా వారితోపాటే వెళ్లారు. పార్టీని సంప్రదించకుండా ఈచర్యలకు దిగడంపై ఆయన్ను పార్టీనుంచి సస్పెండ్‌చేసారు.

# పోటీచేసే సీట్ల కేటాయింపుపైనే ప్రధాన చర్చ

## 19వ తేదీ ఢిల్లీలో ఇండియా కూటమి భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల పంపకం ప్రధాన అజెండాగా ఈనెల 19వ తేదీ ఇండియాకూటమి మూడో సమావేశం ఢిల్లీలో జరగనున్నది. ఇందుకు సంబంధించి ఇండియా కూటమి నేతలు మరికొన్ని అంశాలపై చర్చించాలని నిర్ణయించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి ఈ సీట్ల పంపకం పెద్ద సమస్యగా మారనున్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఘోరంగా ఓటమి పాలయింది. ఇప్పటికే కూటమి సభ్యులనుంచి కాంగ్రెస్ వైఫల్యం అంటూ విమర్శలు వచ్చాయి. ప్రత్యేకించి హిందీ బెల్ట్‌లోనే ఓటమి ఎదురవుతుండటం కాంగ్రెస్ కేడర్‌కుకూడా కష్టంగానేఉంది. అదేవిధంగా సమాజ్‌వాది పార్టీతో ఉన్న అభిప్రాయ భేదాలను కూడా పరిషనకరించుకుంది. ఎస్‌పి ఛీఫ్ అఖిలేష్ యాదవ్‌తో ఉన్న తారతమ్యాలను సరిచేసుకున్నట్లు పార్టీకేడర్ చెపుతోంది. ఇక ఢిల్లీ సమావేశానికి అఖిలేష్ యాదవ్‌కూడా పాల్గొంటారని తెలుస్తోంది. అంతకుముందు సమావేశాల్లో ఇండియా కూటమి నాయకులు పలువురు హాజరుకావడంలేదని చెప్పారు. వీరిలో అఖిలేష్‌తోపాటు మమతా బెనర్జీ, నితీష్‌కుమార్‌లు కూడా ఉన్నారు. ఈ సమావేశాన్ని ఎన్నికల ఫలితాలరోజునే నిర్వహించాలని భావించారు. అయితే వాయిదాపడి మూడురోజుల తర్వాత నిర్వహించాలనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. ప్రాంతీయపార్టీలనుంచి ఇప్పటికీ ఇండియా కూటమి నేతలకు సమస్యలు ఎదురవుతున్నట్లు అంచనా.

ఎక్కువశాతం ఎన్నికల్లో ముందు ఎవరికివారుపోటీ చేసి ఆ తర్వాత పార్లమెంటులో ఐక్యంగా నిలవాలన్న ప్రతిపాదనలు తెస్తున్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపుపైనా ఆయన నిరసనతో ఉన్నారు. గతంలో కూడా అఖిలేష్ కాంగ్రెస్‌తో విభేదించారు. అయితే ఈసారి ఇవన్నీ సర్దుబాటు అయినట్లు తెలుస్తోంది. అఖిలేష్‌కూడా 19వ తేదీ సమావేశానికి వస్తారని చెపుతున్నారు.

# బెయిల్‌పై బయటకొచ్చి..

# తన కేసు తానే వాదించుకున్నాడు!

## నిర్దోషిత్వాన్ని రుజువుచేసుకున్న నిందితుడు!



**మేరఠ్ (యుపి), డిసెంబరు 10:** అమిత్‌చౌదరీ అనే యువకుడు ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో ఓ హత్య కేసులో నిందితుడిగా రెండేళ్ల జైలుశిక్ష అనుభవించాడు. బెయిల్‌పై బయటకొచ్చి న్యాయవిద్య అభ్యసించాడు. తన కేసును తానే వాదించుకొని నిర్దోషిగా నిరూపించుకున్నాడు. ఎలాంటి తప్పు చేయకున్నా ఒక్కోసారి కొంతమంది కొన్ని కేసుల్లో నిందితులుగా ఇరుక్కుంటుంటారు. విచారణలో భాగంగా కొన్ని నెలలపాటు జైలులో కూడా గడపాల్సి వస్తుంటుంది. అలాంటి వారి బాధ వర్ణనాతీతం. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో సదరు వ్యక్తులు తీవ్రంగా కుంగిపోతుంటారు. అంతే కాకుండా మానసికంగా ఎంతోక్షోభ అనుభ విస్తారు. చిరవకు డిప్రెషన్‌లోకి వెళ్లి సాధారణ జీవితం గడపలేని స్థితికి చేరుకుంటుంటారు. కానీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అమిత్ చౌదరీ అనే వ్యక్తి కథ మాత్రం అందుకు భిన్నమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.

**పోలీసుల హత్య కేసులో..**

12 యేళ్ల క్రితం అమిత్ చౌదరీ అనే వ్యక్తి చేయని నేరానికి నిందితుడిగా ఇరుక్కున్నాడు. మేరఠ్‌లో ఇద్దరు కానిస్టేబుళ్ల హత్య కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. పైగా గ్యాంగ్‌స్టర్ ముద్ర కూడా వేశారు. దీంతో ఆయన జీవితంలో ఒక్కసారిగా చీకట్లు అలముకున్నాయి. అయితే హత్యకు గురైనవారు పోలీసులు కావడంతో అప్పట్లో అందరి దృష్టి ఈ కేసుపైనే ఉండేది. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని అప్పటి యుపి ముఖ్యమంత్రి మాయావతి ఆదేశించారు. వాస్తవానికి హత్యలు జరిగిన సమయంలో అమిత్ మేరఠ్‌లో లేరు. షామ్లీ పట్టణంలోని ఆయన సోదరి ఇంట్లో ఉన్నారు. అయినప్పటికీ ఈ కేసులో అరెస్టయిన 17 మందిలో ఆయనను కూడా చేర్చారు. కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కైల్ అనే వ్యక్తికి చెందిన గ్యాంగ్‌లో సభ్యుడిగా ఉంటూ హత్యకు కుట్ర పన్నారని ఆరోపించారు. దీంతో అమిత్ రెండేళ్లపాటు కటకటాల వెనక్కి వెళ్లాల్సి వచ్చింది.

**సంక్షోభానే సదవకాశంగా..**

తన జీవితంలో వచ్చిన ఈ సంక్షోభాన్నే అమిత్ సదవకాశంతో మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. న్యాయ విద్య అభ్యసించి తన కేసును తానే వాదించుకొని నిర్దోషిగా బయటపడ్డారు. ఓ రైతు కొడుకైన ఆయన.. జైలులో వచ్చిన ప్రలోభాలకూ లొంగకపోవడం గమనార్హం. జైలు జీవితం గడుపుతున్న సమయంలో అనేకమంది తనను వారి గ్యాంగ్‌లలో చేరాలని ప్రోత్సహించారని అమిత్ స్వయంగా చెప్పారు. కానీ, తాను వాటిని తిరస్కరించానన్నారు. ఈ క్రమంలో ఓ జైలర్ కూడా తనకు సహకరించారన్నారు. తనను గ్యాంగ్‌స్టర్‌లు ఉండే బ్యారక్‌లో కాకుండా వేరే దాంట్లోకి మార్చారని తెలిపారు.

**కుటుంబం తలెత్తుకోవాలని..**

రెండేళ్ల జైలు జీవితం తర్వాత అమిత్ 2013లో విడుదలయ్యారు. ఎట్టకేలకు ఈ కేసులో నిర్దోషిగా బయటపడాలని నిశ్చయించుకున్నారు. తద్వారా తన కుటుంబం తలెత్తుకుని తిరిగేలా చేయాలనుకున్నారు. మనసులోని కుంగుబాటును పక్కనబెట్టి.. న్యాయ విద్యను అభ్యసించడంలో నిమగ్నమయ్యారు. బిఎ, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. బార్ కౌన్సిల్ పరీక్షల్లో కూడా పాసయ్యారు. చట్టపరమైన అంశాల్లో వచ్చిన పట్టుతో తన కేసును తానే టేకప్ చేశారు.

పోలీసులు మొదట్లో ఎలాంటి స్టేట్‌మెంట్లు, ఆధారాలు సేకరించకపోవడంతో ఈ కేసు నత్తనడకన సాగిందని అమిత్ తెలిపారు. తన న్యాయ విద్య పూర్తయ్యే వరకు అసలు కేసులో ఎలాంటి పురోగతి రాలేదని పేర్కొన్నారు. దీంతో పూర్తిగా ఈ కేసుపైనే దృష్టి సారించి కోర్టులో వాదనలు వినిపించినట్లు చెప్పారు. విచారణలో భాగంగా ఓసారి తనను అరెస్టు చేసిన పోలీసు అధికారి బోనులో నిలబడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ సందర్భంలో న్యాయవాదిగా కేసు వాదిస్తున్న తనను సదరు అధికారి గుర్తుపట్టకపోవడం జడ్జిని ఆశ్చర్యానికి గురిచేసిందని వెల్లడించారు. దీంతో కేసులో నిందితులను ఎంత గుడ్డిగా చేర్చారో న్యాయమూర్తికి అర్థమైందన్నారు.

**13 మంది నిర్దోషులే..**

అలాగే తన ప్రమేయం ఉన్నట్లుగా నిరూపించే ఒక్క ఆధారాన్ని కూడా పోలీసులు కోర్టుకు సమర్పించలేకపోయారని అమిత్ తెలిపారు. ఇలా ఈ కేసులో తనతోపాటు మొత్తం 13 మందిని కోర్టు ఇటీవలే నిర్దోషులుగా తేలుస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. ఈ కేసులో అసలు నేరస్థులైన ముగ్గురిలో సుమిత్ కైల్.. 2013లో ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. నీతు అను మరో వ్యక్తికి కోర్టు జీవిత ఖైదు విధించింది. మరో వ్యక్తి ధర్మేంద్ర ఇటీవలే కేన్సర్‌తో మరణించాడు. కాగా, భారత్ సైన్యంలో సేవలు అందించాలన్న తన కలలు ఈ కేసుతో చెదిరిపోయాయని అమిత్ వాపోయారు. కానీ, న్యాయవాది రూపంలో దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. అన్యాయానికి గురైన వారికి ఈ వృత్తితో అండగా నిలుస్తానన్నారు. క్రిమినల్ జస్టిస్‌లో పిహెచ్‌డి చేయాలనుకుంటున్నానని అమిత్ చౌదరి తెలిపారు.

# మణిపూర్‌లోమహిళ హత్య

## తొమ్మిది మందిపై సిబిఐ ఛార్జిషీట్



**ఇంపాల్, డిసెంబరు 10:** మణిపూర్ అల్లర్లలో 55 ఏళ్ల మహిళనుకిడ్నాప్‌చేసి హింసిచి హత్యచేసిన సంఘటనకు సంబంధించి కేంద్రదర్యాప్తుసంస్థ తొమ్మిదిమంది నిందితులపై సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. 55 ఏళ్ల నాగా మహిళను కైయిబీ గ్రామంలో జులై 15న అల్లరిమూక దాడులుచేసి కిడ్నాప్‌చేసి హత్యచేసింది. గువాహతిలోని స్పెషల్ సిబిఐ కోర్టులో ఇందుకు సంబంధించి ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది. మణిపూర్‌లో సావోంబంగ్ గేట్‌వద్ద వందమంది మూక ఒకేసారి వచ్చి మీదపడి ఒక మహిళను కిడ్నాప్‌చేసారు. ఆ తర్వాత ఆమెను కైయిబీ గ్రామానికి కారులో తీసుకుపోయారు. అనంతరం ఆమె మృతదేహం అదేరోజు ఆమె నివాసంలో లభించింది. ఒక మహిళను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, సాయుధ అల్లరి మూకలు ఈఘాతుకానికి పాల్పడ్డారని సిబిఐ తెలిపింది. కైయిబీ గ్రామానికి కారులో తీసుకువెళ్లారని, ఆ తర్వాత అదేరోజు ఆమె మృతదేహం కూడా వెలుగుచూసిందని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. ఇంపాల్ ఈస్ట్ ప్రాంతంలోని లామ్లాయ్‌పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టరుచేసారు. తర్వాత సిబిఐ కేసు టేకోవర్‌చేసింది. తదుపరి విచారణ కొనసాగుతుందని, ఇతర నిందితులను కూడా పట్టుకుంటామని సిబిఐ అధికారులు తెలిపారు.

# తిరుమల సమాచారం

## రేపటి నుండి వెంకన్న ఆలయంలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు మంగళవారం నుండి మొదలవుతున్నాయి. ఈనెల 12వతేదీ నుండి 2024 జనవరి 5వతేదీ వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా జరిపిస్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్య ప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధం లోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10 రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు,23వరోజు రామానుజ నూట్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## బేడి ఆంజనేయునికి ప్రత్యేక అభిషేకం

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై దేవదేవుడు వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయ స్వామికి ఆదివారం ఉదయం ప్రత్యేక అభిషేకం అర్చకులు వేదోక్తంగా జరిపించారు. కార్తీకమాసం చివరి ఆదివారం ప్రతి సంవత్సరం ఆలయంలో స్వామి మూలమూర్తికి పాలు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో విశేషంగా అభిషేకంచేశారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి



ధర్మారెడ్డి, విఎస్ఒనందకిశోర్, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి విశేష అభిషేకం



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు నడిచివచ్చే అలిపిరి నడకమార్గంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం విశేష అభిషేకాదులు నిర్వహించారు. కార్తీకమాసంలో స్వాతితిరునక్షత్రం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయంలో అమ్మవారికి, స్వామివారికి శాస్త్రోక్తంగా విశేష అభిషేకం జరిపిస్తారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు ఈ ప్రత్యేక అభిషేకం నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

### మాజీ ఎంపి లగడపాటి

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, శుభాలు కలగాలని ఆకాంక్షించినట్లు మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. చాలారోజుల తరువాత తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని, ఇక్కడ చక్కటి ఏర్పాట్లు చేశారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగ



నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నా

### రాష్ట్ర ఎన్నికల పూర్వప్రధానాధికారి నిమ్మగడ్డ



**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేశారని, ముఖ్యంగా ఆలయంలోపల ఉన్న పరకామణిని వెలుపలకు తీసుకురావడం మంచిదని రాష్ట్రఎన్నికల పూర్వప్రధానాధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఆలయంలోపల దీనివల్ల భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకున్న తరువాత మంచి వాతావరణం కలిగిందన్నారు. చాలారోజుల తరువాత తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని నిండుమనస్సుతో స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యవర్గ సమావేశం ముగించుకుని ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన డాక్టర్ రమేశ్ కుమార్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు, పంచగవ్యఉత్పత్తులు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీని అందజేశారు.

## భక్తులకు సంతృప్తికర సేవలందించాలి

### మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రమణ్యం

**తిరుమల,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు, భక్తులకు సులభ సంతృప్తికర దర్శనం ఏర్పాట్లు సంతోషమని, ఇదే సమయంలో ఆలయ సిబ్బంది భక్తుల పట్ల భగవంతుని సన్నిధిలో సంయమనంతో మెలగాలని మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తులకు అసౌకర్యం కలిగిస్తే, వారు అసహనం, ఆవేదన చెందితే భగవంతునికి ఆగ్రహం కలిగించిన వారవుతారని అన్నారు. భక్తులకు అన్నప్రసాద భవనంలో ఆకలితీర్చడంలో రుచికరమైన అన్నప్రసాదాలు అందించాలని, అంతేగానీ ఇబ్బందిపెట్టేలా చూడకూడ దన్నారు. భక్తులు కూడా కొన్ని చిన్నచిన్న లోటుపాట్లను సరిదిద్దుకునేలా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆలయంలోపల స్వామివారిని దర్శించుకునే సామాన్యభక్తుల పట్ల ఆలయ సిబ్బంది మరింతగా సేవాభావంతో ఉండాలన్నారు. పరకామణిని ఆలయం వెలుపలకు మార్చడంపై టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారని, ఇది మంచిదన్నారు. గోశాలలో జరుగుతున్న అభివృద్ధిపనులు, పంచగవ్య



ఉత్పత్తులు గురించి ఇఒ వివరించారన్నారు. తనకు ఆలయ ఇఒగా పనిచేసిన అనుభవం, సామాన్యభక్తులతో సంయమనంతో మెలగడం అనుభవాలు ఉన్నాయన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఎల్‌వి సుబ్రమణ్యం దంపతులు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, పంచగవ్య ఉత్పత్తులు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీని అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న విశ్రాంత న్యాయమూర్తులు





**తిరుమల,డిసెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం విశ్రాంత న్యాయమూర్తులు కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. జస్టిస్ భవానీప్రసాద్, జస్టిస్ రవీంద్ర బాబుకు టిటిడి అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ తప్పిదాల వల్లే మిగతా రాష్ట్రాల్లో బిజెపి గెలుపు

### ఎన్నికలను కాంగ్రెస్ గుణపాఠంగా చూడాలి

### రాబోయే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతున్న వైఎస్ జగన్ ప్రభుత్వం

### అనంతపురం జిల్లా సిపిఐ విస్తృతస్థాయి సమావేశంలో రామకృష్ణ




సిపిఐ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

**అనంతపురం, డిసెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై నరేంద్రమోడి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సమన్వయంతో ముందుకెళ్లాలని ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ పెద్దన్న పాత్ర పోషించాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ సూచించారు. అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశం వికె మెమోరియల్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో భారతీయజనతాపార్టీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి ఉవ్విళ్లూరుతోందని, మోడి మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తెలంగాణ మినహా మిగిలిన రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ తప్పిదాలే కారణమన్నారు. ఇండియా కూటమి అని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఉత్తరాధి రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలను కలుపుకుని పోవడానికి ముందుకు రాలేదన్నారు. ఈ ఓటమితోనైనా గుణపాఠం నేర్చుకుని దేశంలో 28 రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని లౌకిక పార్టీలన్నీ ఒక వేదికపైకి వస్తే తప్పా నరేంద్రమోడిని అధికారం నుండి తప్పించలేమన్నారు. నరేంద్రమోడి సహకారంతో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ప్రజలను భిక్షగాళ్లుగా మార్చిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను తన ఆదాయ వనరుగా మార్చుకున్నాడని ఏకపక్ష వ్యవహారశైలితో అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారన్నారు. ఏపిలో 18 జిల్లాల్లో కరువు వస్తే కనీసం కేంద్ర బృందాన్ని రప్పించి పంటల పరిశీలన చేయడానికి తీరిక లేకుండాపోయిందన్నారు. కరువు, తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకపోతే కనీసం వాటిని మరమ్మతులు చేపట్టడానికి కూడా జగన్‌మోహన్‌రెడ్డికి తీరిక లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి జీవనాడిగా వున్న పోలవరం ఎత్తు తగ్గించడానికి జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఇదే జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మరో మూడు నెలల్లో జరుగుతున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి ఘోరంగా ఓడిపోతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ అనంతపురం జిల్లా సహాయకార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గం కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వారాంతపు రద్దీ: కాలసర్పదోష పూజలకు గిరాకీ



రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకుంటున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజల్లో చోటు చేసుకుంటున్న విమర్శలు ఆరోపణలతో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉదయం నుంచి ఇక్కడే తిష్టవేసి రాహుకేతుదోష పూజల మండపాలను అలాగే టిక్కెట్ల కౌంటర్లను, అలాగే కంప్యూటర్ గదుల్లో పరిస్థితిని సమీక్షించారు. వేసవి సెలవులు రావటంతో శనివారం కావటంతో భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆదివారం ఉదయం శనీశ్వరాలయంలోనూ, రాహుకాల సమయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** ఆదివారం చలి వాతావరణం చోటు చేసుకుంది. ఎముకలు కొరికే చలి సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకోవటానికి వచ్చిన భక్తులు హాజరయ్యారు. ఆది, సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

**తండోపతండాలుగా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని, ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారు చేస్తున్నారు. వారంలో ఐదు రోజుల పాటు ఇక్కడి ప్రైవేటు లాడ్జిల గదులను' బ్రోకర్లు నింపుతారు.' అయితే శని, ఆది వారాల్లో బ్రోకర్లకు కూడా యజమానులు అవకాశం ఇవ్వటం లేదు. వారే గదులను బ్లాక్ చేసి వ్యాపారం చేస్తున్నారు. సింగిల్ గది కూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నారంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది. అయితే ఈ దోపిడిని ప్రశ్నించే పోలీసుల్లేరు. కారణం వారికి నెల నెలా గుట్టు చప్పుడు కాకుండా మామూళ్ళు అందుతాయి. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు. అయినా పోలీసులు పట్టించుకోరు. కారణం వారికి గదుల కేటాయింపు, మామూళ్ళను అందజేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**సామాన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామాన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామాన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శుక్రవారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. రాత్రి 8గంటల తరువాత వచ్చిన వారికి బస చేయటానికి గదుల్లేదు. నాలుగుమాడావీధుల్లో గదులున్నా రాత్రి అయితే రేట్లు పెంచుకోవచ్చునని భావించిన యజమానులు బ్లాక్ చేసుకున్నారు. సింగిల్ గది రూ.2500లు ఖరారు చేసి దోచుకున్నారు. ఇక వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి. ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రెసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు. అధికారులు ఆలయంలోపల పూజలకు హాజరైన వారి సదుపాయాలు పర్యవేక్షిస్తున్నారు. కానీ ఇక్కడకు వచ్చిన భక్తులు పట్టణంలో దోపిడికి గురవుతున్నా పట్టించుకోవటం లేదు.

## దీర్ఘకాలిక రోగులకు ప్రాంతీయంగా చికిత్స: ఆయుష్మాన్ భారత్

**విజయవాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారు వైద్య చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా రాబోయే కాలంలో ఆయా ప్రాంతాల్లోనే వైద్యం అందుకోటానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు డా ఎస్‌పి రాజేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దీనికోసం గుడివాడ, కడప, రాజమండ్రి, విజయవాడలలో వున్న డిస్పెన్సరి బిల్డింగ్‌లను ఆధునీకరిస్తున్నారన్నారు. అలాగే హోమియోపతి, ఆయుర్వేదం, అలోపతిలను రోగి పరిస్థితిని బట్టి వైద్యం చేసి ఉపశమనం కలిగిస్తుంటరన్నారు. మైగ్రైన్, సైనటిస్, పెరాలసిస్ వంటి దీర్ఘకాలిక రోగాలను నయం చేయడానికి పంచకర్మ చికిత్సద్వారా నయం చేస్తున్నామన్నారు.



ప్రసంగిస్తున్న డా ఎస్‌పి రాజేంద్ర ప్రసాద్

అలాగే నయమయిన రోగుల అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవటం వలన వైద్య చికిత్సపై అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్‌టిడి ఆర్ వెంకటకృష్ణ, ఆయుష్ ఎకౌంట్స్ ఆఫీసర్ భుజంగరావు, 26 జిల్లాలకు చెందిన సీనియర్ వైద్యులు, విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజ్, గుంటూరు మెడికల్ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికాతో తొలిమ్యాచ్‌కు వరుణ గండం

≫ ఇప్పటికీ వర్షం కురుస్తూనే ఉంది. వర్షం తెరిపినిస్తే కొంతమేర ఓవర్లు కుదించి మ్యాచ్‌ను కొనసాగించాలనిభావించారు. అయినా వర్షం తగ్గకపోవడంతో చివరకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దర్బన్ మైదానం మొత్తం కవర్లతో కప్పిఉంచారు. కింగ్స్‌మేడ్ మైదానంలో జరిగే తొలిమ్యాచ్‌కు అందరూ ఎంతో ఆసక్తితో ఎదురుచూసినా చివరకు తొలిమ్యాచ్ వర్షార్పణం అయింది.


# జగన్‌పై పిచ్చి అభిమానమే మరణ శాసనమైంది!

### పురుగుల మందు తాగి ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం

### సిపిఎస్ రద్దు, 1వ తేదీన జీతాలు నా చివరి కోరికలంటూ 5 పేజీల లేఖ

### లేఖను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన ఉపాధ్యాయుడు బి.మల్లేష్






బి.మల్లేష్ (ఫైల్)నా చావుకు సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డే కారణమంటూ వాట్సాప్ డీపీ పెట్టుకున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 10 ప్రభాతవార్త:** వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మీద ఉన్న పిచ్చి అభిమానమే నా పాలిట మరణ శాసనం అయిందని 2019 ఎన్నికల ముందు జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు, ఉద్యోగులకు రావాల్సిన పీఆర్‌సీ, డీఏలు సకాలంలో ఇస్తానన్న హామీలను నమ్మి మోసపోయానంటూ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ సెకెండరీ గ్రేడ్ టీచర్ బి.మల్లేష్ ఆదివారం పురుగుల మందు, వివిధ రకాల ట్యాబెట్లు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. తన ఆత్మహత్యకు కారణాలను వివరిస్తూ తన స్వహస్తాలతో రాసిన 5 పేజీల లేఖను సామాజిక మాధ్యమాల్లో పెట్టడం విశేషం. సంచలనం రేపిన ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ మండలంలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన బోయ మల్లేష్ విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో సెకెండరీ గ్రేడ్ టీచర్‌గా (ఎస్జీటీ) పనిచేస్తున్నారు. ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయకుండా జీపీఎస్ అమలు చేస్తుండటం, ఒకటివ తేదీ జీతాలు, ఇతరత్రా సౌకర్యాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో చాలా కాలంగా తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆయన ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకువెళ్లి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తన ఆత్మహత్యకు దారితీసిన అంశాలను వివరిస్తూ ఫేస్‌బుక్‌తోపాటు తన వాట్సాప్ డీపీ, స్టేటస్‌లో 5 పేజీల లేఖను రాసి పెట్టి మండల పరిధిలోని పెన్నహోబిళంవద్ద పేన్ల మందు, సూపర్‌వాస్మల్ 33, నిద్ర, అలర్జీ మాత్రలను మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో అతని పోస్టులు చూసిన తోటి ఉపాధ్యాయులు కంగారుపడి అతనికి ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అతని మొబైల్ సిగ్నల్ ఎక్కడుందో ఆరా తీయగా పెన్నహోబిళం పరిసర ప్రాంతంగా చూపడంతో ఎస్ఐ ద్వారా సమాచారం అందుకున్న తోటి ఉపాధ్యాయులు అక్కడికి చేరుకొని గాలించి కోనాపురం గ్రామానికి చెందిన కొందరి సాయంతో అపస్మారక స్థితిలో పడివున్న మల్లేష్‌ను ఆటోలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి చికిత్సకై తీసుకొచ్చారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు అంబులెన్స్‌లో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. ఆసుపత్రివద్ద పెద్దఎత్తున ఉపాధ్యాయులు గుమిగూడి అతని పరిస్థితిపై ఆరా తీయడం కనిపించింది.

## బిఆర్ఎస్‌పై వ్యతిరేకత వల్లే కాంగ్రెస్ గెలుపు: ప్రశాంత్ కిశోర్

≫ లోకి వచ్చింది. మిజోరంలో స్థానిక పార్టీల కూటమి జెడ్ పీఎమ్ నెగ్గింది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యల ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ తన సొంత బలంతో గెలవలేదని, తెలంగాణ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అని భావించి ఓటేశారని, కాంగ్రెస్ విజయానికి ఇదే కారణం అని ప్రశాంత్ కిశోర్ వివరించారు.

అంతే తప్ప కాంగ్రెస్‌ను చూసి ఎవరూ ఓటు వేయలేదని తెలిపారు. అటు, బిజెపి విజయాలకు కారణం ఆ పార్టీ హిందుత్వ విధానాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమేనని అభిప్రాయపడ్డారు.

## హైవేపై రోడ్డుప్రమాదం

### చిన్నారి సహా ఎనిమిది మందిసజీవదహనం

≫ వ్యవస్థ పనిచేయకపోవడంతో బాధితులు తప్పించుకునేందుకు మార్గం లేకుండాపోయింది. మృతులందరూ బహేది ప్రాంతానికిచెందిన దబోరా గ్రామానికి చెందినవారని తేలింది. ఒక పెళ్లి కార్యక్రమానికి హాజరయి తిరిగి వస్తుండగా టైర్‌బరస్ట్ అయి డ్రైవర్ కారు స్టీరింగ్ అదుపు తప్పింది. దీనితో కారు అటుగా వచ్చే లేన్‌పైకి వెళ్లిపోయింది. మృతులు మహ్మద్ ఇర్ఫాన్, మహ్మద్ ఆరిఫ్, షాదాబ్, ఆసిమ్ ఆలీ, ఆలీమ్ ఆలీ, మహ్మద్ అయ్యూబ్, మున్నే ఆలి, ఆసిఫ్‌లని తేలింది. స్థానికకులు వెంటనే అప్రమత్తం అయి సమాచారం పోలీసులకు అందించారు. బాధితులను రక్షించాలనిచూసినా ఫలితంలేకపోయింది. మంటలను ఆర్పి కొంతమేర సహకరించారు. ఎస్ఎస్‌పి సుశీల్ చంద్రబాన్ ఘూలే స్పాట్‌కువెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు.



చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

# అర్ధరాత్రివేళ సైతం ఘనస్వాగతం

## ప్రత్తిపాడులో చంద్రబాబుకు జేజేలు పలికిన ప్రజానీకం

**అమరావతి, డిసెంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్‌కు దెబ్బతిన్న పంటల పరిశీలనలో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు అర్ధవేళకు చేరుకున్నారు. అయిప్పటికీ ప్రజలు ఆయన కోసం ఎదరు చూస్తూ ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు ప్రత్తిపాడులోకి రావటంతో ప్రజల తరలివచ్చారు. యువతుల నుంచి వృద్ధులు సైతం ఆయన కాన్వాయ్ వెంట పరుగులు తీశారు. చిన్నపిల్లలను తీసుకుని తల్లులు, బైక్‌లపై కుర్రకారు భారీగా పాల్గొన్నారు. అనంతరం అర్ధరాత్రి దాటాక పుల్లడిగుంటలో కూడా ప్రజలు ఆయనకు జేజేలు పలికారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీసవేతనం ఇవ్వాలి

## ఎపిజెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి చర్యలు తీసుకోవాలని ఏపీజెఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వారికి వేతనాలు ,ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమ కోసం తామంతా ప్రభుత్వంతో పోరాడతామన్నారు. విజయవాడ జింఖానా మైదానంలో ఏపీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రదమ మహాసభల్లో ఆయన కీలక ప్రసంగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని హక్కులు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కలిగించాలన్నారు. వారికి కనీస వేతనం అమలు చేయాలన్నారు, గురుకుల, ఆర్టీసీ, ఇరిగేషన్ చేసేవారిని ఆప్కాస్‌లోకి తీసుకోవాలన్నారు. వాళ్ళకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఔట్‌సోర్సింగ్ సేవల సిబ్బందికి సంక్షేమ పథకాలు ఆపేశారన్నారు. వాటిని అమలు చేయాలన్నారు. వారి సమస్యలు పరిష్కారానికి ఏపీజెఏసీ పోరాడుతుందన్నారు. వారికి ఏ హక్కులయితే కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించిందో వాటన్నింటిని అమలు చేయాలన్నారు. వారి శ్రమకు తగిన వేతనం ఇవ్వాలన్నారు. అర్హతలను బట్టి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంఘటితంగా ఉద్యమించాలన్నారు. వారికి తమ సహకారం ఎప్పుడు ఉంటుందని స్పష్టం చేసారు. ఏపీజెఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి దామోదర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరుగుపడిన గ్రామీణ ఉపాధి

ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు ,వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్, ఇ-మిర్చి, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, అనియన సోలార్ డ్రయ్యర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్‌ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో 27 చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఒక్కో సూపర్ మార్టులో కనీసం నెలకు రూ.30లక్షల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసేందుకు డోర్ డెలవరీ, ఆన్‌లైన్ బుకింగ్, వాట్సప్ బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యం వల్ల వారి ఉత్పత్తుల్లో కనీసం 8 నుంచి 25శాతం మార్జిన్ ఉండేటట్లు ఏర్పాటు చేసామని వెల్లడించారు. కాకినాడ జిల్లాలో సామర్లకోట వస్త్ర పేరుతో ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ యూనిట్‌లో 200 మంది మహిళలకు ఉపాధి లభిస్తోందన్నారు. ట్రెండ్స్, అజియో వంటి కంపెనీల తో ఒప్పందం మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. గ్రామాల్లో రోడ్ల నాణ్యతపైనా మరింత దృష్టిపెట్టాలన్నారు. ఈ విధంగా మహిళలు స్వయం శక్తిసంఘాల ద్వారా ఆర్థికంగా మంచిఫలితాలను పరస్పర సహకారంతో సాధించడానికి వీలుగా చర యలు తీసుకున్నామన్నారు, మహిళలు సృజనాత్మక రంగాల్లో చేసే ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుందన్నారు. గ్రామాల్లో అంతర్జాల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళా స్వయం సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తోందన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్‌శాఖ రోడ్లపై పూర్తి దృష్టిపెట్టాలన్నారు. రోడ్డు వేస్తే కనీసం ఐదేళ్లపాటు నిలిచేలా నాణ్యత పాటించాలన్నారు. వేసిన మరుసటి సంవత్సరమ మళ్లీ రిపేరు చేయాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. ఆ మేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీర్లు వీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉపాధి సదుపాయాలను కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెలో అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేసారు.



ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

# సంగీతం సర్వజన సమ్మోహితం

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి

**విజయవాడ,డిసెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** కళా, సాంస్కృతిక రంగాలకు కేంద్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని భారత ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసారు. కళాకారులకు ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలకు అనుగుణంగా పెన్షన్ సదుపాయాన్ని వారి జీవన వసరాలకు అనుగుణంగా అందిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. సంగీతం సర్వజన సమ్మోహితమన్నారు. ఆహ్లాదకరమైన జీవన విధానాన్ని ఉపదేశిస్తుందన్నారు. అన్ని వర్గాల్లోను సంగీతం ఒక ఉపశమనం అన్నారు. గృహ, శ్రామీక జీవనంలో సంగీతం. గానం, గేయం కీలకంగా వ్యవహరిస్తాయన్నారు. సంగీతాన్ని వైద్యరంగంలోను ఉపయోగిస్తున్నారన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ సంగీతం ఎటువంటి మానసిక సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా సమ్మోహపరిచి ఉత్సాహన్ని ఇస్తోందన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఏపీ ప్రభుత్వానికి ఆమె అభినందనలు తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి తెలుగు వింటూ జీవించానన్నారు. తెలుగు సాంస్కృతిక జీవన విధానం అద్భుతమన్నారు. సంగీతంలో విశిష్టులు తెలుగు వారు కావడం గొప్ప విషయంగా ఆమె అభివర్ణించారు. దేశ, విదేశాల్లో గుర్తింపు రావాలంటే చెన్నయి, తమిళనాడు లాంటి ప్రాంతాలకు వెళ్ళాలన్పించేదన్నారు. మొవ్వ, తంజావురు, రాజమండ్రి, బొబ్బిలి లాంటి ప్రాంతాలు ప్రతి వారు గుర్తుంచుకోవాలన్నారు. కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం కృష్ణవేణి సంగీత నీరాజనం జరగాలన్నారు. విదేశాల నుంచి తెలుగువారు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలన్నారు. భవిష యత్తు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విశాఖపట్టణం, రాజమండ్రిలో కూడా ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఏపీ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వాన్ని అవకాశం కల్పించిన కేంద్రమంత్రి నిర మ్మలా సీతారామన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నిర్మలా సీతారామన్ చాలా మంది మహిళలకు ఆదర్శమన్నారు. మహిళా ఎదగడానికి ఎన్నో ఆటం కాలుంటాయన్నారు.

కృష్ణవేణి సంగీత నీరాజనం ఈ తరం వారికి ఒక గొప్ప అవకాశం అన్నారు. కర్నాటక సంగీతం తెలుగునేలపై విరాజిల్లుతుం దన్నారు. సంగీతం ఎటువంటి భావాన్నయిన ప్రతిబింబించేందుకు ఒక అస్త్రం వంటిదన్నారు. మూడు రోజుల పాటు ఈ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.విద్యావతి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం కర్నాటక సంగీతంలో ప్రసిద్దులైన విద్యాంసుల కచేరీ కార్యక్రమాలు కొనసాగాయి. రసజ్ఞులను ఆలరించే దిశలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి

**విజయవాడ,డిసెంబర్10,ప్రభాతవార్తప్రతినిధి:** మానవహక్కులను భంగం కలిగించే శక్తులను ధైర్యంగా ప్రతిఘటించాలని పలువురు వక్తలు ఉద్బోదించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం హ్యూమ్యన్ రైట్స్ దక్షిణ భారత విభాగం అధ్యక్షుడు ఆత్కూరి బాలాజీ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెయింట్ మరియ నివాస్ విమెన్స్ కళాశాలల్లో జరిగిన జాగృత సదస్సులో వారు ప్రసంగించారు. జీవించడానికి చట్టం అనేక హక్కులు కల్పించిందని బాలాజీ తన అధ్యక్షోపన్యాసంలో స్పష్టం చేసారు. ఆడపిల్లలకు అనేక హక్కులున్నాయన్నారు. లింగవివక్షను ఎక్కడైనా అమలు చేస్తే ప్రశ్నించవచ్చునన్నారు. దానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చునని తెలిపారు. ఆడపిల్లలను వేధింపులకు గురిచేసే పరిస్థితులు అధికంగా ఉన్నాయన్నారు. వాటికి బెదిరిపోకుండా 100 టోల్‌ఫ్రీ నెంబరుకు, దిశ యాప్‌కు ఫిర్యాదు చేయ వచ్చునన్నారు. ఆయా కేసులను బట్టి ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. సీనియర్ అధ్యాపకులు తత్వవేత్త తుర్లపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవీయ విలువలు, అమ్మ ప్రాధ్యానత వివరించారు. ఎదుగుదలకు చదువు అవసరమని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, విద్యార్ధినీలు సున్నిత ఆలోచనలు చేయకూడదని సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయకుమార్ వ్యాఖ్యానించారు. ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదన్నారు. ప్రతి విషయానికి తొందరపడకూడదన్నారు. తల్లిదండ్రుల మనోభావాలను గౌరవించాలని అధ్యాపకులు కందుల వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ అనితా విద్యార్థులకు మార్గ దర్శనం చేసారు.

# జనసేన, టిడిపి సంకీర్ణ సర్కార్ ఖాయం

వాడుకుంటున్నారు. జాబ్ కార్డులు ఇచ్చారు కానీ ఉద్యోగాలు ఇవ్వలేదు. పొలూ ్యషన్ లేని కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చెయ్యాలి. కొంతమంది రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదని ఇక్కడ ఉన్న కంపెనీలను బంగాళాఖాతంలో కలిపేస్తా అని హామీ ఇచ్చి జగన్ గెలిచిన తర్వాత మా మొహం చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఎంతోమంది నిరుద్యోగ యువత ఉన్నారు. వారికి స్థానిక కంపెనీల్లో ఎటువంటి ఉపాధి అవకాశాలు రావడం లేదు. ఆక్వా రంగాన్ని, హార్చరీస్‌ని జగన్ నాశనం చేశాడు. విద్యుత్ చార్జీలు, ఇతర చార్జీలు పెంచి మమ్మల్ని వైసిపి ప్రభుత్వం దోచుకుంటుంది. సెజ్ కోసం మేము ఇచ్చిన భూములు ఇప్పుడు వైసిపి నాయకుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. పరిశ్రమలు కట్టకుండా వైసిపి నేతలు రైతుల భూములు కొట్టేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఎకరానికి రూ.75 లక్షల పరిహారం ఇస్తానని జగన్ మోసం చేశాడు. ఇప్పుడు వైసిపి నేతలు ఆ భూములను దోచుకుంటున్నారు. మిగిలిన భూములు కూడా ఇవ్వాలని వైసిపి ప్రభుత్వం ఒత్తిడి చేస్తుంది. భూమి ఇవ్వకపోతే పెన్షన్, రేషన్‌కార్డు, అమ్మఒడి రద్దు చేస్తాం అని బెదిరిస్తున్నారు. గొర్రెలు మేపుకోవడానికి కూడా ఒప్పుకోవడం లేదు. సెజ్‌కి భూములు ఇవ్వలేదని రైతుల మీద అనేక కేసులు పెట్టారని లోకేష్‌కి తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ కాకినాడ సెజ్ రైతుల కష్టాలు నాకు తెలుసు. సెజ్ కోసం రైతులు అనేక త్యాగాలు చేశారు. మీ సమస్యలు తెలుసుకోవడానికి ప్రత్యేక సమావేశం పెట్టుకున్నాం. చంద్రబాబు హయాంలో అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. ఒక్క కియా రావడం వలన అనంతపురంలో ప్రజల స్థితిగతులు మారాయి. వేల మంది యువతకు ఉద్యోగావకాశాలు వచ్చాయి. కంపెనీలు, ఉపాధి ఎంత ముఖ్యమో పొల్యూషన్ లేని కంపెనీలు తీసుకురావడం అంతే ముఖ్యం. దాడిశెట్టి రాజా మాయా రాజా ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చాడు. మంత్రి అయ్యాక మర్చిపోయాడు. జగన్ నటనకు ఆస్కార్ ఇవ్వొచ్చు. సెజ్ రైతులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేశాడు. నేను అమలు చెయ్యలేని హామీలు ఇచ్చి జగన్‌లా పరదాలు కట్టుకుని తిరగలేను. అమలు చెయ్యగలిగే హామీలు మాత్రమే ఇస్తాను. పొలూ ్యషన్ లేని కంపెనీలు తీసుకొచ్చి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మంత్రి దాడిశెట్టి రాజా, ఆయన అనుచరులు కలిసి దాదాపు 800 ఎకరాలు సెజ్ భూములు కొట్టేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల వారీగా ఉద్యోగాలు కల్పిస్తాం. కంపెనీల నుండి వచ్చే కలుషిత నీరు బయటకు రాకుండా శుద్ధి చేస్తాం. ఎన్ని కోట్లు ఖరుచు అయినా అధునాతన టెక్నాలజీతో ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోయారు. మూడు నెలలు ఓపిక పట్టండి నేను ఇచ్చిన హామీలు అన్ని నిలబెట్టుకుంటాను. రాబోయేది ప్రజా ప్రభుత్వం రైతులు ఎవరికైతే నష్ట పరిహారం అందలేదో వారికి నష్ట పరిహారం అందిస్తాం. ఆక్వారంగాన్ని, హార్చరీస్‌ని జగన్ చావుదెబ్బ కొట్టాడు. ఏపి వదిలి ఒరిస్సాకి వెళ్లిపోతున్నారు. జగన్ పెంచేసిన విద్యుత్ చార్జీలు తగ్గించి ఆక్వా రంగాన్ని, హార్చరీస్ ని ఆదుకుంటాం. ఫాక్స్‌కాన్ అనే సెల్‌ఫోన్ తయారీ కంపెనీ నేను తీసుకొచ్చాను. అక్కడ 14వేల మంది మహిళలు పనిచేస్తున్నారు. సెజ్‌లో 6 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఆ లక్ష్యం పెట్టుకొని పనిచేస్తా. అధికారంలోకి రావడం లక్ష్యంగా ఆ రోజు జగన్ ఎకరానికి రూ.75 లక్షలు ఇస్తామని మోసం చేశాడు. నేను అలాంటి దొంగ హామీలు ఇవ్వను. సెజ్ రైతులు న్యాయం కోసం పోరాడితే కేసులు పెట్టి వేధిస్తుంది వైసిపి ప్రభుత్వం. వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం ప్రజలే చెబుతారు. రైతులకు భూమిపై అనుబంధం ఉంటుంది. అలాంటి భూమిని వైసిపి మంత్రి మాయా రాజా, వైసిపి నేతలు రియల్ ఎస్టేట్ కోసం దోచుకుంటున్నారు. కంపెనీలు కోసమే సెజ్...రియల్ ఎస్టేట్ కోసం కాదు.. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎంక్వైరీ వేసి మంత్రి, వైసిపి నాయకులు దోచుకున్న భూములు వెనక్కి తీసుకుంటాం. గొర్రెల పెంపకం కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా గతంలో ఇచ్చిన మాదిరిగా అన్ని సబ్సీడీలు అందిస్తాం. జోన్, నాన్‌జోన్‌కి సంబంధం లేకుండా యూనిట్ రూ.1.50 కే అందిస్తాం. హేచరిఎస్‌కి కూడా సబ్సీడీలు అందించి ప్రోత్సహిస్తాం. సెజ్‌కి భూములు ఇవ్వని రైతులపై అక్రమంగా పెట్టిన కేసులు అన్ని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎత్తేస్తాం. జగన్ మూడు నెలల్లో ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయం. జగన్‌లా పరదాలు కట్టుకుని తిరగాలి అనే కోరిక నాకు లేదు. సెజ్ కోసం భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లో వారికి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఆ 54మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

## జిల్లా వ్యాప్త ఉద్యమాలకు ఎఐటియుసి నిర్ణయం




**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి సత్రాలలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 54మందిని విధుల నుండి తొలగించడం దారుణమని, వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియుసి తిరుపతి జిల్లా విభాగం డిమాండ్ చేసింది. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. టిటిడి కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఎక్కడో ఓ చోట ప్రత్యామ్నాయం కల్పించాలన్నారు. ఆదివారం ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సమావేశం తిరుపతిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టిటిడి కాంట్రాక్టు వర్కర్స్ తొలగింపు, వారి సమస్యలుపై చర్చించారు. ధార్మికసంస్థ టిటిడిలో కాంట్రాక్టు కార్మికులుగా వేలాదిమంది పనిచేస్తున్నారని, వారంతా అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. నెలవారీ జీతాలు రెగ్యులర్‌గా రావడంలేదని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేదని వాపోయారు. ఇప్పటికే కొంతమందిని లక్ష్మిశ్రీనివాస కార్పొరేషన్‌లో కలిపారని, కొంతమందిని కలపకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ధర్మాన్ని రక్షించండి ధర్మమే కాపాడుతుంది అని ప్రచారం చేసే టిటిడిలో కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షతలు చూపడం సరైంది కాదని పేర్కొన్నారు. అనంతరం 54మందితో టిటిడి కాంట్రాక్టు వర్కర్స్ నూతన కమిటినీ ఎన్నుకున్నట్లు రాధాకృష్ణ తెలిపారు. గౌరవ అధ్యక్షుడుగా ఎన్‌డి రవి, గౌరవ సలహాదారుగా సిహెచ్ శివకుమార్, అధ్యక్షురాలుగా కె.ద్రాక్షాయణి, కార్యదర్శిగా కె.అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.సరిత, కోశాధికారిగా ఎన్.శివమ్మతో బాటు ఉపాధ్యక్షులు, సమితి సభ్యులను ఎన్నుకున్నారు.

# క్రిమినల్ చట్టాలకు కేంద్రం తెస్తున్న సవరణలను ఉపసంహరించాలి

## పౌరచైతన్యవేదిక క్యాండిల్ ర్యాలీ




**తిరుపతి,డిసెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** క్రిమినల్ చట్టాలైన ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్టులకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సవరణలు పూర్తి అప్రజాస్వామికమని పౌర చైతన్యవేదిక సభ్యులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం తిరుపతి బాలాజీకాలనీ నుండి టౌన్ క్లబ్‌కూడలి ఎన్టీఆర్ విగ్రహం మీదుగా బాలాజీ కాలనీ బస్టాప్ వరకు క్రొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పౌర చైతన్యవేదిక సభ్యులు ప్రతాప్‌సింగ్, అజీజ్‌బాషా, షేక్‌జబ్బార్ మాట్లాడుతూ ప్రపంచంలోనూ, మన దేశంలోనూ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన, అణచివేతల గురించి ప్రస్తావించారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా ప్రజలపై చేస్తున్న యుద్ధదాడుల్లోమానవ హక్కులు మంటకలుస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. యుద్ధ నేరాలకుపాల్పడ్డ ఇజ్రాయిల్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రులు, పాఠశాలలపై బాంబు దాడులు కురిపిస్తూ 17వేల మంది అమాయక ప్రజలను, పసిపిల్లలను, స్త్రీలను చంపడం, జాతి మొత్తాన్ని నిర్మూలిస్తామని ప్రకటించడం దారుణమని ధ్వజమెత్తారు. మనదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మానవ హక్కుల అణచివేత యదేచ్ఛగా జరుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న క్రిమినల్ చట్టాల సవరణలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో ఏఐఎంఎస్ఎస్ మహిళా సంఘం ఇన్‌ఛార్జి లక్ష్మీసింగ్, రామచంద్రయ్య, హరీశ్, సుబ్బయ్య, అమీనా, తేజశ్రీ, నవీన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీ తనంతో ప్రజాప్రతినిధులుండాలి

73,74 రాజ్యాంగా సవరణలతో చట్టసభలతో పాటు ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఆంధ్ర రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని ఆరోపించారు. గ్రామ, వార్డు సెక్రటరీలు జవాబుదారీతనంగా వ్యవహరించాలన్నారు. పార్టీలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ పనిచేయాలన్నారు. అధికార పార్టీ తిరిగి అధికారంలోకి రావాలనే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థ పని చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ వ్యవస్థలను నిధులను పార్టీ కోసం పని చేయరాదన్నారు. ఆంధ్రలో 50 మంది ప్రభుత్వ అడ్వజరీలు ఉన్నారని, వీరు రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తున్నారా అని ప్రశ్నించారు. ఆర్టీఐ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇబ్బడి ముబ్బడి మంత్రి వర్గ విస్తరణ చేసుకున్నారని, 13మంది మాత్రమే క్యాబినేట్ సలహాదారులు ఉండవచ్చు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ సలహాదారులు రాజ్యాంగ యేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సలహాదారులు అడ్వజర్లుగా మాత్రమే ఉండాలని కానీ, ప్రతిపక్షాలపై విరుచుకునే ప్రయత్నంలో ఉన్నారని వాపోయారు. ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలపై ఇబ్బడి ముబ్బడిగా ఎఫ్ఐఆర్‌లు పెట్టడం సరికాదన్నారు. రాజకీయ నాయకులను ఏ నిబంధన ప్రకారం గృహ నిర్బంధం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. నిరవధికంగా ప్రతిపక్ష పార్టీలపై కక్ష పూరితమే అన్నారు.

ప్రతిపక్షాలను భయభ్రాం తులను గురిచేయాడానికే అధికార పార్టీ అహింస విధానానికి శ్రీకారం చుట్టిం దన్నారు. రాజకీయ హక్కులు వ్యక్తికరించడంలో నిరంకుశంగా వ్యవహరించరాదని సూచించారు. సమాజంలో వివక్షకు గురైన వారిపట్ల సిఎఫ్‌డి అండగా నిలు స్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సి.ఎఫ్.డి.ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉదాసీన వైఖరి వీడి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం శతాబ్దాల కాలం నాటిదని దదానిని పునర్నిర్మాణం గురించి నిధులు కేటాయించామని కానీ పనుల నిర్వహణకు సంబంధించి కాంట్రాక్టర్లు, అధికారులు ఉదాసీన వైఖరి వ్యవహరిస్తున్నారని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులును పరిశీలించారు. ఆయనతో పాటు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా పురాతన కాలం నాటి వరదరాజస్వామి



ఆలయ పనులను పరిశీలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు,చైర్మెన్ శ్రీనివాసులు

ఆలయాన్ని మరమ్మత్తులు చేయటానికి ప్రయత్నించగా ఆలయం మరమ్మత్తులు సాధ్యపడదని స్థపతి చెప్పగా పునర్నిర్మాణానికి సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ చూపి రూ.7కోట్లు నిధులు కేటాయించామన్నారు.

**నెల రోజులుగా ఆగిన పనులు:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయం నిర్మాణ పనులు సుమారు నెల నుంచి ఆగిపోవటంపై చైర్మెన్ తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఈమేరకు అధ్యక్షులు శ్రీనివాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. తాము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు ఎందుకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు పనులు చేయకుండా ఉంటే ఎందుకు ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోరని ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్యాన్ని తాను శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తామని అయితే అధికారులు కాంట్రాక్టను రప్పించి చర్చించి పనులు వెంటనే చేపట్టకుంటే కాంట్రాక్టు రద్దు చేస్తామని శ్రీనివాసులు స్పష్టం చేసారు. పనులు చేపట్టినపుడు శాసనసభ్యులు స్పష్టంగా వైకుంఠ ఏకాదశి నాటికి పూర్తి చేయాలని నిర్ణయించామని కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాలుగులేయర్ల పనులను ఒకే సారి చేపట్టుటకు కార్మికులు, యంత్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ పరిశీలనల్లో చీఫ్ ఇంజనీర్ పుల్లయ్య, ఇఇ నూకారత్నం, ఎఇఇ కిషోర్‌కుమార్, సూర్యప్రసాద్ దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షల ప్రోత్సాహం

## కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** డ్రాగన్ పండ్లను సాగుచేసే రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్స హించ డంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది.

ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించింది. ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డున కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ ప్రోత్సాహకానికి అర్హులుగా అందులో పేర్కొంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.




# BIG SAVINGS ALTO K10 ₹59 000^ S-PRESSO ₹54 000^

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

^Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants. Above mentioned savings amount is the value of maximum savings on selected models. Terms and conditions apply. *EMI Offer calculated for Alto Standard and S-Presso Standard variants net off the consumer offer. Above mentioned Finance offering is an indicative offering as offer may vary basis customer profile, geography, credit score etc. All Loans at the sole discretion of the Financier. Applicable to Select Profiles only. Low down payment scheme available with select Financier only. *T & C Apply. For further information, customer may visit the nearest dealership. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Car colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are valid for limited period on selected models and in select states only till 31st December 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14